వాకిలి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

19-3-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 48 పేజీలు: 12 వెల: 6.50

రష్యా అధ్యక్షుడుగా మళ్లీ పుతిన్

బంగారం స్మగ్లింగ్ కేసులో నేపాల్ మాజీ స్పీకర్ 9లో

ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం దాకా..

# జనం మధ్య బస్సుయాత్ర



'మేమంతా సిద్ధం' పేరుతో 26 లేదా 27 నుంచి దాదాపు నెలరోజులు సీఎం జగన్ విస్తృత ప్రచారం

వివిధ ప్రాంతాల్లో ప్రతి రోజు బహిరంగసభలు

ఎన్నికల మేనిఫెస్టోపై పార్టీనేతలతో కీలక చర్చలు

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి.ఈ క్రమంలో ఈ నెల 26 లేదా 27వ తేదిల్లో నెల రోజులకు పైగా "మేమంతా సిద్ధం" పేరిట ఎన్నికల ప్రచారాన్ని సీఎం వైఎస్ జగన్ చేపట్టనున్నారు.ఇడుపుల పాయ నుంచి ఇచ్ఛాపురం వరకు ఈ బస్సుయాత్రగా రోజు ఒక జిల్లాలో పర్యటించాలని సీఎం జగన్ నిర్ణయించారు.ప్రజల మధ్యకు వెళ్ళి ప్రభుత్వవిధానాలు,అమలు చేసిన సంక్షేమ పథకాలు, భవిష్యత్తు కార్యచరణ ప్రణాళికను ఆయన వివరిస్తారు.ప్రజలనే నేరుగా అడిగి వారి అవసరతలు తెలుసుకుంటారు.వారితో మమైకమై వారి సలహాలు సూచనలు స్వీకరిస్తారు.తొలివిడుతలో సీఎం జగన్ బస్సు యాత్రను నిర్వహిస్తారు.ప్రజలతో కలిసి, వారి నుంచి తీసుకున్న అభిప్రాయాలను క్రోడీకరిస్తారు.ఆయన బస్సుయాత్ర చేసిన జిల్లాలో రోజు సాయంత్రం జరిగే బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు.ప్రభుత్వం భవిష్యత్తులో ప్రజల సంక్షేమాభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలను ఆయన వారికి వివరిస్తారు.ఎన్నికల ప్రచారంలో మొదటి దశలో సీఎం జగన్ 21 రోజులు బస్సుయాత్ర నిర్వహిస్తారు. వీలును బట్టి మరికొన్ని రోజులు యాత్రలో పాల్గొంటారు. ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు కవర్ అయ్యేట్లుగా సీఎం "మేమంతా సిద్ధం" బస్సు ప్రచారం సాగుతుంది.ఈ యాత్ర ముగిసిన తరువాత ఎన్నికల ప్రచార సభలను రాష్ట్రమంతటా నిర్వహిస్తారు. ఏపీలో 4వ దశలో ఏపీలో ఒకే రోజున అసెంబ్లీకి,లోక్‌సభకు ఎన్నికలు జరుగుతు న్నాయని ఎన్నికల కమిషన్ తెలిపింది. ఏపీలో ఎన్నికల పోలింగ్ మే13న జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఏప్రిల్ 18న జారీ అవుతుంది. అదే రోజున నామినేషన్లు ఏప్రిల 18న ప్రారంభమవుతాయి, వీటికి స్వీకరణకు తుది గడువు ఏప్రిల్ 25తో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన ఏప్రిల్26న జరుగుతాయి, నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం ఏప్రిల్29న జరుగుతుంది. ఎన్నికల పోలింగ్ మే13న జరుగుతుంది, ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది.ఈ షెడ్యూల్‌కు అనుగుణంగా సీఎం జగన్ తన ఎన్నికల ప్రచార కార్యక్రమాలను రూపకల్ప చేసుకున్నారు.దాదాపు ఏడాది కాలం నుంచి అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలపై గురిపెట్టి తన ప్రచార కార్యక్రమాలను చేపట్టింది.వైనాట్ 175 పేరిట,ఇతర పేర్లతో వైకాంగ్రెస్ పార్టీ నిర్మాణాత్మకంగా తన ప్రచారాన్ని ప్రారంభించింది. ప్రతి ఇంటికి ఈ ప్రచారాన్ని సాగిస్తుంది.సామాజిక సాధికారిక యాత్ర, సిద్ధం సభలు పేరుతో ప్రాంతాల వారిగా సభలను నిర్వహించింది.ఇక ఇప్పుడు జిల్లాలు,పార్లమెంటు, శాసనసభా నియోజకవర్గాల వారిగా సీఎం జగన్ ఎన్నికల ప్రచార కార్యక్రమం జరుగుతుంది.మేమంతా సిద్ధం బస్సు యాత్రపై ఒక స్పష్టతతో కూడిన కార్యచరణ ప్రణాళిక,యాత్ర ఎక్కడెక్కడ జరిగేది త్వరలో వెల్లడిస్తామని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.పోలింగ్ తేదికి ఇంకా దాదాపు రెండు నెలలు గడువు ఉన్నందున సాధ్యమైనంత వరకు అన్ని రోజులు జనం మధ్యలో ఉండాలని సీఎం జగన్ నిర్ణయించు కున్నారంటున్నారు.దేశంలో ఏడు దశలో ఎన్నికలు జరగనుండగా ఏపీలో నాలుగవ దశలో జరుగుతాయి,ఈ సుదీర్ఘ కాల వ్యవధిని సీఎం జగన్ సద్వినియోగం చేసుకోవాలని సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు.ఇప్పటికే వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఓటరు ఇంటికి అయిదుసార్లు తక్కువ కాకుండా వెళ్ళి ప్రభుత్వ >>2



సోమవారం చంద్రబాబును కలిసిన మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూఖ్ షిబ్లీ

# టిడిపితోనే ముస్లింలకు మేలు

'రంజాన్ తోఫా'ను రద్దు చేసిన జగన్

పొత్తుపై వైఎస్సార్సీ ప్రచారాన్ని తిప్పికొట్టాలి: చంద్రబాబు

**అమరావతి, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖంలో ఓటమి భయం కొట్టొచ్చినట్టు కనబడుతోందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. 'కోడికత్తి' డ్రామా నుంచి బాబాయ్ హత్య వరకూ.. అన్ని అస్త్రాలు ఉపయోగించిన జగన్ ఇపుడు మతాలు, కులాలపై పడ్డారని చంద్రబాబు విమర్శించారు. మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫారూక్ షిబ్లీతోపాటు పలువురు ముస్లిం సంఘాల నేతల సోమవారం చంద్రబాబును ఉండవల్లి నివాసంలో కలిశారు. ఎన్డీయే కూటమిలో టిడిపి చేరటంపై వైసిపి చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని చంద్రబాబుదృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. జనసేనతో పొత్తు సమయంలో కుల రాజకీయం చేసి బోల్తాపడ్డ జగన్ అండ్ టీం...ఇపుడు బిజెపిపొత్తుతో ముస్లిం మైనారిటీలకు నష్టం అంటూ వైసిపి చేస్తున్నతప్పుడు ప్రచారాన్ని ప్రజలను నమ్మరని, ముస్లిం సం >>2





# ఇసి కొరడా

ఆరు రాష్ట్రాల హోం కార్యదర్శులు, బెంగాల్ డిజిపిపై వేటు

**న్యూఢిల్లీ, మార్చి 18:** ఎన్నికల షెడ్యూలు విడుదలచేసిన కేంద్ర ఎన్నికల సంఘం క్రమశిక్షణా చర్యలు షురూ చేసింది. ఆరు రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులు, గుజరాత్; బీహార్, ఉత్తరప్రదేశ్‌లకు చెందిన వారిని సైతం తొలగించాలని ఉత్తర్వులు జారీచేసింది. అలాగే పశ్చిమబెంగాల్ డిజిపిని కూడా బదిలీ చేయాలని ఆదేశించింది. ఎన్నికలకు సంబంధించిన అనేక సంఘటనలు ఆయన హయాంలోనే చోటుచేసుకున్నందున ఈ ఎన్నికల్లో ఆయన్ను బదిలీ చేయాలని ఆదేశాలు జారీచేసింది. అంతే కాకుండా సాయంత్రం ఐదు గంటల్లోపు ముగ్గురుతో కూడిన జాబితాను అందచేయాలని ఆదేశించింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇంత భారీ ఎత్తున హోం కార్యదర్శులు డిజిపిలను బదిలీ చేసిన సంఘటనలులేవు. జార్ఖండ్; >>2

# అమరావతే మన రాజధాని

**అమరావతి, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిది:** అప్పులతో కాకుండా అభివృద్ధి చేసి రాష్ట్ర ఆదాయం ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలనది టిడిపి విధానమని, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో సోమవారం మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరు మిడ్ వ్యాలీ సిటీలో 'బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేష్' అనే కార్యక్రమంతో ఆయన ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడారు. 2014లో చంద్రబాబునాయుడు సున్నాతో పాలన ప్రారంభించారని, గత అయిదేళ్లలో జగన్ విధ్వంస పాలన కారణంగా 30ఏళ్లు వెనక్కివెళ్లిందని చెప్పారు. అయినప్పటికీ రాష్ట్రాభివృద్ధికి అవసరమైన సమగ్ర ప్రణాళిక తమ వద్ద ఉందని లోకేష్ వెల్లడించారు. పరిశ్రమలు రప్పించటం ద్వారా లక్షల ఉద్యోగాలు కల్పిస్తే, రాష్ట్ర ఆదాయం రెట్టింపు అవుతుందని, చంద్రబాబు ఆలోచనల మేరకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించటం ద్వారా రెండున్నర రెట్లు పెరుగుతుందని తెలిపారు. ఆదాయం పెంపుదల ద్వారా ఇప్పటి కంటే మెరుగైన సంక్షేమాన్ని ప్రజలకు అందించటానికి అవకాశం ఉంటుందని తెలిపారు.. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి విద్యావంతులు రాజకీయాల్లోకి రావల్సిన అవసరం ఉందన్నారు. జగన్ మూడు ముక్కలాటతో తీవ్రంగా నష్టపోయమని, అటు విశాఖ, ఇటు అమరావతి,కర్నూలు ఏది అభివృద్ధి చెందలేదన్నారు. రాష్ట్రంలో పరిస్థితులు బీహార్ కంటే దారుణంగా తయారయ్యాయని అన్నారు.

**ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం:** పాలనా సౌలభ్యం కోసం ఒకేచోట రాజధాని ఏర్పాటు చేసి, అభివృదినదని వికేంద్రీకరించాలన్నది టిడిపి విధానమని, గత అయిదేళ్లుగా ప్రజారాజధాని అమరావతిలో ఆగిపోయిన పనులన్నింటినీ అధికారంలోకి వచ్చాక ప్రారం భిస్తామని అన్నారు. వచ్చే 10 ఏళ్లలో సమర్థమైన ప్రభుత్వం ఉంటేనే, ఈ కష్టాల నుంచి గట్టెక్కగలమని అన్నారు. రాష్ట్రంలో ప్రతి గడపకు సురక్షితమైన మంచినీరు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జగన్ పాలనలో రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లాయని తెలిపారు. చంద్రబాబు మొదలు పెట్టిన పనులు కొనసాగించి ఉంటే లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేవని అన్నారు. రెండు నెలలు ఓపిక పడితే ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటై రాష్ట్రాన్ని అభివృద్ధి బాటపట్టిస్తామని లోకేష్ అన్నారు.

**ప్రతిపక్షనేతలను తిట్టేవారికే వైఎస్సార్సీ టిక్కెట్లు:** భావ ప్రకటన స్వేచ్ఛను వైసిపి ప్రభుత్వం కాలరాసిందని, సోషల్‌మీడియాలో తమ అభిప్రాయాలు వెల్లడించిన మహిళలపై పేటిఎం బ్యాచ్ అసభ్యకర కామెంట్లు పెడుతున్నారని లోకేష్ ధ్వజమెత్తారు. >>2



సోమవారం 'బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేష్' కార్యక్రమంలో మాట్లాడుతున్న లోకేష్, హాజరైన ప్రజానీకం

అధికారంలోకి రాగానే పనులు ప్రారంభిస్తాం

ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం

'బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేష్'లో వెల్లడి



# ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

పకడ్బందీగా ఏర్పాట్లు

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయు,తొలి రోజు పష్టలాంగ్వేజ్ పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులను పరీక్షా కేంద్రాల లోపలికి ఉదయం 8.45గంటల అనుమతించారు. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.45గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. 30వ తేదీ వరకు ఈ పరీక్షలు కొనసాగుతాయి. పరీక్షా కేంద్రాల వరకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణం చేసే సౌకర్యంఏర్పాటు చేసింది.హాల్ టిక్కెట్లు చూపితే చాలు బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. తొలి పరీక్షలకు సంబంధించి ఎటువంటి మాల్ ప్రాక్టీసింగ్ ఆరోపణలు రాలేదు .ఈ విద్యాసంవత్సరం(2023-24) టెన్త్ పరీక్షలకు 7,25,620 మంది విద్యార్థులు >>2





గ్రూప్-1 పరీక్షల కేసు

# నేడు హైకోర్టు విచారణ

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్త:** ఏపీలో 2018లో నిర్వహించిన గ్రూప్-1 నోటఫికెషన్ అనుసరించి జరిగిన మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ రాష్ట్ర హైకోర్టు సింగిల్ జడ్జి ఇటీవల తీర్పును ఇచ్చింది.ఈ జడ్జిమెంట్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎంపీఎస్సీ అదే ఉన్నత న్యాయస్థానం డివిజన్ బెంచిలో అప్పీల్ చేసాయి.ఈ పిటిషన్‌పై మంగళవారం (ఈనెల19న) విచారణ జరుపుతామని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది,.2018లో గ్రూప్-1 నోటిఫికేషన్(27/2018)ను అనుసరించి ఏపీపీఎస్సీ నిర్వహించిన మెయిన్స్‌లో జవాబు పత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో అక్రమాలు,అవకతవకలు చోటు చేసుకున్నాయని ఏపీ హైకోర్టు ఇటీవల తీర్పును ఇచ్చింది, జవాబు పత్రాల మూల్యాంకనానికి రాష్ట్ర ప్రభుత్వం, ఏపీపీఎస్సీ అనుసరించిన విధానం చట్టవిరుద్ధమని తేల్చి చెప్పింది. ఈ పరీక్షకు సంబంధించి రెండోసారి, మూడోసారి చేపట్టిన మూల్యాంకనాలు చట్టవిర్దుమని >>2

# విభజన హామీల ఊసు ఏదీ?

ప్రధాని ఎదుట ఉన్నా ప్రస్తావించని చంద్రబాబు, పవన్

వారి చేతగానితనానికి పోలీసులను నిందించడమా?

వారిసభ సక్సెస్ కాలేదని నిందలెందుకు?: సజ్జల



**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్త:** ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలు,విశాఖ స్టీల్ ప్రాజెక్ట్ అంశాలను ప్రజాగళం సభలో ప్రధాని మోడీ ఎదుట చంద్రబాబు,పవన్ కల్యాణ్ ఎందుకు ప్రస్తావించలేదని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు.2014లో కలిసికట్టుగా పనిచేసిన కూటమే ఇప్పుడు ప్రజల ముందుకు వస్తోందన్నారు.అది అనైతికంగా అన్నారు.గతంలో బిజెపితో కలిసి ప్రభుత్వాన్ని మూడేళ్ళుకుపైగా నడిపిన తెలుగుదేశం పార్టీ ఎందుకు రాష్ట్రానికి సంబంధించి కేంద్రం అమలు చేయాల్సిన కీలక హామీలను అమలు చేయించలేకపోయిందన్నారు.సీఎం జగన్ రాష్ట్రానికి సంబంధి స్పెషల్ స్టేటస్‌తో సహా కేంద్రహామీలన్నింటిని అమలు చేయాలని విశాఖలో జరిగిన సభలో ప్రధానికి నేరుగా ప్రజల ఎదుటకు తీసుకుని వచ్చారన్నారు.ఈ హామీలను అమలు చేయాలని ఆయనను నేరుగా అడిగారన్నారు.సజ్జల సోమవారం మీడియాతో మాట్లాడుతూ పదేళ్ళ తరువాత రాష్ట్రంలో బిజెపి,టీడీపీ.జనసేన కూటమి ఏర్పడిందన్నారు.ఈ రోజున ఇచ్చిన ప్రత్యేక హోదా,హామీలు సహా ఎక్కడకు పోయాయన్నారు.2014లో కూటమి పక్షాలు మూడేళ్ళ తరువాత విడాకులు తీసుకుని విడిపోయారు.కూటమి నుంచి బయటకు వచ్చిన తరువాత టీడీపీ అధినేత చంద్రబాబు అప్పట్లో ప్రధాన మంత్రి నరేంద్రమోడీని వ్యకిత్వహసనం చేసారన్నారు. ప్రజాగళం పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు రెండు పార్టీలు ఒకే స్టేజీపైకి చిలకలూరిపేట సభలో వచ్చారు.మరి 2014లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయాలేదనే అంశంపై ఎందుకు హామీ ఇవ్వలేదన్నారు.పొత్తులు లేకుండా చంద్రబాబు ఎన్నికలకు రాలేరన్నారు.2014లో 600 హామీ ఇచ్చారు. చంద్రబాబు,హామీలు అమలు విషయంలో మూడుపార్టీలు సంజాయిషీ ఇవ్వాలన్నారు.ఏ మోహం పెట్టుకుని మూడు పార్టీలు ఒకే >>2



# జాతీయ రహదారిపై ఎమర్జెన్సీ లాండింగ్

అత్యవసర పరిస్థితిలో విమానాలు దిగడానికి వినూత్న ఏర్పాటు

ట్రయల్ రన్ విజయవంతం

బాపట్ల జిల్లాలో నం.16 జాతీయ రహదారిపై 4.1 కి.మీ మేర నిర్మాణం

**అద్దంకి, మార్చి 18, ప్రభాతవార్త:**అత్యవసర పరిస్థితులలో విమానాలు క్రిందకు దిగడానికి ఎమర్జెన్సీ ల్యాండింగ్ సౌకర్యాన్ని బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు మండలం పి.గుడిపాడు సమీపంలోని 16 నంబరు జాతీయ రహదారిపై 4.1 కిలోమీటర్ల రన్‌వేను నిర్మించారు. భారత వైమానిక దళం అధికారుల ఆధ్వర్యంలో ఈ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌పై ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ సోమవారం నిర్వహించగా విజయవంతం అయింది. అందుకు పోలీస్, వైమానిక దళ అధికారులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాపట్ల జిల్లా ఎస్.పి. వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లును పర్యవేక్షించగా వైమానిక దళ అధికారులు విజయ్‌మీనాన్, జె.పి. యాదవ్ ఆధ్వర్యంలో విమానాల ట్రయల్ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 9గంటల నుండి 1గంట మధ్యలో ఈ ట్రయల్ రన్ కార్యక్రమం నిర్వహించగా ఎస్.యు.30, హెచ్ఎ డబ్ల్యూకె, ఎన్32, డోర్నియర్, తదితర ఎయిర్ క్రాఫ్ట్‌లతో ట్రయల్ రన్ నిర్వహించారు. వీటిలో ఎఎన్ 32, డోర్నియర్ ఎయిర్ క్రాఫ్టలను అత్యవసర ల్యాండింగ్‌పై ల్యాండ్ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు సంబంధిత అధికారులు ప్రకటించారు. గత డిసెంబరులో మొదటి పర్యాయం ఇదే అత్యవసర ల్యాండింగ్‌పై ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించారు. రెండవసారి సోమవారం నిర్వహించిన ట్రయల్ రన్ విజయ >>2

# ప్రధాని సభలో పోలీసుల నిర్లక్ష్య వైఖరిపై సమగ్ర విచారణ చేపట్టాలి 10

ఎన్నికల కమిషన్‌కు నాదెండ్ల మనోహర్ ఫిర్యాదు



సోమవారం బాపట్ల జిల్లాలో విమానాల అత్యవసర ల్యాండింగ్‌ను పర్యవేక్షిస్తున్న జిల్లా, వైమానిక అధికారులు

# జాతీయ రహదారిపై ఎమర్జెన్సీ ల్యాండింగ్

>> వంతం అయినట్లు వైమానిక దళ అధికారులు ప్రకటించారు. 16నంబరు జాతీయ రహదారిపై ఉదయం 7గంటలకే ఆటు రేణింగవరం, ఇటు మేదరమెట్ల ఫైలాన్ వద్ద అడ్డంకి మీదుగా మధ్యాహ్నం వరకు దారి మళ్లించారు. బాపట్ల జిల్లా ఎస్.పి. వకుల్ జిందాల్ పర్యవేక్షణలో మొత్తం 528మంది పోలీస్ సిబ్బంది ఈ ట్రయల్ రన్ సంబర్భంగా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలను చేపట్టారు. అందుకు సహకరించిన ప్రజలకు, ఎస్.పి. ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ట్రయల్ రన్ కార్యక్రమానికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్.పి. వకుల్ జిందాల్‌కు వైమానిక దళ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విజయవంతం అయిన అనంతరం జిల్లా ఎస్.పి. వకుల్ జిందాల్ మాట్లాడుతూ వరదలు, భూకంపాలు, ప్రకృతి విపత్తు, అత్యవసర పరిస్థితులలో విమానా లను ల్యాండ్ చేయడానికి అనువుగా ఈ అత్య వసర ల్యాండింగ్ సౌకర్యాన్ని వినియోగిస్తారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, అడిషనల్ ఎస్.పి. టిపి విఠేశ్వర్‌తోపాటు వైమానిక దళ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ ట్రయల్ రన్‌ను తిలకించేం దుకు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# జనం మధ్య బస్సుయాత్ర

>> విధానాలను వివరించే బృహత్తర కార్యక్రమం జరుగుతుంది.వచ్చే ఎన్నికలకు సంబంధించి ప్రచారానికి ఉన్న పూర్తి సమయాన్ని ప్రతి కార్యకర్త వినియోగించుకోవాలని సీఎం జగన్ ఇప్పటికే ఆదేశించారు.రాష్ట్రంలో 175 నియోజకవర్గాలకు సంబంధించి అధికార పార్టీ అభ్యర్థులను ప్రకటించింది.ఆయా నియోజకవర్గాల్లో జరిగిన మార్పులకు అనుగుణంగా అభ్యర్థులు ప్రజల మధ్యకు కచ్చితంగా వెళ్లాలని సీఎం జగన్ తన ఎన్నికల ప్రచార యాత్ర సందర్భంగా ఆదేశాలు జారీ చేసారు.తాను ఆయా నియోజకవర్గాలకు వచ్చే సరికి అసెంబ్లీలోని ప్రతి ఓటరును అభ్యర్థి కలిసి ఉండాలన్నది సీఎం జగన్ ఆదేశం." మీ కల,నా లక్ష్యం" వంటి కార్యక్రమాల నినాదాలు అనుగుణంగా రాష్ట్రంలోని కార్మిక,కర్షక వర్గాలకు,మహిళలకు,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలు,అగ్రవర్ణపేదలకు ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలా అండగా నిలిచిందో, భవిష్యత్తులో ఉండబోతుందో వివరించాలని సీఎం జగన్ క్యాడర్‌కు ఆదేశించారు.గత ఐదేళ్లలో సంక్షేమ రంగాల్లో..అభివృద్ధి విషయంలో విపక్షాలు ఎలా అడ్డంకిగా నిలిచారో క్యాడర్ ఓటరుకు వివరంగా చెప్పాలన్నదే సీఎం జగన్ ఆదేశం,రాష్ట్రంలో మే 13న జరుగుతున్న ఎన్నికలకు మేము సిద్ధంగా ఉన్నామని మనం అనే విషయాన్ని అత్యంత ఆత్మవిశ్వాసంతో ప్రజల మధ్యకు క్యాడర్,అభ్యర్థులు వెళ్లాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి క్యాడర్‌కు మార్గనిర్దేశం చేసారు. అభ్యర్థులంతా ఎన్నికలకు తాము సర్వసన్నద్ధంగా ఉన్నామనే దిశలో ముందుకు అడుగులు వేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించి పార్లమెంటు,అసెంబ్లీ అభ్యర్థుల జాబితాను వెల్లడించామన్నారు. తాము వైనాట్ 175 లక్ష్య సమర నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు.సామాజిక న్యాయం దిశలో అభ్యర్థుల ఎన్నిక జరిగిందన్నారు. తాము తమ ఐదేళ్ల పాలన కాలంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మహిళలు, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు పూర్తి స్థాయిలో సంక్షేమాన్ని అందించామన్నారు.

# టిడిపితోనే ముస్లింలకు మేలు

>> మూల నేతలు కూడా టిడిపికి మత రాజకీయాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.. ముస్లింలపై జగన్‌కు నిజంగా ప్రేమ ఉంటే రంజాన్ మాసంలో ఇచ్చే రంజాన్ తోఫా కూడా ఎందుకు ఇవ్వటం లేదని చంద్రబాబు ప్రశ్నించారు. ముస్లింలకు ఇచ్చే దుల్హన్ పథకం, దుకాన్ మకాన్ సహా పది సంక్షేమ పథకాలను రద్దుచేసిన జగన్ ఎన్నికల రాగానే మతరాజకీయంతో లబ్ధిపొందాలని చూస్తున్నారని చంద్రబాబు దుయ్యబట్టారు. జగన్ ప్రభుత్వంలో ముస్లింలకు ఒక్క పథకం అయినా ఉంటే చెప్పాలని డిమాండ్ చేశారు.. మనం కడపలో 90శాతం పూర్తిచేసిన హజ్ హౌస్‌ను కూడ పూర్తిచేయలేకపోయిన జగన్‌కు మైనారిటీల గురించి మాట్లాడే హక్కులేదని అన్నారు.. ముస్లింల ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల్లో రాజీ ఉండదని చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



సోమవారం న్యూఢిల్లీలో రక్షణ సెక్రెటరీ గిరిధర్ అరమనెతో భేటీ అయిన రిపబ్లిక్ ఆఫ్ కొరియా ఎయిర్‌ఫోర్స్ జనరల్ లీ యుంగ్స్

# ఇసి కొరడా

>> హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ హోంశాఖ కార్యదర్శులను వెంటనే తొలగించాలని, మిజోరమ్, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయాలకు అటాచ్ అయి ఉన్న సీనియర్లను కూడా వెంటనే మార్చాలని ఆదేశించింది. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇక్బాల్‌సింగ్ చాహల్, మహారాష్ట్రలోని ఇతర మున్సిపల్ కమిషనర్లను కూడా తొలగించింది. 2024 లోకసభ ఎన్నికలకు కేవలం నెలరోజులలోపే ఉన్న సమయంలో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలను తక్షణమే అమలుచేయాలని ఆదేశించడం అధికార యంత్రాంగంలో ప్రకంపనలు రేపింది. సార్వత్రిక ఎన్నికలో స్వేచ్ఛగా నిష్పాక్షికంగా జరుగుతాయనడానికి నిదర్శనంగా ఎన్నికల కమిషనర్ల సమిష్టి నిర్ణయాలను అమలుచేస్తున్నారు. కేవలం సార్వత్రిక ఎన్నికలే కాకుండా 13 రాష్ట్రాల్లోని 26 స్థానాల్లోకూడా ఈ ఉప ఎన్నికలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఇప్పుడు తొలగించిన అధికారులు అందరూ కూడా తమతమ శాఖలతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం విధులు కూడా నిర్వహిస్తున్నారు. దీనివల్ల శాంతిభద్రతల పరంగా కొంత రాజకీయ అవకాశాలున్నందున వీరిని వెంటనే తొలగించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఉత్తరప్రదేశ్‌లో సంజయ్‌ప్రసాద్ అనే సీనియర్ అధికారి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు కార్యదర్శిగా ఉన్నారు. అదనంగా హోంశాఖను ఇచ్చారు. బెంగాల్‌లోని అధికారులలో ఉన్న తృణమూల్ ఈ క్రమశిక్షణ చర్యలపై ఇంకా స్పందించలేదు. మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితంగా డిజిపి రాజీవ్‌కుమార్ ఉంటున్నందువల్లనే ఆయన్ను తొలగించాలని చెప్తున్నారు. గతంలో కూడా ఎన్నికల కమిషన్ ఆదేశాలతో బదిలీ చేసినందుకు టిఎంసి ప్రభుత్వం ఆగ్రహావేశాలు వ్యక్తంచేసింది. ఎన్నికల వేళ తరచూ బెంగాల్‌లో హింసాత్మక సంఘటనలు చోటుచేసుకోవడం అనేది మామూలే. గత ఏడాదిజనవరిలోకూడా 12 మంది ఈ హింసలో చనిపోయారు. ఆసమయంలో రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికలకు నియమితులయిన కేంద్ర బలగాలు శాంతిభద్రతలు పర్యవేక్షణలో విఫలం అయ్యాయని టిఎంసి అప్పట్లో ఆరోపించింది. అన్ని రాజకీయ పార్టీలపైనే దృష్టిపెట్టామని, హింసాత్మక సంఘటనలు జరిగితే ఉపేక్షించబోమని సిఇసి రాజీవ్ కుమార్ హెచ్చరించారు.

# అమరావతే మన రాజధాని

>> వారిపై ఎలాంటి చర్యలు లేవని, నా తల్లిని కూడ అవమానించారని అన్నారు. చంద్రబాబును అసెంబ్లీ సాక్షిగా నారాయణస్వామి అసభ్య పదజాలతో అవమానిస్తే, సిఎం కనీసం స్పందించ లేదన్నారు. పైగా ప్రతిపక్షనేతలను బాగా తిడితేనే టిక్కెట్లు ఇస్తామని జగన్ నిస్సిగ్గుగా ఆ పార్టీవారికి చెబుతున్నారని లోకేష్ అన్నారు. ఇలాంటివారికి ఓటుతోనే ప్రజలు బుద్ధి చెప్పాల్సి ఉందన్నారు. వివేకా హత్యకేసులో నారాసుర రక్తచరిత్ర అంటూ దుష్ప్రచారం చేశారని అన్నారు. ఇవాళ ఆయన సొంత కూతురే వివేకాను ఎవరు చంపారో వెల్లడించారన్నారు. గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యరి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, మంగళగిరి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

>> హాజరవుతారు. వీరిలో రెగ్యూలర్ విద్యార్థులు 6,23,092 మంది ఉన్నారు.గత ఏడాది పరీక్షలు తప్పి ఎన్‌రోల్ అయిన విద్యార్థులు 1,02,528 మంది ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3473 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారు.సాంకేతిక విజ్ఞానంతో ప్రశ్నా పత్రాలు లీక్ కాకుడా ఉండేందుకు ప్రతీ ప్రశ్నాపత్రానికి యూనిక్ కోడ్ కేటాయించారు.యూనిక్‌కోడ్ ద్వారా ఏ సెంటర్ నుంచి ఎవరు పేపరు లీక్ చేసారో తెలుసుకునే అవకాశం ఉంటుంది..రాష్ట్ర స్థాయిలో 0866-2974540 నెంబరు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసారు. పదో తరగతి పరీక్షల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు ఒక పరిశీలకున్ని ఏర్పాటు చేసారు.10వ తరగతి పరీక్షల నిర్వహణకు 3473 చీఫ్ సూపరింటెండెంట్లు,3473 డిపార్ట్‌మెంటల్ అధికారులు 35119 మంది ఇన్విజిటేర్లును నియమించారుటెన్త్ విద్యార్థులకు మొత్తం ఏడు పాఠ్యంశాల వారిగా పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నారు.నేడు మొదటి పేపరు పరీక్ష ముగిసింది. ఈ నెల 19న మంగళవారం సెకండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్ 22న లెక్కలు,23న ఫిజికల్ సైన్స్,26న బయాలజీ ,27న సోషల్ స్టడీస్‌లు జరుగుతాయి.టెన్త్ ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు ఈనెల 28,30 తేదిల్లో పరీక్షలు నిర్వహిస్తారు.పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు ఏపీ పరీక్షల నిర్వాహణ విభాగం చర్యలు తీసుకుంది.పేపరు లీకేజీ ఆరోపణలు రాకుండా విద్యాశాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసారు. ఇన్విజలేటర్లు,చీఫ్ సూపరిటింటెండ్లు,ఇతర అధికారులు సైతం పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు తీసుకు రాకుండా నిషేదించారు. 130 పరీక్షా కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసారు, ప్రతి పరీక్షా కేంద్రంలో ఆరోగ్యకార్యకర్తను అందుబాటులో ఉంచారు. మంచినీటి సదుపాయం అందుబాటులోకి తీసుకుని వచ్చారు.

# నేడు హైకోర్టు విచారణ

>> స్పష్టం చేసింది. మెయిన్స్‌లో అర్హత సాధించినట్లు 2022 మే26న ఏపీపీఎస్సీ జారీ చేసిన జాబితాను రద్దు చేసింది.మళ్ళీ మెయిన్స్ నిర్వహించాలని ఏపీపీఎస్సీ ఆదేశించింది.నిబంధనలకు అనుగుణంగా జవాబు పత్రాలను మూల్యాంకనం చేయాలని పేర్కొంది,.ఈ పరిణామాలతో ఈ పరీక్షలల్లో అర్హత సాధించి ఉద్యోగాల్లో ఉన్నవారు ఆందోళనకు గురయ్యారు.ఈ విషయంలో వారు ఎటువంటి ఆందోళన గురికావాల్సిన అవసరం లేదని హైకోర్టు డివిజన్ బెంచిలో అప్పీల్ చేస్తామని ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ ప్రకటించారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం,ఏపీపీఎస్సీ హైకోర్టు డివిజన్ బెంచిలో అప్పీల్ చేసింది,కేసు ప్రాధాన్యత రీత్యా ఈ రోజు విచారించాలని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టును కోరారు.రేపు కేసును విచారిస్తామని ఏపీ హైకోర్టు తెలిపింది.

# తెలంగాణ గవర్నర్ తమిళిసై రాజీనామా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి18:** తెలంగాణ గవర్నర్ పదవికి తమిళిసై రాజీనామా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకే ఆమె పదవి వీడినట్లు సమాచారం. 2019 సెప్టెంబర్ 8న ఆమె తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు కూడా నిర్వర్తించారు. ఆ పదవికి కూడా ఆమె రాజీనామా సమర్పించారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. ఆమె రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించినట్లు సమాచారం. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో తమిళనాడు నుంచి బిజెపి తరఫున ఆమె బరిలోకి దిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# విభజన హామీల ఊసు ఏదీ?

>> స్టేజీ మీదకు వచ్చారని ప్రశ్నించారు. అబద్ధాలు, వంచనకు ప్రతి రూపం చిలకలూరిపేట సభలో మూడు పార్టీల కూటమి అన్నారు.కేవలం .జగన్‌పై దుమ్మెత్తి పోయడానికి ఈ మూడు పార్టీ నేతలు పెట్టుకున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏం చేస్తారె సభలో చెప్పలేకపోయారు.చిలకలూరి పేటలో సభ ఫెయిల్ అయిందిది ఒప్పుకోలేరు,సభలో మైక్‌సిస్టం ఫెయిల్ అయితే,పోలీసులకు ఏం సంబంధం అని ప్రశ్నించారు.పొరపాటున కరెంటు పోతే,అదక్కడి సమస్య.దానికి మాదే తప్పు అనే వాళ్లు, ప్రధాని మోడీకి సన్మానం అంటారు.శాలువారాదు,ఇదేక్కడి విచిత్రం అని ఆయన ఏద్దేవా చేసారు. మోడీ ప్రధాని హోదాలో వస్తే జగన్ ప్రత్యేక హోదా గురించి,విశాఖ ఉక్కును గురించి ప్రస్తావించారు.మూడు పార్టీలుండి ఎందుకు ప్రధాని దగ్గర ఈ విషయాలే ఎత్తలేదు,జగన్ మీద రాష్ట్ర ప్రజలకు నమ్మకం బలీయంగా ఉందన్నారు.విశ్వసనీయతకు వారెంటీ అవసరం లేని గ్యారెంటీ జగన్ అన్నారు.చెప్పిన దాని కంటే ఎక్కువగా జగన్ చేసారన్నారు.

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్,మార్చి18,ప్రభాతవార్త:** తెలంగాణలో నాలుగు రోజుల పాటు ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. నేటి నుండి నాలుగు రోజుల పాటు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే వీలుందని తెలిపింది. అంతేకాకుండా పలు చోట్ల వడగళ్లతో కూడిన వానలు కూడా కురిసే వీలుందని పేర్కొంది.

# లిక్కర్ స్కాంలో కవితే కీలకం!

## ఆప్ నేతలకు 100 కోట్ల చెల్లింపులో ఆమెది ప్రధాన పాత్ర: ఇడి

## ముగిసిన రెండోరోజు విచారణ

### అక్రమంగా అరెస్టు చేశారంటూ కవిత 'సుప్రీం'లో పిటిషన్

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధి కారులు సోమవారం ఢిల్లీలో ఒక ప్రకటన విడుదల చేస్తూ సంచలన విషయాలను వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంను బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత ఆప్ నేతలతో కలిసి ముందుండి నడిపారని, ఇందులో ఆమె కుట్రదారుగానే కాకుండా లబ్ధిదారుగా కూడా వున్నారని ఈడీ అధికారులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఆప్ నేతలకు జరిగిన వంద కోట్ల రూపాయల చెల్లింపులో కవితది ప్రధాన పాత్రగా ఈడీ అధికారులు అభివర్ణించారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు ఢిల్లీ తెలంగాణ సహా ప లు ప్రాంతాలలో 245 చోట్ల సోదాలు చేసినట్లు, 15 మందిని అరెస్టు చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు . ఢిల్లీ లిక్కర్ స్కాంపై ఈడీ ఎట్టకేలకు అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఈ స్కాం రెండేళ్ల క్రితం వెలుగుచూడగా అప్పటి నుంచి మీడియాకు ఎలాంటి అధికార సమాచారం అందించని ఈడీ అధికారులు బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత అరెస్టు తరువాత దీనిపై స్పందించి అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏం జరిగిందనే దానిపై వివరాలు వెల్లడించింది. నాటి నుంచి నేటి వరకు ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై, ముంబాయితో పాటు ఇంకొన్ని చోట్ల 24 ప్రాంతాలలో సోదాలు చేయగా మొత్తం 128.79 కోట్ల రూపాయలను జప్తు చేయడం జరిగిందని ఈడీ వెల్లడించింది. ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఆప్ నేత ఎంపి సంజయ్ సింగ్, విజయ్ నాయర్, రామచం ద్ర పిళ్లై సహా 15 మందిని అరెస్టు చేశామని ఈడీ పేర్కొంది. ఈ నెల 15వ తేదీన హైదరాబాద్‌లోని కవిత ఇంట్లో సోదాలు చేశామని, సోదాల సందర్భంగా కవిత సోదరుడు మాజీ మంత్రి కెటిఆర్ సహా కొందరు బంధువులు ఆటంకం కలిగించారని ఈడీ వెల్లడించింది. లిక్కర్ స్కాంలో ఆప్ నేతలతో కలిసి కవిత అక్రమాలకు పాల్ప డినట్లు విచారణలో తేలిందని, ఇందులో భాగంగా ఆప్ నేతలకు కవిత ఆమె బృందం వంద కోట్ల రూపాయలను చెల్లించినట్లు ఈడీ పేర్కొంది. ఢిల్లీ సిఎం అరవింద్ కే జ్రీవాల్, నాటి ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో కలిసి కవిత ఈ కుట్రకు పాల్పడినట్లు ఈడీ వెల్లడించింది. ఇదిలావుండగా లిక్కర్ స్కాంలో అరెస్టయిన కవిత సోమవారం నాడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో ఈడీ అధికారులు తనను అక్రమంగా అ రెస్టు చేశారని, సుప్రీం కోర్టులో తన పిటిషన్ విచారణలో వుండగానే ఎలా అరెస్టు చేస్తారని కవిత ప్రశ్నించారు. గతంలో విచారణ సందర్భంగా తనకు సమన్లు జారీ చే యబోమని కోర్టుకు తెలిపిన ఈడీ అధికారులు దానిని ఉల్లంఘించి అరెస్టు చేశారని, ఇది చట్ట ఉల్లంఘనగా ఆమె అభవర్ణించారు. ఈ విషయంలో కోర్టు ఉల్లంఘనకు పాల్పడిన ఈడీ అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని కవిత కోరారు. కవిత తరపున ఆమె న్యాయవాది ఆన్‌లైన్‌లో ఈ పిటిషన్ దాఖలు చేశారు.

**ముగిసిన కవిత రెండవ రోజు విచారణ:** ఇదిలావుండగా ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి ఈడీ కస్టడీలో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను ఈడీ అధికారులు వరుసగా రెండవ రోజూ ఏడు గంటల పాటు విచారించారు. ఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో ఈ విచారణ జరిగింది. విచారణ సందర్భంగా లిక్కర్ స్కాంకు సంబంధించిన అనేక ప్రశ్నలను ఈడీ అధికారులు కవితను అడిగారని సమాచారం. దీంతో పాటు కవిత అక్రమంగా సంపాదించిన ఆస్తుల చిట్టాను ముందుంచి ఇవి ఎలా వచ్చాయని ప్రశ్నించినట్లు తెలిసింది. ఈడీ అధికా రుల ప్రశ్నల్లో కొన్నింటికి సమాధానాలు తెలిసిన కవిత మరికొన్నింటికి దాటవేసినట్లుగా సమాచారం. విచారణ తరువాత కవిత సాయంత్రం ఆరు గంటల నుంచి ఏడు గ ంటల మధ్య న్యాయవాదులు, కుటుంబ సభ్యులతో ములాఖత్‌కు అవకాశం ఇచ్చారు. ఈ ములాఖత్‌లో కెటిఆర్, హరీష్ రావు తదితరులు కవితతో మాట్లాడారు. కాగా కవిత విచారణ మంగళవారం కూడా జరగనుంది.

**మనీష్ సిసోడియా బెయిల్‌ను వ్యతిరేకించిన సిబిఐ:** మరోవైపు లిక్కర్ స్కాంలో అరెస్టయి 2023 ఫిబ్రవరి నుంచి తీహార్ జైల్లో వున్న ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను సిబి ఐ సోమవారం వ్యతిరేకించింది. దీనికి సంబంధించి సిబిఐ అధికారులు సోమవారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తూ ఈ కేసులో మరిన్ని అరె స్టులు జరగాల్సి వుందని, ఈ క్రమంలో సిసోడియాకు బెయిల్ ఇవ్వడం సరైంది కాదని కోర్టును కోరింది.

## వారం - వర్జ్యం

తేది: 19-03-2024,మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
దశమి రా 12:02, పునర్వసు రా 8:09,
వ,ఉ 07:10 -7:54,2)తె 4:59-6:44,
దు:ఉ 08:46 - 09:34, 2)రా 11:16-12:04,
శుభసమయం ఉ.7:00-7:50,
రాహుకాలం - మ . 03:00-4:30 వరకు.

## వార్తాఫలం

**మేషం**:ప్రముఖుల నుంచి కీలక సమాచారం అందుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగుంటుంది.

**వృషభ**:నిరుద్యోగులకు ఉద్యోగ లాభం వుండవచ్చు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మిథునం**: మానసిక ప్రశాంతత పొందుతారు.ఆరోగ్య, వాహనాల, విషయంలో నిర్లక్ష్యం తగదు.

**కర్కాటకం**: బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. రాజకీయ పైరవీలు లాభిస్తాయి.

**సింహం**: బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. విద్య, ఉద్యోగ అవకాశాలు ఉంటాయి.

**కన్య**: పనులు సాఫీగా సాగుతాయి. అప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి.

**తుల** : విద్య, ఉద్యోగావకాశాలు వుంటాయి. ఊరు మరే ప్రయత్నం కలిసి వస్తుంది.

**వృశ్చికం**:వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు సాగిస్తారు. నూతన వస్తు, వస్త్ర కొనుగోలు.

**ధనుస్సు**: పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులు నిదానం పూర్తి చేస్తారు.

**మకరం** :దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం**:నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. నూతన పెట్టుబడులు లాభిస్తాయి.

**మీనం**: గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. నూతన వ్యాపారాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:18/03/24

DAY - SINGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 591691
2nd Prize Rs.7000/- 43810
3rd Prize Rs.3500/-
04519 06597 10857 13450 15669
22342 32030 76707 90506 90594
4th Prize Rs.200/-
1033 1795 2094 2112 2468 4358 5539
8366 8976 9509
5th Prize Rs.100/-
1198 2410 3095 3764 6273 7038 8200
8297 8769 9373
6th Prize Rs.50/-
0113 1430 2757 4503 5795 7585 8824
0194 1454 2813 4589 6145 7644 8909
0242 1512 2846 4617 6183 7645 8981
0411 1547 2964 4816 6476 7650 9042
0509 1744 3115 5044 6674 7752 9200
0775 1751 3215 5046 6711 7827 9333
0811 1837 3257 5072 6718 7864 9465
0854 1841 3280 5192 6727 8145 9646
0957 1847 3361 5311 6761 8171 9677
0994 1958 3525 5369 6913 8172 9836
1095 2018 3976 5433 6988 8208
1185 2331 4074 5503 7017 8311
1202 2587 4186 5594 7029 8334
1304 2645 4422 5770 7363 8440
1421 2748 4492 5786 7542 8694

DAY - KUIL SERIES Dr No:231
1st Prize Rs.100000/- 233326
2nd Prize Rs.7000/- 59324
3rd Prize Rs.3500/-
03581 37342 41675 41899 48690
53824 57650 61558 90819 94889
4th Prize Rs.200/-
0801 3704 3891 4495 5093 6224 6236
7485 8862 9296
5th Prize Rs.100/-
0102 2355 2559 3210 4289 7269 8629
8681 9402 9578
6th Prize Rs.50/-
0135 2020 3591 4935 6572 7968 8984
0234 2065 3626 5049 6670 8044 9036
0408 2178 3638 5146 6795 8062 9041
0495 2414 3764 5187 6815 8094 9124
0595 2456 3912 5237 6846 8140 9191
0706 2539 3964 5280 6898 8190 9244
0877 2553 4083 5290 6921 8217 9457
0893 2565 4235 5578 6925 8321 9489
0938 2583 4291 5603 7054 8465 9602
1279 2656 4362 5823 7074 8565 9726
1426 2695 4442 5955 7131 8597
1443 2790 4571 6035 7223 8691
1766 3176 4658 6315 7241 8734
1865 3286 4743 6480 7471 8757
1933 3447 4823 6487 7866 8784

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:18/03/24

DAY - ROSA SERIES Dr No:231
1st Prize Rs.100000/- 145839
2nd Prize Rs.7000/- 91866
3rd Prize Rs.3500/-
14777 23130 28626 31285 38602
57268 69447 69900 86277 99045
4th Prize Rs.200/-
0037 0915 1000 4279 4362 4498 5961
6936 9329 9491
5th Prize Rs.100/-
0616 4252 5352 5935 6003 6152 6532
6577 7430 8900
6th Prize Rs.50/-
0019 1045 2411 3781 5167 7599 8595
0207 1092 2444 3921 5516 7623 8600
0252 1141 2496 4145 5542 7671 8719
0348 1173 2747 4175 5865 7678 9203
0420 1263 2816 4301 5910 7830 9273
0501 1508 2843 4310 5923 7839 9631
0534 1555 3019 4314 5934 7905 9666
0546 1573 3121 4438 6336 8048 9764
0623 1588 3249 4511 6362 8274 9796
0644 1635 3306 4705 6596 8370 9837
0771 1729 3394 4843 6705 8399
0879 1841 3407 4913 6956 8477
0923 1900 3510 4945 7015 8513
0962 2094 3638 4947 7162 8573
1042 2373 3755 5067 7426 8591

DAY - DEAR SERIES Dr No:231
1st Prize Rs.100000/- 964232
2nd Prize Rs.7000/- 30363
3rd Prize Rs.3500/-
02129 06608 10470 15620 21882
26979 38795 46193 47681 72634
4th Prize Rs.200/-
0889 1386 4393 4437 6566 7060 8665
9151 9847 9981
5th Prize Rs.100/-
0674 0936 1861 1934 2734 3629 6681
7204 9485 9716
6th Prize Rs.50/-
0009 1394 2677 4703 6920 8241 8999
0029 1602 2914 4923 7076 8351 9163
0053 1676 3166 5094 7148 8358 9234
0290 1677 3259 5136 7174 8490 9442
0314 1694 3267 5438 7565 8507 9461
0403 1784 3296 5475 7566 8509 9572
0561 1806 3370 5479 7761 8595 9589
0651 1830 3413 5513 7790 8620 9633
0789 1841 3669 5548 7831 8632 9705
0808 1953 3710 5999 7869 8640 9746
0896 2180 3764 6421 7961 8663
0912 2213 4023 6546 8123 8756
1087 2249 4030 6811 8127 8758
1256 2586 4211 6861 8137 8814
1319 2668 4427 6917 8215 8931

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:18/03/24

DAY - THANGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 883736
2nd Prize Rs.7000/- 21870
3rd Prize Rs.3500/-
09355 16051 30174 31374 49325
61048 65944 68666 73371 97180
4th Prize Rs.200/-
3432 3702 3828 5959 6359 6566 6920
7131 7895 8940
5th Prize Rs.100/-
0399 0614 2519 2710 3329 4360 6166
7620 8465 9566
6th Prize Rs.50/-
0065 1542 3112 4872 6188 7949 9349
0317 1696 3127 5072 6321 8033 9498
0361 1739 3196 5119 6415 8076 9505
0411 1793 3441 5168 6697 8181 9603
0812 1835 3480 5207 6974 8312 9770
0936 2240 3553 5389 7130 8412 9774
0980 2344 3658 5402 7320 8758 9897
0988 2399 4058 5433 7326 8892 9900
0997 2442 4133 5629 7427 8915 9934
1069 2458 4359 5827 7458 9013 9935
1280 2847 4375 5828 7516 9047
1292 2879 4530 5866 7591 9167
1315 2944 4539 6062 7630 9179
1417 2963 4811 6151 7887 9229
1442 3088 4849 6158 7937 9262

DAY - VAIRAM SERIES Dr No:90
1st Prize Rs.50000/- 672971
2nd Prize Rs.7000/- 27607
3rd Prize Rs.3500/-
16163 19902 20252 20470 22258
35482 38483 69677 96769 99592
4th Prize Rs.200/-
0724 4151 5167 5580 5755 6025 6675
6730 8705 8957
5th Prize Rs.100/-
1319 1367 1696 2051 2777 3893 4081
4820 6622 9761
6th Prize Rs.50/-
0154 1847 3521 5544 6596 7929 9084
0304 1881 3541 5655 6655 7975 9123
0335 2012 3680 5705 6692 8130 9287
0358 2260 3874 5712 6733 8346 9505
0500 2353 4064 5761 6835 8497 9525
0803 2599 4100 5779 6893 8543 9649
0855 2718 4188 5781 7063 8584 9753
0886 2783 4306 5866 7101 8605 9797
1002 3025 4449 6038 7245 8606 9897
1160 3052 4620 6117 7312 8644 9976
1175 3196 4625 6236 7342 8667
1197 3207 4737 6277 7621 8752
1361 3284 4767 6441 7632 8768
1440 3330 4917 6518 7747 8846
1813 3346 5362 6588 7815 8940

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:18/03/24

DAY - NALLANERAM SERIES Dr No:231
1st Prize Rs.50000/- 523212
2nd Prize Rs.7000/- 21576
3rd Prize Rs.3500/-
06424 21651 25154 40597 44879
47034 49928 55389 75311 99326
4th Prize Rs.200/-
0644 0962 1711 2014 2124 6255 6627
6965 8196 8515
5th Prize Rs.100/-
0275 0737 0919 2193 4325 4947 5328
7820 8478 9486
6th Prize Rs.50/-
0180 2041 3146 4602 5739 7590 9276
0283 2044 3197 4964 5742 7712 9303
0328 2266 3253 4994 5779 7726 9338
0385 2298 3610 5025 5856 7840 9607
0389 2319 3632 5084 5981 7981 9624
0423 2343 3674 5096 6147 8246 9704
0614 2386 3752 5123 6254 8338 9741
0748 2616 3795 5166 6697 8810 9843
0893 2682 3827 5194 6756 8986 9972
1117 2733 3857 5278 6798 9001 9980
1185 2748 3941 5380 6903 9007
1195 2946 3976 5408 6937 9103
1468 2986 4400 5536 7106 9165
1814 2987 4529 5546 7257 9260
1815 3097 4586 5553 7427 9265

DAY - MANI SERIES Dr No:90
1st Prize Rs.50000/- 315799
2nd Prize Rs.7000/- 76768
3rd Prize Rs.3500/-
07268 13301 20298 22358 23732
28401 34697 68646 78651 89366
4th Prize Rs.200/-
1565 2669 2766 3702 4592 5249 6317
7291 7477 7534
5th Prize Rs.100/-
1060 1500 1806 2989 4186 6109 6828
8186 8644 8877
6th Prize Rs.50/-
0230 2106 3320 5004 6921 8301 9314
0279 2192 3323 5284 6994 8430 9327
0364 2234 3512 5368 7093 8497 9328
0462 2399 3569 5633 7108 8517 9458
0484 2531 3685 5753 7283 8565 9502
0608 2574 3900 5869 7789 8703 9567
0868 2675 4070 5955 7798 8739 9572
0961 2677 4164 6198 7813 8744 9657
1016 2754 4228 6343 7862 8773 9865
1386 2856 4272 6516 7866 8857 9888
1423 2884 4445 6517 7876 8898
1602 2919 4661 6525 8112 9044
1799 3039 4799 6552 8157 9091
1832 3207 4803 6791 8238 9158
1871 3258 4997 6835 8262 9303

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:18/03/24

DAY - KUMARAN SERIES Dr No:231
1st Prize Rs.50000/- 723934
2nd Prize Rs.7000/- 48709
3rd Prize Rs.3500/-
03257 09531 34339 53887 60554
64691 86961 88870 90471 98343
4th Prize Rs.200/-
1844 2151 4010 4845 5317 5769 6262
6993 9138 9281
5th Prize Rs.100/-
0431 0526 0776 2946 3583 3960 6493
7296 8891 9652
6th Prize Rs.50/-
0084 0997 2749 4114 6099 7696 8893
0085 1053 2784 4261 6227 7709 9168
0089 1223 2818 4487 6338 7786 9242
0156 1243 3060 4546 6476 7919 9465
0238 1697 3077 4863 6882 8076 9502
0252 1727 3144 4870 6922 8077 9556
0323 1763 3429 5045 6997 8079 9778
0599 1934 3445 5476 7056 8112 9934
0631 2075 3630 5492 7216 8124 9953
0712 2103 3663 5530 7280 8132 9977
0730 2107 3722 5563 7375 8430
0810 2333 3796 5672 7541 8528
0829 2414 3908 5849 7583 8562
0873 2544 4068 5869 7586 8710
0979 2608 4110 5888 7599 8788

DAY - VISHNU SERIES Dr No:231
1st Prize Rs.50000/- 156107
2nd Prize Rs.7000/- 34982
3rd Prize Rs.3500/-
22793 28315 34989 43840 45231
67922 79543 80495 86184 86455
4th Prize Rs.200/-
0730 0901 0946 2678 2745 4476 4781
6137 8629 8896
5th Prize Rs.100/-
0873 1127 1782 2756 3443 6234 6898
7724 8152 9820
6th Prize Rs.50/-
0048 1281 2894 4797 6996 8208 9301
0050 1300 2942 5008 7170 8295 9302
0091 1453 3069 5155 7195 8317 9322
0128 1577 3262 5163 7291 8368 9371
0400 1659 3335 5298 7351 8377 9414
0411 1869 3589 5361 7417 8400 9590
0710 2132 3667 5399 7490 8451 9647
0713 2140 3779 5742 7630 8452 9656
0766 2380 3859 5918 7645 8497 9680
1037 2414 3927 5964 7772 8678 9915
1111 2437 4161 6043 7829 8788
1113 2443 4325 6463 8050 9032
1131 2534 4399 6556 8053 9089
1199 2537 4562 6628 8092 9194
1215 2539 4670 6835 8130 9287

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:18/03/24

DAY - SWARNALAXMI SERIES Dr No:231
1st Prize Rs.50000/- 449476
2nd Prize Rs.7000/- 84728
3rd Prize Rs.3500/-
16377 16884 27900 38387 38964
49818 51361 62477 73888 95446
4th Prize Rs.200/-
2831 2929 5535 6382 7075 7118 7152
7273 7952 8954
5th Prize Rs.100/-
0261 0751 1047 1647 2111 3022 4246
5829 8671 9752
6th Prize Rs.50/-
0165 2086 3466 4306 5683 7033 8578
0294 2160 3510 4434 5697 7045 8644
0864 2361 3605 4479 5741 7091 8712
0951 2372 3697 4709 5812 7124 8731
1022 2379 3746 4751 5865 7308 8955
1049 2518 3786 4767 5902 7487 9165
1100 2726 3908 4796 6003 7610 9166
1148 2926 3997 4886 6310 7701 9815
1450 3014 4019 4937 6515 7760 9894
1574 3057 4039 5015 6544 7954 9933
1632 3064 4052 5116 6648 8041
1723 3076 4090 5246 6771 8116
1882 3098 4103 5265 6798 8363
1898 3337 4181 5309 6807 8497
2084 3351 4183 5598 6940 8537

DAY - LION SERIES Dr No:90
1st Prize Rs.50000/- 761970
2nd Prize Rs.7000/- 59296
3rd Prize Rs.3500/-
15607 27185 37324 48744 59842
61575 72540 83638 94452 94967
4th Prize Rs.200/-
2331 3004 4627 5111 6326 6523 7307
7624 7673 7898
5th Prize Rs.100/-
3138 3177 4043 4322 6147 7967 8721
8790 9304 9785
6th Prize Rs.50/-
0083 0947 3015 4612 6267 7448 8637
0119 1055 3219 4620 6287 7506 8675
0122 1121 3416 4649 6339 7558 8783
0194 1710 3429 5171 6426 7560 8829
0244 1746 3462 5278 6468 7722 9027
0353 1856 3660 5280 6579 7883 9548
0432 1874 3669 5306 6770 7993 9610
0516 1877 3707 5514 6828 8017 9806
0529 1962 3935 5664 6856 8033 9946
0573 2101 3953 5825 7050 8069 9970
0640 2348 4113 5897 7110 8139
0686 2384 4300 5903 7127 8169
0715 2686 4381 5983 7142 8435
0731 2955 4438 6192 7221 8437
0828 2997 4540 6237 7413 8442

19-3Pg3exHMNWJQE.qxd:19-3Pg3exHMNWJQE.qxd 01/01/01 6:11 AM Page 1



# పోలవరంపై జగన్ విధ్వంసం, జాతికి ద్రోహం



### - చంద్రబాబు కృషితో పోలవరానికి జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు
### - పోలవరం నిధులు దారిమళ్లించిన జగన్ సర్కారు: టిడిపి నేత దేవినేని ఉమ

**అమరావతి, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా గుర్తించబడి 100శాతం నిధులతో కేంద్ర ప్రభుత్వమే నిర్మాణం చేసే ప్రాజెక్టును సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మూర్ఖత్వం, నిర్లక్ష్యం, దోపిడీతో నాశనంచేసి జాతికి ద్రోహం చేశారని టిడిపి సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు.. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలోఆయన మీడియాతో మాట్లాడారు.. ప్రజావేదిక విధ్వంసంతో ఆరంభమైన జగన్‌రెడ్డి పాలన దయాఫ్రం వాల్ విధ్వంసంతో ముగిసిందన్నారు. జాతీయ ప్రాజెక్టు పోలవరాన్ని నాశనం చేశారన్నారు.. బహుళార్థ సాధకప్రాజెక్టు 960 మెవా. జలవిద్యుత్,
50లక్షల ఎకరాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాగు చేసుకునే ప్రాజెక్టు అన్నారు. టిడిపి అధికారంలోకి రాకముందు కాలవల మట్టి పనులకే పరిమితం చేశారన్నారు. 5శాతం పనులు పూర్తికాలేదన్నారు. 7 ముంపు మండలాల నిర్వాసితుల డబ్బులు తినేశారని అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి రూ.115 కోట్లు పరిహారం చెల్లించి, కేంద్ర పెద్దలతో ఒప్పించి, పనులు త్వరగా అవ్వటానికి కేంద్రం ఆధ్వరనయంలో రాష్ట్ర ప్రభుత్వం పనులు చేపట్టిందన్నారు. ప్రతి సోమవారం పోలవారంగా గుర్తించామన్నారు.. 28 సార్లు ప్రాజెక్టు సందర్శన, 32 సార్లు వర్చువల్ ఇన్‌స్పెక్షన్ దేశంలోని ఏ సిఎం ఇన్నిసార్లు ఒక ప్రాజెక్టును సందర్శించి ఉండరని అన్నారు. 5శాతంఅవ్వని పనులను 72 శాతం పూర్తిచేశామని దేవినేఇన తెలిపారు. దాదాపు 11,923 కోట్లు ఖర్చుపెట్టామని, జగన్ అయిదేళ్లలో రూ.5,825 కోట్లు మాత్రమే పనులు చేశారన్నారు. 15 నెలలు డయాఫ్రంవాల్ పనులు ఉద్దేశ్యపూర్వకంగా దెబ్బతీశారని విమర్శించారు.. జగన్‌రెడ్డి 58 నెలల పాటు పనులు చేయకుండా రూ.30 కోట్లు ఖర్చు చేసి గేట్లు ఎత్తి తర్వాత ఎత్తికెళ్లారన్నారు. కుప్పం గేట్లు మూన్నాళ్ల ముచ్చటగా సాగాయన్నారు. జలవనరుల రంగాన్ని నిర్వీర్యంచేశారన్నారు. ఏ ప్రాజెక్టులో ఏస్థాయిలో పనులు అయ్యాయో మేం పుస్తకం వేసి సమాచారాన్నిప్రజలకు అందించామన్నారు. 62 ప్రాజెక్టులను పరిగెత్తించి, 23 ప్రాజెక్టులు పూర్తిచేశామని, రూ.68,293 కోట్లు ఖర్చు పెట్టామని దేవినేని తెలిపారు.. జగన్‌రెడ్డి రూ.35,268 కోట్లు ఖర్చుపెట్టి ఒక్క ప్రాజెక్టుకు నీళ్లివలేదన్నారు.
పోలవరం రివర్స్ టెండరింగ్ డ్రామా ఆడి రూ.730 కోట్లు ఆదా చేశానని చెప్పి రూ.4వేల కోట్ల పనులు అంచనాలు పెంచుకున్నా రన్నారు. అక్టోబర్ 2020 వచ్చిన వరదలకు డయాఫ్రం వాల్ దెబ్బతిందని, నీతి అయోగ్ నియమించిన ఐఐటి హైదరాబాద్ స్పష్టం చేసిందన్నారు. నిర్వాసితులను గోదావరి ముంచి కేంద్రం ఇచ్చిన డబ్బులను రూ.2,500 కోట్లు నిర్వాసితులకు ఇవ్వకుండా దారి మళ్లించారన్నారు. రంపచోడ వరం, పోలవరం నియోజక వర్గాల్లో ఓట్లు హక్కు జగన్‌కు దేవినేని వ్యాఖ్యానించారు.

# రైల్వే నియామకాల్లో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

### - ఆధార్‌కార్డులో చిరునామా ప్రాతిపదికన స్థానికతను పరిగణనలోకి తీసుకోవాలి - వన్ వే రిక్వెస్ట్ బదిలీలను నివారించవచ్చు..

**గుంతకల్లు రైల్వే, మార్చి 18 ప్రభాతవార్త** భారతీయ రైల్వే మంత్రిత్వ శాఖ తాజాగా దేశ వ్యాప్తంగా చేపట్టిన ఖాళీల భర్తీ ప్రక్రియలో ఏ రాష్ట్రానికి చెందిన అభ్యర్థులను వారివారి సొంత రాష్ట్రాల్లోనే నియమిస్తే కుటుంబాలకు టెన్షన్‌లు ఉండకపోగా, రైల్వే అధికార యంత్రాంగానికి కూడా ఖాళీల, పనిభారం కూడా తగ్గుతుంది. దేశ వ్యాప్తంగా దాదాపుగా అన్ని రాష్ట్రాలల్లో 21 రైల్వే రిక్రూట్‌మెంట్ బో ర్డులు ఉండగా వీటికి నోడల్ ఆర్ఆర్‌బిగా బిహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలోని రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు దేశంలోని అన్ని ఆర్ఆర్‌బిలకు నోడల్ ఆఆర్ఆల్‌బిగా పని చేస్తోంది. దీంతో ఉత్తరాధి రాష్ట్రాల అభ్యర్థులే తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా ఎంపిక అవుతున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. సీన్ కట్ చేస్తే.. ఎలాగోల ఏదోవిధంగా రైల్వే ఉద్యోగాలకు ఎంపికై వచ్చిన అభ్యర్థులు ఇక్కడే కొనసాగుతారా అంటే అదికాదు. ఇక్కడ ఉద్యోగంలో చేరిన నాటి నుంచి మొదలు తమతమసొంత ప్రాంతాలకు ఎప్పుడెప్పుడు వెళ్లాలనే ఆలోచనతో పైరవీలు మొదలుపెడుతూ రోజులు గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా విడుదల చేసిన (రైల్వే శాఖ చేపట్టిన) ఎఎల్‌పి కేటగిరిలో 5696 ఖాళీలు ప్రకటించగా, టెక్నిషియన్ కేటగిరిలో 9,144 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. రానున్న రోజుల్లో ఎన్‌టిపిసి కేటగిరిల భర్తీకి కూడా నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో, దరఖాస్తుదారులు తమ దరఖాస్తులలో, ఆధార్‌కార్డులలో పేర్కొన్న చిరునామాలను పోల్చి చూసిన తర్వాతనే స్థానికతను గుర్తించి, నిర్ధారించి పరిగణలోకి తీసుకుని ఆయా అభ్యర్థులకు వారివారి సొంత రాష్ట్రాలలోనే నియమిస్తే, స్థాణిక అభ్యర్థులకు సమన్యాయం జరగడంతోపాటు, రాజ్యాంగం ప్రకారం అందరికీ సమానంగా ఉద్యోగ అవకాశాలు లభజంచే అవకాశ: ఉంటుంది. ముఖ్యంగా ఉత్తరాధి రాష్ట్రాలకు చెందిన బీహార్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి ఎంపికై వచ్చిన అభ్యర్థులు ఉద్యోగంలో చేరిన నాటినుంచి తమ సొంత ప్రాంతాలకు ఎప్పుడెప్పుడు వెళ్లాలనే ధ్యాసే తప్పిస్తే, ఉద్యోగం వచ్చింది సర్వీసును జాగ్రత్తగా చేసుకుందాం అనే ధ్యాస కంటే కూడా, వచ్చిన నాటి నుంచి ఎంతసేపు తమతమ ప్రాంతాలకు వెళ్లేందుకు తమ శక్తి, యుక్తులను ఉపయోగించి అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ పైరవీలు, చేసుకుంటూ తమతమ ప్రాంతాలకు తమకు బదిలీలు చేయాలని రైల్వే యాజమాన్యంపై తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చి బదిలీలపై తమతమ ప్రాంతాలకు వెళ్లి పోతున్నారు.

# ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్లలో జగన్, మంత్రుల ఫొటోలు తీసేయాలి

### - రాష్ట్రఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు లేఖ



**అమరావతి, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి సంబంధించి 23 వివిధ ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్‌లలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రుల బొమ్మలను తొలగించాలనికోరుతూ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి లేఖ రాశారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16, మధ్యాహ్నం 3గంటలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. ఎన్నికల నిబంధల ప్రకారం కోడ్ అమల్లోకి వచ్చిన క్షణం నుంచి ప్రభుత్వ వెబ్‌సైట్ పేజీల్లో రాజకీయ పార్టీలకు చెందిన వారి ఫొటోలు ఉండరాదని పేర్కొన్నారు. కానీ, ప్రభుత్వ వెబ్ పేజీల్లో నేటికీ సిఎం, మంత్రుల బొమ్మలు దర్శనమిస్తున్నాయని అచ్చెన్నాయుడు రాసిన లేఖలో తెలిపారు. కావున...సిఎం, మంత్రులు, రాజకీయ నాయకుల చిత్రాలను తొలగించాలంటూ వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సెక్రటరీలకు, శాఖాధిపతులకు ఆదేశాలు జారీ చేయాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తిచేశారు.

# ఎసిబి వలలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వెహికల్ డిపో ఇన్‌చార్జి

**విజయవాడ,మార్చి18,ప్రభాతవార్త:** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వెహికల్ డిపోలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు.డిపో ఇనార్జ్ ఏఈ ఈశ్వర్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు పన్నిన ఉచ్చులో బిగుసుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ వెహికల్ డిపోలో పనిచేస్తున్న ఉద్యోగుల పనితీరుపై పలు అవినీతి ఆరోపణలున్నాయి. కాంట్రాక్టర్ల నుంచి భారీగా పలు అంశాల్లో అక్కడి అధికారులు భారీగా లంచాలను డిమాండ్ చేస్తున్నారనే ఫిర్యాదులు ఎక్కువగా ఉండటంతో మున్సిపల్ కార్పొరేషన్ వెహికల్ డిపోపై ఏసీబీ అధికారులు దృష్టి పెట్టారు.ఏసీబీ బంగార్రాజు సూచనల మేరకు డిపో ఇనార్జ్ ఏఈ ఈశ్వర్‌కు అతను డిమాండ్ చేసిన మొత్తం రూ.50వేలుకు ఒక కంట్రాక్టరు ఇచ్చి పంపించారు. సరిగ్గా కాంట్రాక్టరు ఈశ్వర్‌కుమార్‌కు లంచం అందిస్తుండగా అతన్ని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టు కున్నారు. అతన్ని ఏసీబీ పద్దతుల్లో శాస్త్రీయంగా పరీక్షలు చేసిన తరువాత అదుపులోకి తీసుకున్నారు.పూర్తి విచారణ అనంతరం కేసు నమోదు చేసారు.అతనిపై రిమాండ్ రిపోర్టు సిద్దం చేస్తున్నారు.కాంట్రాక్టరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడి చేసామని ఏసీబీ అధికారులు తెలిపారు.కార్పొరేషన్‌లో ఇతర విభాగాల్లోను అవినీతి ఆరోపణలున్నట్లు వారు తెలిపారు. ఆయా ఫిర్యాదులపై దృష్టి పెట్టినట్లు తెలిపారు.

# స్వచ్ఛందంగా ఎనిమిది నాటు తుపాకులు పోలీసులకు అందచేత

**రాజవొమ్మంగి, మార్చి 18, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో ఎనిమిది నాటు తుపాకులను పోలీసులకు అప్పగించారని సిఐ సన్యాసి నాయుడు తెలిపారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలుతో వారం రోజుల్లో నాటు తుపాకులు, లైసెన్స్‌లేని తుపాకులను అప్పగించమని తెలియజేయడం జరిగిందని సిఐ అన్నారు. సోమవారం సిఐ సన్యాసినాయుడు పాత్రికేయులుతో మాట్లాడుతూ రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో కింద్ర గ్రామం నుండి రెండు తుపాకులు, జెడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో వాతంగి, ఒకుర్తి గ్రామాల నుండి ఆరు తుపాకులను స్వచ్ఛందంగా పోలీసులకు అందచేసారన్నారు. ఎవరైనా నాటు తుపాకులు, లైసెన్స్ లేని తుపాకులు స్వచ్ఛందంగా అప్పగించాలన్నారు. లేని యెడల వారిపై భారతీయ ఆయుదాల చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తామన్నారు. రాజవొమ్మంగి, జెడ్డంగి ఎస్‌ఐలు, సిబ్బందిని సిఐ సన్యాసినాయుడు అభినందించారు. ఈకార్యక్రమంలో సిఐ సన్యాసి నాయుడు, రాజవొమ్మంగి ఎస్‌ఐ వెంకయ్య, జెడ్డంగి ఎస్‌ఐ టి.రఘునాధరావు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం

### నడకమార్గంలో 'నిత్యసంకీర్తనార్చన'



**తిరుమల,మార్చి 18ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ సనాతన ధర్మాన్ని మరింతగా వ్యాప్తిచేయడంలో భాగంగా దేశవిదేశాల నుండి తిరుమలకు కాలినడకన విచ్చేసే భక్తులకు మరింత ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా త్వరలో "నిత్యసంకీర్తనార్చన" చేపట్టేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇందుకు తిరుపతి అలిపిరి నడకమార్గంలోని గాలిగోపురం, 7వమైలు ఆంజనేయస్వామివిగ్రహం, మోకాళ్ళమిట్ట ప్రాంతాలను ఎంపిక చేశారు. ఈ చోట్ల నిరంతరాయంగా ఉదయం నుండి రాత్రి వరకు ఏడుకొండల్లో నడచివచ్చే భక్తులకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి గానామృతాన్ని వీనులవిందుగా వినిపించనున్నారు. తిరుమలకు నడచివచ్చే భక్తులకు మనసు పూర్తిగా దేవునిపైనే లగ్నం చేసేలా, ఇతరత్రా వ్యాపకాలపై దృష్టి మరల్చకుండా ఈ సంకీర్తనార్చనతో ఉపయోగం ఉండేలా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి భక్తితత్వంతో కూడిన అంశాలపై దృష్టి సారించారు. భక్తులకు ఉపయోగపడే విధంగా మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టేందుకు కృతనిశ్చయులవు తున్నారు. అనాదికాలం నుండి ఇప్పటికీ నడకదారి భక్తులు మెట్లమార్గంలో తిరుమలకు చేరుకునే సమయంలో "ఏడుకొండల వాడా...ఆపదమొక్కులవాడా... అనాథ రక్షకా... వడ్డీకాసుల వాడా గోవిందా... గోవింద"అంటూ నామస్మరణ చేసుకుంటూ సునాయాసంగా మెట్లెక్కుతున్నారు. రానున్న రోజుల్లో ఇంకా మరింతగా భక్తివాతావరణం కల్పించేందుకు నిత్యసంకీర్తనార్చన పేరుతో ప్రత్యేక వేదికలు ఏర్పాటు కానున్నాయి. ఈ శిబిరాల్లో అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, దాససాహిత్య ప్రాజెక్టు కళాకారులతో బాటు హిందూ ధర్మప్రచారపరిషత్‌కు చెందిన కళాకారులు కూడా రోజువారీగా ,విడతల వారీగా ఈ సంకీర్తనార్చన కార్యక్రమాల్లో భాగస్వాములు కానున్నారు. ఈ మంచి కార్యక్రమం భక్తుల్లో మరింత ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా చేయనుంది. మెట్లమార్గంలో మూడుచోట్ల నిత్యసంకీర్తనార్చన కార్యక్రమాలు చేపట్టే విషయంగా గత నెలలో జరిగిన టిటిడి పాలకమండలి సమావేశంలోనూ చర్చించి ఆమోదించారు. త్వరలోనే వేసవిసెలవులుకు ఇది కార్యరూపం దాల్చనుంది. అంతేగాక రోజువారీగా 20వేలమందివరకు భక్తులు కాలినడకన తిరుమలకు చేరుకుంటున్నారు. వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో ఈ సంఖ్య మరింతగా 30వేల వరకు కూడా ఉంటుంది. ఇంతమంది భక్తులు కాలినడకన దేవుని నామస్మరణ చేసుకుంటూ వస్తుండటం భక్తివిశ్వాసాలతో ముడిపడిన అంశం.

## శ్రీవాణికి పెరుగుతున్న డిమాండ్

### ప్రముఖులందరూ బ్రేక్ దర్శనాలకు సుముఖత

**తిరుమల, మార్చి 18 ప్రభాతవార్త ప్రతినిధి :** శ్రీవాణిట్రస్ట్ ద్వారా అమలవుతున్న విఐపి బ్రేక్ దర్శనాలకు ఎన్నికల కోడ్ పుణ్యమా అని డిమాండ్ పెరిగింది. ఇదివరకు డబ్బున్న ధనవంతులే శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా బ్రేక్ దర్శనం టిక్కెట్లు పొందేవారు. 10,500 రూపాయలు చెల్లిస్తున్న భక్తులు 10వేల రూపాయలు ట్రస్ట్‌కు విరాళంగా, 500 రూపాయలు టిక్కెట్ కొనుగోలుచేస్తున్నారు. ఇప్పుడు ఎన్నికల కోడ్ అమలుతో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖులు, ప్రోటోకాల్ లేని వ్యక్తులు తిరుమలకు చేరుకుని వారివారి ఆధార్‌కార్డుల ఆధారంగా శ్రీవాణి బ్రేక్ దర్శనాలు తీసుకుని విఐపి బ్రేక్ దర్శనం చేసుకునేందుకు సుముఖత చూపుతున్నారు. ఈ విధానం అమలైన తొలిరోజే వెయ్యికిపైగా టిక్కెట్లు కొనుగోలు చేశారు. రానున్న ఈ రోజుల్లో శ్రీవాణి టిక్కెట్లుపై ఆధారపడే ప్రముఖుల సంఖ్య పెరగనుంది. ప్రస్తుత పరిస్థితుల్లో శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనాలు అపరిమితంగా జారీ చేసేందుకు టిటిడి కసరత్తు చేసింది.



ఐఐటిలో పర్యావరణ పరిక్షణపై జరిగిన సెమినార్‌లో పాల్గొన్న వివిధ ఐఐటిల ప్రొపెసర్లు

# ఐఐటిలో సిమెంటీషియన్ మెటీరియల్స్‌పై హై ఎండ్ వర్క్‌షాప్

**శ్రీకాళహస్తి, మార్చి 18 ప్రభాతవార్త** తిరుపతి ఐఐటి సివిల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ సిమెంటీయస్ మెటీరియల్స్ క్యారెక్టరైజేషన్ మరియు లాబొరేటరీ టెస్టింగ్‌పై హై ఎండ్ వర్క్‌షాపుని విజయవంతంగా ప్రారంభించారు. యాకల్సిలరేట్ విజ్ఞాన పథకం కింద సైన్సు అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డు స్పానర్ చేసిన ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ ఈనెల 18 నుంచి 24వ తేదీ వరకు జరుగనుంది. ఈవర్క్‌షాపును ఐఐటి కాన్పూర్ నుంచి ప్రొపెసర్ సుధీర్‌మిశ్రా ఐఐటి తిరుపతి నుంచి ప్రొపెసర్ జైన్ మరియు ప్రొపెసర్ అనిల్‌కుమార్‌తో కలసి వర్క్‌షాపును ప్రారంభించారు. ప్రొపెసర్ సురేష్‌జైన్ డిపార్ట్‌మెంట్‌కు సంబందించిన అంతరదృష్టితో కూడిన పరిచయంతో ప్రారంభించారు. హజరైన వారికి సాదర స్వాగతం పలికారు. ప్రొపెసర్ అనిల్‌కుమార్ ఐఐటి తిరుపతి ఇన్‌స్టిట్యూట్ మరియు దాని ఉత్తమ విధానాలపై సమగ్రనివేదికను అనుసరించారు. కాన్పూర్ నుంచి విచ్చేసిన ఐఐటి ప్రొపెసర్ సుధీర్‌మిశ్రా పేస్ట్, మోర్టార్ మరియు కాంక్రీట్ సహా సిమెంటీయన్ సిస్టమ్‌లను పరిశీలించిన ఆయన మధ్యాహ్నం ప్రయోగశాల సెషలలకు అంకితం చేశారు. ఈవర్క్‌షాపులో ఐఐటిలు, ఎన్‌ఐటిలు మరియు ఇతర ప్రముఖ సంస్థల నుంచి 50మందికి పైగా పాల్గొనే వారు. డాక్టర ప్రసన్నకుమార్ బెహరా,డాక్టర్ రాహుల్ ఈ అనుభవాన్ని సమన్వయం చేస్తున్నారు.

# 'ప్రజాగళం' విజయంతో జగన్ వెన్నులో వణుకు

### - 'కూటమి' బిసి డిక్లరేషన్‌పై బిసిల్లో హర్షం
### - ప్రధాని సభలో భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిన బాధ్యత డిజిపికి లేదా?
### - మీడియా సమావేశంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



**అమరావతి, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** ఒకవైపు 'ప్రజాగళం' సభ విజయవంతం, మరోవైపు కూటమి బిసి డిక్లరేషన్‌పై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుండటంతో జగన్‌రెడ్డికి వెన్నులో వణుకు మొదలైందని టిడిపి సీనియర్‌నేత, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రజాగళం సభకు లక్షలాదిగా ప్రజలు తరలివచ్చారని ఆయన అన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మారని అన్నారు. సోమవారం ఆయన టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ప్రజాగళం సభతో అక్కడకు వచ్చిన ప్రజానీకంతో జాతీయ రహదారిపై సుమారు 20కి.మీపైగా వాహనాలు స్తంభించి పోయాయని అన్నారు. సభకు పది లక్షల మందికిపైగా ప్రజలు హాజరయ్యారన్నారు. ఇంత భారీగా జరుగుతున్న సభ విషయంలో పోలీసుల వైఖరి, పోలీసుల వైఫల్యం స్పష్టంగా కన్పించిందన్నారు. ప్రధాని సభకు అక్కడ భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిన బాధ్యత డిజిపిక లేదా? అని ప్రశ్నించారు.. ట్రాఫిక్‌ను నియంత్రించాల్సిన పోలీసులు, బారికేడ్లు పెట్టి ఆపేయటమేంటని నిలదీశారు. వాహనాలు కదలకుండా నిలువరించటం వెనుక జగన్‌రెడినడ హస్తం ఉందన్నారు.. మరోవైపు సౌండ్ సిస్టమ్ వద్ద రక్షణగా ఉండాల్సిన పోలీసులు ఏమైపోయారు అని అన్నారు.. చంద్రబాబు, పవన్, మాట్లాడినపుడు అడ్డంకులు సృష్టించారని అన్నారు.. చివరికి ప్రధాని మంత్రి మాట్లాడినపుడు కూడ మైక్ సమస్య సృష్టించటం జగన్ నీతిమాలినతనానికి నిదర్శనం అని అన్నారు.. ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలకు పాల్పడి సభను అడ్డుకోవాలని ప్రయత్నించినా,, వారి తరం కాదన్నారు. ఎస్పీజీ, జడ్‌ప్లస్, జడ్, జడ్‌వైప్లస్, వై క్లాస్ సెక్యూరిటీ కలిగిన ప్రముఖులు హాజరైన సభలో భద్రతా ఏర్పాట్లు ఇలాగేనా? చూసేది అని నిలదీశారు.
ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి, ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, అయినా ఇంకా కొంతమంది అధికారులు జగన్‌రెడ్డి అడుగులకు మడుగులొత్తుతున్నారని అన్నారు. టిడిపి జెండాలు, ఫ్లెక్సీలు తొలగించటంపై ఉన్న శ్రద్ధ, వైపిసి ఫ్లెక్సీలపై ఎందుకుచూపటం లేదని పేర్కొన్నారు. ఇళ్లపై అభిమానంతో ఏర్పాటు చేసుకున్న జెండాలను కూడ పీకటం అధికారుల అత్యుత్సాహానికి నిదర్శమని అన్నారు. జగన్‌రెడ్డి కోసం పనిచేస్తున్న అధికారులు పద్ధతి మార్చుకోవాలన్నారు. లేకుంటే తీవ్ర పరిణామాలుంటాయని చెప్పారు. టిడిపి,బిజెపి, జనసేన కూటమి తాజాగా బిసి డిక్లరేషన్‌నుప్రకటించిందని, అధికారంలోకి వస్తే ఏం చేస్తామో చెబుతూ డిక్లరేషన్ విడుదల చేశామని అన్నారు. అది చూసినప్పటి నుంచి జగన్‌రెడ్డికి నిద్ర లేకుండా పోయిందని కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. ఈ డిక్లరేషన్‌తో తమ బతుకులు మారతాయనే భరోసా బిసి వర్గాల్లో కల్గిందని, బిసిలకు మేలు చేసేది, చేయగలిగేది టిడిపి, జనసేన, బిజెపి మాత్రమేనని ప్రజలు తెలుసుకున్నారని అన్నారు. కోల్పోయిన రిజర్వేషన్లను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పునరుద్ధరించకుంటామని అన్నారు. అన్ని నామినేటెడన పదవుల్లో 34శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారు. ప్రతి సామాజిక వర్గానికి న్యాయం చేసి తీరుతామని చెప్పారు.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకు ప్రజలుసిద్ధమయ్యారని, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసుకుంటామని ప్రజలు నినదిస్తున్నారని రవీంద్ర పేర్కొన్నారు.

# 'భువనమ్మ వచ్చింది.. భరోసా ఇచ్చింది' వీడియోసాంగ్ సిడి ఆవిష్కరణ

### - పాల్గొన్న టిడిపి సీనియర్ నేతలు షరీఫ్, టిడి జనార్ధన్, ధూళిపాళ్ల



సోమవారం టిడిపి జాతీయ కార్యాలయంలో వీడియోసాంగ్‌సిడిని ఆవిష్కరిస్తు పార్టీ నేతలు ఎంఎ షరీఫ్, టిడి జనార్ధన్, ధూళిపాళ్ల, బిటినాయుడు, దారపనేని నరేంద్ర, నీలాయపాలెం తదితరులు

**అమరావతి, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేస్తున్న 'నిజం గెలవాలి' కార్యక్రమంపై పార్టీ నాయకులు దారపనేని నరేంద్ర, పెద్ది వంశీ ఆధ్వర్యంలో రూపొందించిన 'భువనమ్మ వచ్చింది- భరోసా తెచ్చింది' అనే పాట ను పార్టీకేంద్ర కార్యాలయంలో టిడిపి నేతలు ఆవిష్క రించారు. చంద్ర బాబు అరెస్టు సమయంలో పార్టీ కార్యకర్తలు మనస్థాపానికి గురై 206 మంది మృతి చెందారు.. వారి కుటుంబాలను నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి' పేరుతో పరామర్శించి వారిని ఆదుకుంటున్నారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ నాయకుల రూపొందిన పాటను పార్టీ సీనియర్ నేత ఎంఎ షరీఫ్, టిడి జనార్ధన్, దూళిపాళ్ల నరేంద్రకుమార్, బిటి నాయుడు, పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, నీలాయపాలెం విజయ్ కుమార్, మద్రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నాదెండ్ల బ్రహ్మం చౌదరి తదితరులు సంయుక్తంగా ఆవిష్కరించారు. కుటుంబ పెద్దలను కోల్పోయి దిక్కు తోచని స్థితిలో ఉన్న పార్టీ కార్య కర్తల కుటుంబాల్లో నిజం గెలవాలి.. కార్య క్రమాన్ని నిర్వహిస్తున్న భువనేశ్వరి భరోసా నిస్తూ ముందుకు సాగుతున్నారు. 'భువనమ్మ వచ్చింది.. భరోసా తెచ్చింది.. పాట ఆవిష్కరణ సందర్భంగా నాయకులు మాట్లాడారు. రాష్ట్రం వ్యాప్తంగా 206 మంది కార్యకర్తలు చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక గుండెపోటుతో మృతిచెందారని, ఇప్పటి వరకు నారా భువనేశ్వరి 33 రోజుల్లోన్ల 10 విడతలుగా, 20 పార్లమెంట్ నియోజక వర్గాలు, 66 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6,092 కి.మీ సుదీర్ఘప్రయాణం చేసి 149 మంది కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, వారికి ఆర్థికసాయం అందించారన్నారు. వారిలో మనో ధైర్యాన్ని నింపారని తెలిపారు. కార్యకర్తల కుటుంబాల్లో కొంతమందికి ఎన్టీఆర్ ట్రస్టులో చదువుకునేఅవకాశాన్ని కల్పించారనిపేర్కొన్నారు.

# అమ్మవారి ఉత్సవాలు విజయవంతం అయ్యేందుకు సహకరించండి

### - కొత్తపేట ఆర్డీఒ జీవివి సత్యనారాయణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 18, ప్రభాతవార్త :** ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల ఆరాధ్య దైవమైన ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారి ( నూకాలమ్మ) జాతర, తీర్థ మహోత్సవ ఉత్సవాలు విజయవంతం అయ్యేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కొత్తపేట ఆర్డీఓ జీవివి సత్యనారాయణ తెలిపారు. ఆలమూరు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన అధ్యక్షతన ఉత్సవాలపై పలు శాఖల అధికారులు, నాయకులు, భక్తులతో సమీక్ష సమావేశాన్ని అమ్మవారి ఉత్సవ కోఆర్డినేషన్ ఛైర్మన్, ఆర్డీఓ సత్యనారాయణ అధ్యక్షతన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ డి నాగ మల్లేశ్వరరావు, రామచంద్రపురం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బాలాజీ రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

# శాటిలైట్ ఫోన్లపై టాస్క్‌ఫోర్స్ అధికారులకు శిక్షణ



శిక్షణ ఇస్తున్న ఉన్నతాధికారులు

**తిరుపతి, మార్చి 18 ప్రభాతవార్త** టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కూంబింగ్ సమయంలో వినియోగించే శాటిలైట్ ఫోన్ల వినియోగంపై బిఎస్ఎన్ఎల్ అధికారులు సోమవారం టాస్క్‌ఫోర్స్ అధికారులకు శిక్షణ కల్పించారు. బిఎస్ఎన్ఎల్ ఎజిఎం లక్ష్మీనారాయణ శాటిలైట్ ఫోన్ల పనితీరు గురించి వివరించారు. ఎలాంటి ప్రాంతాల్లో శాటిలైట్ ఫోన్లు వినియోగించాలి, వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి విశదీకరించారు. ఈ సందర్భంగా గ్రూప్ డిస్కషన్ నిర్వహించారు. తర్వాత టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆపరేషనల్ బృందాలతో సమావేశమయ్యారు. శాటిలైట్ ఫోన్ల ద్వారా సమాచారం ఎవరికి ఎలా చేరవేయాలో వివరించారు. దీనిద్వారా అత్యవసర సమయాల్లో ఓ బృందం నుంచి మరో బృందం సహకారం తీసుకునే వీలుందన్నారు. ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకునేందుకు ఈ విధానం ఎంతో దోహదపడుతుందన్నారు.కార్యక్రమంలో డిఎస్పీ చెంచుబాబు, ఆర్ఐ సురేష్‌కుమార్‌రెడ్డి, ఆర్ఎస్ఐలు, ఆపరేషన్ టీమ్‌లు పాల్గొన్నారు.

వార్త

సజ్జనులు ఏది న్యాయమో చూస్తారు,
అల్పులు ఏది లాభమో అని ఆలోచిస్తారు.

-సిసి.కాల్టన్

# పేదల ఓటుకు పెద్దల పోటు

ఏ లాంటి అవకతవకలకు, అవినీతికి, అన్యాయాలకు పాల్పడకుండా సంఘంలో మంచివారుగా బతకాలని త్రికరణశుద్ధిగా భావిస్తున్నాపరిస్థితుల ప్రభావంతో కొందరిపై చెడ్డముద్రపడుతోంది. మరికొందరు ఎప్పుడెప్పుడు పరులను మోసంచేద్దామా? దగా చేసి అందలమెక్కుదామా? తదితర ఆలోచనలతో ఉన్నా చెడ్డపనులు చేసే అవకాశంరాక వారు మంచివారుగా మిగిలిపోతున్నారు. దేశవ్యాప్తంగా పార్లమెంటుకు ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా,సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు ఎన్నికల నోటిఫికేషన్ ఆదివారం కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. నోటిఫికేషన్‌రాకముందు నుంచే ఎన్నికలకు ఆయాపార్టీలు సమాయత్తం అవుతున్నాయి. కొన్ని పార్టీలు అభ్యర్థులను కూడా ప్రకటించాయి. ఆదివారం ఆంధ్రప్రదేశ్‌లోని చిలకలూరు పేట సమీపంలో భారీబహిరంగ సభలో పాల్గొని దేశప్రధాని ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. ఈసమావేశం ఏర్పాటుకు తెలుగుదేశం, జనసేనతోపాటు బిజెపి కార్యకర్తలు నాయకులు పెద్దఎత్తునే శ్రమచేశారు. ఈసారి ఎన్నికల నిబంధనలను ఏమేరకు పాటిస్తారు? ఎన్నికల కమిషన్ నిర్వహణలో ఏమాత్రం సమర్థవంతంగా వ్యవహరిస్తుందనే అంశాలపై ప్రజాస్వామ్యవాదుల్లో తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుంచే మద్యం, కానుకలు, డబ్బు, ఆయా ప్రదేశాలకు వ్యూహం ప్రకారం కొందరు అభ్యర్థులు, మరికొందరు పార్టీ నేతలు చేర్చుకున్నారని చెప్పొచ్చు. మరొకపక్క ఓటర్లు కూడా ఈ ఎన్నికల్లో ఏమి అడగాలా? ఏ పార్టీ నుంచి ఏమితీసుకోవాలనే దాంట్లోనే నిమగ్నమైపోయారు. ఎన్నికల సమయంలో తప్ప మనం అడిగిన పనులు నేతలు చేయరనే భావనతో గట్టిగా పట్టుబట్టి తమ కోరికలు తీర్చినవారికే ఓట్లు వేస్తామని గతంలో చెప్పేవారు. గుడి, గోపురాలు, కమ్యూనిటీహాళ్లు, మంచినీటి సమస్య యువజన సంఘాలు, క్రీడాసామాగ్రి,మొదలుకొని విహార యాత్రకు వెళ్లేందుకు బస్సుల ఏర్పాటుకు తదితర కోరికలు కోరేవారు. దీర్ఘకాలిక ప్రయోజనాలను వదిలి తాత్కాలికమైన ఆలోచనలతో తమ డిమాండ్లను నేతల ముందు పెట్టేవారు. ఇప్పుడు రోజులు మారిపోయాయి. కోరికలూ మారాయి. ఓటువేస్తే తమకు ఏపాటి లాభమనే ఆలోచన వైపు మొగ్గుచూపుతున్నారు. పలానాపార్టీ వారు మీరెంతిస్తారు? అంటూ నేరుగా అడిగే దురదృష్టపు పరిస్థితులు ఏర్పడ్డాయి. ఫలితంగా ఓటుకు రేటు కట్టి కొనుగోలు చేసే స్థాయికి ప్రజాస్వామ్యం దిగజారిపోయింది. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఖర్చు చేయాల్సిన డబ్బు కన్నా నలభై, యాభైరెట్లు ఎక్కువగా ఖర్చు పెట్టాల్సి వస్తుంది. అంతటి ఆర్థిక, అంగబలం ఉన్నవారే ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. పార్టీలు కూడా టిక్కెట్ కేటాయించే ముందు ఆ అర్హతనే పరిగణనలోకి తీసుకుంటున్నారు. ప్రజలకు ఏమేరకు సేవ చేయగలుగుతారన్న విషయం దాదాపు ఏపార్టీ పట్టించుకోవడం లేదు. ఫలితంగా ప్రజాసేవ చేయాలనే తపన ఉన్నవారు అంతోఇంతో నిజాయితీతో వ్యవహరించేవారు.వ్యయాన్ని భరించలేక ఎన్నికలకు దూరం అవుతున్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థ మనుగడకు ఇది ఏమాత్రం శ్రేయస్కరం కాదు. కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నవారికి తమ పెట్టుబడి తిరిగి రాబట్టుకోవాలని ఉండడం సహజం. అందుకే రాజకీయంలో అవినీతి ఒక భాగమైపోయింది. అవినీతి పెరగడానికి పరోక్షంగా ప్రజలే కారకులని విమర్శించేవారు లేకపోలేదు. 'పసరంగు దొంగదైనా పసరికాపరి తప్పు, రాజు దుష్టుడైనా ప్రజల తప్పు అన్నట్టుగానే నేరచరితులు, అవినీతిపరులు అందలమెక్కడంలో ప్రజల పాత్రఎంతో కీలకమని వాదించేవారు ఉన్నారు. కానీ వీటన్నింటిని మించి ఎన్నికలు చట్టబద్ధంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్టమైన ఎన్నికల కమిషన్ ఉంది. ఈ కమిషన్ ఏర్పడి ఇప్పటికీ డెబ్భైయేళ్లు దాటిపోయింది.1951నాటి ప్రజాప్రాతినిధ్యం చట్టంలో కొన్నిలొసుగులు,లోపాలు ఉన్నమాట వాస్తవమే. వాటిని సంస్కరించాల్సిన అవసరం కూడాఉంది.అందులో మరో వాదనకు తావులేదు. వీటిని అధ్యయనం చేసిన గోస్వామి కమిటీ నివేదిక,ఆ తర్వాత ఇంద్రజిత్‌గుప్తకమిటీ సిఫారసులు కానీ, లా కమిషన్ నివేదికలు పరిగణనలోకి తీసుకొని పూర్తిగా పకడ్బందీగా సంస్కరించి పటిష్టమైన చట్టాన్ని చేయాల్సిన అవసరం ఉంది. అయితే ఉన్న చట్టాలను ఏమేరకు అమలు చేశారన్నదే ప్రశ్న. పూర్తిగా సంస్కరణలు చేపట్టేవరకు ఎన్నికల్లో అవినీతి అక్రమాలు సమర్థవంతంగా అరికట్టలేమనే వాదనలో అంత పసలేదనిపిస్తోంది.1951లో ఏర్పడిన ఎన్నికల కమిషన్‌కుఎందరో అధికారులు వచ్చారు, వెళ్లారు. 1990 డిసెంబరులో సిఇసి పీఠాన్ని తిరువళ్కడ్డ నారాయణ అయ్యర్ శేషన్ అధిష్టించేవరకు ఈ కమిషన్‌కు ఇన్నిఅధికారాలు ఉంటాయనే విషయం చాలామందికి తెలియదు.శేషన్ హయాంలోనే ఎన్నికల కమిషన్ ఒకటుందని సామాన్యులకు తెలిసింది. ప్రజాప్రాతినిధ్యం రాజ్యాంగ 324వ అధికరణను ఆయన పూర్తిగా వినియోగించుకున్నారు.కోడ్‌ఉల్లంఘించిన చోట ఎన్నికలు వాయిదావేయడం, రద్దుచేయడం వంటి చర్యలకు ఆయన వెనుకాడలేదు. ఆయన ఉన్నంతకాలం ఎన్నికలు ఎంతోపకడ్బందీగా నిర్వహించేందుకు తపనపడ్డారు.ఇదే అధికారులు ఆనాడు ఎన్నికల నిర్వహణలో ఎంత సమర్థవంతంగా వ్యవహరించారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఏదిఏమైనా ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు రాజకీయాలకు అతీతంగా త్రికరణశుద్ధిగా అన్ని పార్టీలనేతలు నడుం కడితే తప్ప సామాన్యులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోలేరు.

శారీరక సామర్థ్యం ద్వారా మనకు బలం రాదు. అణచిపెట్టలేనంతటి ఆత్మబలం ద్వారానే అది లభిస్తుంది.



మహాత్మాగాంధీ

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.



వివేకానందుడు

## ప్రజావాక్కు



### కనీస గిట్టుబాటు ధర అవసరం

ఆహారాన్ని ఉత్పత్తిచేసే వారికి సురక్షితమైన జీవనోపాధిని నిర్ధారించడానికి, అందరికీ సరసమైన ధరలకు ఆహారం తగినంతగా లభ్యమయ్యేలా రైతులకు కనీస గిట్టుబాటు ధరఅవసరం. దీనికి కార్మికవర్గం, ప్రజల నుండి బేషరతు లభిస్తుంది.రైతుల నిరసనలవలన వ్యవసాయ ఉత్పత్తులకు హామీ ఇవ్వబడిన కనీస మద్దతు ధరల కోసం వారి దీర్ఘకాల డిమాండ్‌పై ప్రజల దృష్టిని కేంద్రీకరించింది. 2022జనవరిలో రైతుసంఘాలు ఢిల్లీ సరిహద్దుల్లో తమ యేడాదిపాటు చేస్తున్న ఆందోళనను నిలిపివేసినప్పుడు, ఈ డిమాండ్‌ను నెరవేరుస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.అయితే రెండేళ్లుగా ఈ డిమాండ్‌ను నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### ట్రోలింగ్ నిరోధించాలి

ఇటీవలకాలంలో సామాజిక మాధ్యమాలలో చేసే పోస్టింగులపై చేసే ట్రోలింగ్ హద్దు మీరిపోయింది. ముఖ్యంగా బాలికలు,మహిళలపట్ల జరిగేట్రోలింగ్ తీవ్రత కుటుంబంలో గొడవలు, హత్యలు, ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి చేరింది. సాంకేతికత రోజుకు పెరుగుతుంది. ఈ సాంకేతికతను ఉపయోగించుకొని ఎదుటివ్యక్తితో ఆడుకోవడం, మానసికంగా హింసించడం పరిపాటిగా మారింది. కులం, మతం, లింగ, వర్గ, వివక్ష ఆధారంగా ఈ ట్రోలింగ్ జరుగుతోంది. మన అభిప్రాయాన్ని వ్యక్తపరచడంలో తప్పులేదు. కానీ మాట విరుపులతో, వికృత పదజాలంతో ఎదుటివారిని గాయపెట్టేలా ఉండకూడదు. ప్రస్తుతానికి ట్రోలింగును అరికట్టే చట్టాలుఏవీ లేనందువల్ల భావ వ్యక్తీకరణ చేసేటప్పుడు ఎవరికి వారు జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### యునెస్కో గుర్తింపునకు కృషి చేయాలి

శాతవాహనుల కాలం నాటి రాజధాని అయిన కోటి లింగాలలాంటి ప్రాంతాలను అభివృద్ధిచేసి వాటికి యునెస్కో గుర్తింపువచ్చేవిధంగా చేస్తేవాటిని పర్యాటకంగా అభివృద్ధి చేయవచ్చు.కాకతీయుల జలసంకల్పం ప్రకటించిన గంగాధర శాసనం, గణపతిదేవుడు వేయించిన గణపేశ్వర శాసనాలను,పద్మాక్షి దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేసి యునెస్కో గుర్తింపు వచ్చే విధంగా చేయాలి.

-భారత అవినాష్, జనగామ

### మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నారు. మారుమూల గిరిజన గ్రామాలకు దశాబ్దాలుగా రహదారుల సౌకర్యాలు కలగానే మిగిలిపోతున్నాయి. ఇప్పటికీ గిరిజనులు ప్రమాదకరమైన వాగులు, వంకలు దాటి వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వైద్యసేవలు కొరకు గర్భిణీ స్త్రీలు నేటికీ డోలు మోతలు తప్పడం లేదు. ఆదివాసీ మహిళలనురక్తహీనత సమస్య వెంటాడుతోంది. అంతేకాకుండా ఆదివాసీ మహిళలకు ప్రసవమంటే పునర్జన్మగా మారింది. సకాలంలో వైద్యం అందకపోవడంతో మాతాశిశుమరణాల రేటు పెరుగుతూ వస్తుంది. ఆదివాసీలు ఆచార, సంప్రదాయాలకు కట్టుబడి మూఢవిశ్వాసాలతో జీవనం సాగిస్తున్నారు. అలాగే తరతరాలుగా వెంటాడుతున్న రక్తహీనత సమస్యతోపాటు పౌష్టికాహార లోపంతో ఆదివాసీలు బక్కచిక్కిపోయి బలహీనపడుతున్నారు.ఇప్పటికైనా కేంద్రరాష్ట్రప్రభుత్వాలు పట్టించుకొని వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రహదారి ప్రమాదాలను అరికట్టాలి

రహదారులపై ప్రమాదాలు జరిగి ప్రతీరోజు పదుల సంఖ్యలో మృత్యువాత పడుతున్నారు.అన్నిరహదారులు గుంతలమయం కావడం, మద్యపానం ఏరులైపారడం, నిద్రమత్తులో విపరీతమైన వేగంతో చోదకులు నడపడం వెరసి అభంశుభం తెలియని అమాయకులు అకారణంగా బలైపోతున్నారు. రహదారులపై మార్కింగ్, అక్కడక్కడా స్పీడు బ్రేకర్‌లు వేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప శాశ్వతపరిష్కారం చూపడంలేదు. రహదారి భద్రతా కమిటీ తరచూ సమావేశాలు నిర్వహించడం, బ్లాక్ స్పాట్‌లలో ప్రమాద హెచ్చరికల బోర్డులు, సూచికలు ఏర్పాటు చేసి రహదారి ప్రమాదాలను అరికట్టి అమాయకులు బలికాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### పరీక్షలు అంటే భయపడాల్సిన అవసరం లేదు

పదవతరగతి పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదు. నిర్ణీత సమయంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. ధైర్యంగా ప్రశాంతమైన వాతా వరణంలో పరీక్షలు రాయాలి. పరీక్షకేంద్రాల దగ్గర 144సెక్షన్ అమలులో ఉంటుంది. సంబంధిత అధికారులు పరీక్ష హాల్‌లో లైటింగ్, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రాజకీయ చక్ర'బంధం'లో ఐఎఎస్‌లా?

**ప్రతియేటా ఐఎఎస్‌లపై అవినీతికేసులు పెరిగిపోతూనే ఉన్నాయి. 2015-16లో 380 కేసులు ఉండగా, 2016-17లో 484,2017-18లో 623, 2018-19లో 643, 2019-20లో 753 కేసులు నమోదయ్యాయి. ఇవి ఇంకా ప్రతి యేటా పెరుగుతూనే ఉన్నాయి.ఇవన్నీ విచారణకు కేంద్రం అనుమతించిన కేసులే ఇంకా అనుమతి కోసం వేచి ఉన్న కేసులు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. చేనుకు కంచె వలె ఉండాల్సిన ఐఎఎస్ ఎందుకు మేతకు అలవాటుపడుతున్నారు?రాజకీయ వ్యవస్థ పై నమ్మకం సడలినా కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలను జనం నమ్ముకుని ఉన్నారు. అందుచేత, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు, రాజకీయ సేవకులుగా కాకుండా ప్రజలకు రాజ్యాంగానికి విధేయులుగా పని చేయాలి.**



మన్నారం నాగరాజు

దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఐఎఎస్‌ల పరిస్థితి, తాజా పరిణామాలు నిశితంగా గమనిస్తుంటేబ్యూరోక్రాట్లా? లేదా రాజకీయ బంట్రోతులా అన్న అనుమానం కలుగుతుంది. ఏ దేశంలో ఇలాంటి పరిస్థితి ఉండేదేమో.ఇక ఒకరో ఇద్దరో రిటైర్డ్ అయిన ఐఎఎస్ ఆఫీసర్లు పార్టీలు పెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు టీవీలలో ప్రవచనాలు ఇస్తూ ప్రజల నెత్తిలో టోపీ పెట్టారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఐఎఎస్‌అంటే కొంతమంది జీ హుజూర్ బ్యాచే అన్నట్టు తయారైంది. అవినీతిపరులైన నాయకులకు ఎదురు తిరిగే ధైర్యంలేదు. తిరిగితే సదరు అధికారికి పోస్టింగ్ ఉండదు. ప్రాతినిధ్యం లేని శాఖలకు మారుస్తూ సతాయిస్తుంటారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్ణయాలలో తప్పులున్నాయని ఎత్తిచూపితే ఐఎఎస్ ఆకునూరి మురళి పరిస్థితి ప్రజలందరికీ ప్రసార మాధ్యమంలో ఆయన ఇంటర్వ్యూల ద్వారా తెలిసిందే. వి.కె.సింగ్ సీనియర్ అధికారి ఐపిఎస్ గతతెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. నిజాయితీతో కూడుకున్న అధికారులను గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం మహిళ ఐఎఎస్, ఐపిఎస్ అని చూడకుండా కొంతమంది తెలంగాణ ఐపిఎస్, ఐఎఎస్ ఆఫీసర్లను ప్రాతినిధ్యం లేని శాఖలకు పదవులలో ఉంచి అవినీతి రాజకీయ నాయకులు మహా ఆనందం పొందారు. అందుకే కొంతమంది ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు రాజకీయనాయకుడు అనుగుణంగా ప్రవర్తిస్తున్నారు.ఇంకా చెప్పాలంటే యథారాజా తథా ప్రజా అన్నట్టుంది. కొంతమంది ఐఎఎస్ ఐపిఎస్ ఆఫీసర్లు ప్రజలను కలవడానికి ఇష్టపడరు. గతంలో కొంతమంది ఆఫీసర్లు సాయంత్రం మూడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల దాకా కలిసేవారు కానీ నేటి ఐఎఎస్ ఆఫీసర్లు ప్రజలకు ఇచ్చేటైమ్ బంగారం అయిపోయింది. దీనిపై జరగాల్సిన చర్చ మేధోవర్గాల్లో జరగడం లేదు. అసలు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్) అనగా భారత ప్రభుత్వ ప్రీమియర్ పరిపాలనా పౌర సేవ అన్నది అందరికీ తెలిసిందే. ఐఎఎస్ అధికారులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలు,పబ్లిక్ రంగ సంస్థలలో పట్టున్న, వ్యూహాత్మక స్థానాల్లో ఉంటారు. ఈఅధికారులు ప్రభుత్వ విధానాలను అమలుపరిచి పర్యవేక్షిస్తారు. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ సమాజంలో పేరుప్రఖ్యాతులున్న గొప్ప సేవగా గుర్తింపు పొందింది. ప్రపంచవ్యాప్తంగానే పేరు ప్రఖ్యాతులు కలిగిన సర్వీసు అని పలువురు కీర్తిస్తుంటారు.ఈసేవ ద్వారా ప్రభుత్వాల ప్రధాన విధాన నిర్ణయాలను ప్రభావితం చేయగలుగుతారు. ఆ నిర్ణయాలను పక్కాగా అమలు పరచగలుగుతారు.ఈ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌జిల్లా, రాష్ట్రం, దేశం, మూడు స్థాయిల్లోనూ పనిచేయగలిగిన ఏకైక సర్వీసు ఇదే.ఇండియన్ అడ్మిస్ట్రేటివ్ సర్వీస్‌కు ఎంపికైనవారుమొదట అసిస్టెంట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపడతారు. ఆ తర్వాత పదోన్నతుల ద్వారా వరుసగా పై హోదాలకు చేరుకొని చీఫ్ సెక్రటరీ దాకా అవకాశం ఉంటుంది. కానీ నేడు ఏ స్థాయికి చేరుకున్నా వారి వైఖరిమాత్రం ప్రజల విశ్వాసాన్ని చూరగొనే విధంగా ఉండటం లేదు. భారతదేశంలో జిల్లా పరిపాలన బ్రిటిష్ రాజ్ వారసత్వమే.జిల్లా కలెక్టర్లు ఇండియన్ సివిల్ సర్వీస్ సభ్యులు, జిల్లాలోసాధారణ పరిపాలన పర్యవేక్షిస్తారు. బ్రిటిష్ ఇండియా మాజీ గవర్నర్ జనరల్ వారెన్ హాస్టింగ్స్ 1772లో జిల్లా కలెక్టర్ కార్యాలయాలను పరిచయం చేశారు. సర్ జార్జ్ కాంప్‌బెల్, 1871-1874 నుండి బెంగాల్ లెఫ్టినెంట్ గవర్నర్ ఇతనుఉద్దేశించబడింది. ఇకపై జిల్లా పెద్దగా అనేక శాఖల సేవకులు, అన్ని వ్యవహారాలకు తన సేవలందిస్తాడు. కానీ నిజానికి ప్రతి జిల్లాలో అన్ని విభాగాలపై సాధారణ నియంత్రణ అధికారం గతంలో ఉండేది.అయితే స్వతంత్ర్యం తర్వాత దేశ అభివృద్ధికి సివిల్ సర్వెంట్లు ఉపయోగపడ్డారు.నేడు సాధించిన ప్రగతిలోఎంతోమంది ఐఎఎస్‌ల కృషి ఎంతగానో ఉంది. కొత్తరాష్ట్రం ఆవిర్భావం అయిన తర్వాత ఐఎఎస్‌ల పాత్ర గణనీయమైంది. తెలంగాణ పునర్నిర్మాణంలో యువ కలెక్టర్లు ఎక్కువగా పని చేయాల్సి ఉంటుంది.కానీవారంతా స్వామిసేవ, స్వాకార్యాలలో మునిగి తేలుతున్నారు. గత కెసిఆర్ పరిపాలనా విభజనలో భాగంగా 33జిల్లాలను ఏర్పాటు చేయడంలోప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు అందే స్థితి వచ్చింది. ఈ దిశలో భాగంగా జిల్లాపాలనా రథసారథులుగా ఉన్నవారిలో ఎక్కువ మంది కలెక్టర్లు యువకులుగాఉన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా పలుశాఖలు ముందెన్నడూ సాధించని ఫలితాలు సాధించాల్సి ఉన్నా ఆచరణ శూన్యం రాజ్యమేలుతుంది. ప్రభుత్వం తీసుకున్న లక్ష్యాలను, ఆలోచనలను ఆచరణలో కార్యసాధకులుగా ఉండాలి.కానీ సిఎం,మంత్రులు,ఎమ్మెల్యేల కోసం పనిచేస్తూ ఆ పదవులకే ఇబ్బందికరస్థితి తెస్తున్నారు. అవినీతిలో విపరీతంగా కూరుకుపోతున్నారు. అహంకారాన్ని అలంకారంగా మార్చుకుంటున్నారు. ప్రభుత్వ పనులుయుద్ధ ప్రాతిపదికపై చేసేందుకు కొత్త కలెక్టర్లు కార్యక్షేత్రంలోదూసుకుపోవాల్సి ఉన్నా అహంకారపు మాటలు మాట్లాడుతున్నారు. రైతులను వరి వేయవద్దని గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గత (మాజీ)సిద్దిపేట కలెక్టర్ మాట్లాడిన తీరు యావత్ దేశం అంతాచూసింది. కలెక్టర్లకు అంతటి అహంకారం ఎక్కడి నుంచివచ్చింది.మారుమూల గ్రామీణ ప్రాంతాలలో సౌకర్యాల కల్పనలోగిరిజన గూడెలదాకా వైద్య సౌకర్యాలు అందించడంలో చూపించని శ్రద్ధ రైతులపై ఒంటికాలిపై లేవడం దేనికిసంకేతం.అధికారపు అంధకారం అనుకోవాలా? అహంకారం అని భావించాలా? గతంలో కలెక్టర్లు నేరుగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో మమేకమై పనిచేసేవారు. కానీ నేడు ప్రజలనే బానిసలుగా చూసే స్థాయికి వారు ఎదిగిపోయారు. ఎస్‌ఆర్ శంకరన్, నాదెండ్ల యుగేందర్, పిఎస్ కృష్ణన్, కాకి మాధవరావు, మోహన్ కందా వంటి ఇంకా ఎందరో ఐఎఎస్ వృత్తికే వన్నె తెచ్చారు. కలెక్టర్ పని చేస్తే అది కిందిస్థాయిలో సిబ్బందికి ఎంతో ప్రోత్సాహాన్ని ప్రేరణను కలిగిస్తుంది. కొత్తగూడెం జిల్లా అంటే సగం ప్రాంతం గిరిజనులు ఆదివాసీలతో నిండిన ప్రదేశం. వైద్యాన్నిగిరిజన గూడాల దగ్గరకు తీసుకుపోవాలన్న దానిపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఆ దిశగానే వైద్యరంగాన్ని సంపూర్ణంగా ప్రక్షాళన చేస్తూ మూడంచెల వైద్యవ్యవస్థను పూర్తిగా సంస్కరించాలి. ప్రధానంగా పల్లెలకు మారుమూలలకు వైద్యం అందించాలి. అందుకు బస్తీ దవఖానాల మాదిరిగా పల్లె దవఖానాలు నెలకొల్పే దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలి. రాష్ట్రవ్యాప్తంగా తల్లులకు అందించే పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. వారి జిల్లాలో అందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. దాంతోపాటు ఇతర శాఖ పనితీరును పర్యవేక్షించేందుకు తానే కార్యక్షేత్రంలోకి పోయి జనంలోకి చొచ్చుకుపోవాలి. గతంలో కలెక్టర్‌గా వివిధ జిల్లాల్లో చేసిన వారు కొంత మంది ఏకంగా ముఖ్యమంత్రి కాళ్లు మొక్కారు. సిఎం కూతురు కుర్చీపై కూర్చుంటే జిహుజూర్ అన్నట్టుగా కింద కూర్చున్న తీరు రాష్ట్రమంతా గమనించింది. కష్టపడి చదువుకుని కలెక్టర్లుగా మారి నేడు భాగస్వామిక భావజాలం ఉన్న వారిపై మొకారిల్లడంపై రాష్ట్ర ఐఎఎస్‌లే ఆత్మవలోకనం చేసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. ఇండియన్ ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ప్రపంచంలోనే అతిపెద్ద పార్లమెంటరీ ప్రజాస్వామ్య దేశమైన భారత్లో వెన్నెముక వంటి కార్యనిర్వాహక వ్యవస్థకు మూలాధారం. ఇంత గొప్ప పేరెన్నికగన్న వ్యవస్థ కూడా నేడు తుప్పుపట్టింది. భిన్నత్వంలో ఏకత్వం సూత్రం ఆధారంగా మూడో ప్రపంచ దేశాలతోపోలిస్తేఎంతో సుభిక్షం. సుసంపన్నం, సుఖశాంతులతో భారత్ విలసిల్లడానికి ఈ వ్యవస్థ పటిష్టంగా ఉండడమే. భిన్న రంగాలు,భిన్న జాతులు,భిన్న సంస్కృతుల నుంచి వడపోతకు గురై ఎంతో పోటీని ఎదుర్కొని ఐఎఎస్‌ల్లో ఉత్తీర్ణులైన యువత చేతుల్లో దేశ పాలనావ్యవస్థ భద్రంగా ఉండబట్టే సామాన్యుడు ఇప్పటికీ మనగలుగుతున్నాడు. కాని ఎంతకొంత యంత్రమైనా కొన్నాళ్లకు మకిలిపడుతుందన్నట్లు ఈ వ్యవస్థలోనూలోపాలు పొటమరించాయి.వాటికి రాజకీయులు,అక్రమార్కులు అండదండలను అందించారు,అందిస్తూనే ఉన్నారు. గతనాలుగైదు దశాబ్దాల క్రితం కేవలం మకిలిగా బయటకు పొక్కిన అవినీతి నేడు యధేచ్ఛగా పబ్లిక్‌గా పారుతుంది. 70వ దశకం నుంచే ఇది మొదలైంది. 1967 బ్యాచ్ ఐఎఎస్ ఆద్యులుగా మారారు. గణాంకాలు పరిశీలిస్తే ప్రతియేటా ఐఎఎస్‌లపై అవినీతికేసులు పెరిగిపోతూనే ఉన్నాయి. 2015-16లో 380 కేసులు ఉండగా, 2016-17లో 484,2017-18లో 623, 2018-19లో 643, 2019-20లో 753 కేసులు నమోదయ్యాయి. ఇవి ఇంకా ప్రతి యేటా పెరుగుతూనే ఉన్నాయి.ఇవన్నీ విచారణకు కేంద్రం అనుమతించిన కేసులే ఇంకా అనుమతి కోసం వేచి ఉన్న కేసులు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఇక తెలంగాణ రాష్ట్ర విషయానికి వస్తే తాజాగా హెచ్‌ఎండిఎ మాజీ సంచాలకుడు శివబాలకృష్ణ అక్రమాల కేసులో మరో ఐఎఎస్ అరవిందుకుమార్ పేరు తెరపైకి వచ్చింది.విచారణ నిమిత్తం ఆయనకు నోటీసులకు కూడా ఎసిబి జారీ చేసింది.చేనుకు కంచె వలె ఉండాల్సిన ఐఎఎస్ ఎందుకు మేతకు అలవాటుపడుతున్నారు?రాజకీయ వ్యవస్థ పై నమ్మకం సడలినా కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలను జనం నమ్ముకుని ఉన్నారు. అందుచేత, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు, రాజకీయ సేవకులుగా కాకుండా ప్రజలకు రాజ్యాంగానికి విధేయులుగా పని చేయాలి. ●

# ఆర్థిక వ్యవస్థపై ఆహార దుర్వినియోగ ప్రభావం

జోస్యుల వేణుగోపాల్

అభివృద్ధి చెందిన దేశాల్లోనే కాకుండా ఆహారానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చే సాంప్రదాయపు భారతంలో కూడా ఆహారం వృధా చేయడం అత్యంత శోచనీయం. ఒకప్పుడు సాంప్రదాయపు పొదుపు పద్ధతుల్లో వివాహం,లేదా ఇతర వేడుకల్లో లెక్క ప్రకారం పదార్థాలు వృధా కాకుండా సరిపడా మాత్రమే వంట చేయించేవారు. కానీ నేడు ఎటువంటి ఫంక్షన్లలోనైనా ఎదుటివారికంటే గొప్పగా మెనూ ఉండాలనే ఆరాటంతో క్యాటరింగ్‌ల పేరుతో వివిధరకాలస్వీట్స్, పరిచయం లేని పదిరకాలపైన కూరలు వడ్డించడంతో తిన్నంత తిని వదిలేసిన ఆహారం ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజు టన్నుల కొద్దీఅంటే సుమారు వండిన దానిలో మూడవ వంతు ఆహారం వీధిపాలవుతోంది. ప్రతిరోజు లక్షలాది మంది ఆకలితో అలమటించే ఈ ప్రపంచంలో ముఖ్యంగా గృహాల్లో నుంచి 60శాతం చెత్తబుట్టల్లోకి చేరుతున్న వృధా అనేది మనుషుల మధ్య ఆర్థిక అంతరాలను పెంచుతూ దేశాల ఆర్థిక మూలాలను దెబ్బతీస్తోంది. దీన్ని గురించి ప్రభుత్వాలు, విజ్ఞులు కూడా తీవ్రంగా ఆలోచించాలి. వృధాను అరికట్టే విధానం మన జీవితంలో భాగమై నేటి యువతకు మార్గదర్శనం కావాలి. ప్రతిఇంట్లోనూ,లేదా ఫంక్షన్‌లోనూ సరిపడా ఆహారం చేయడానికే ప్రాధాన్యమివ్వాలి. ఒకవేళ ఆహారం మిగిలిపోతే అనాధాశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు అందించి వారి ఆకలితీర్చే ప్రయత్నం చేయాలి. 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అన్న పెద్దల మాటలు నేడు అన్నం లాగే రుచించడం లేదు. మామూలు వంటల స్థానంలో కాంట్రాక్టు క్యాటరింగ్‌లు, ఫుడ్ సప్లయి సౌకర్యాలు పెరిగాక విస్తరిలోని ఆహారంలో సగం వినియోగం మరోసగం వృధా అవుతుంది. భోజన హోటళ్లలోను, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలోనూ ఎంతో ఖరీదుపెట్టి కొన్నఆహారం కూడా వృధా చేస్తున్నారు. కడుపు నిండిన వారి కన్నంబు పెట్టిన పారవైచు దాని ఫలితమేమి? ఫంక్షన్ హాలు బయట పారవేసిన విస్తర్లలో మిగిలిన ఆహారం కోసం కుక్కలతో పోట్లాడి మరీ ఆకలి



తీర్చుకునే అభాగ్యజీవులెందరో! ఇక నచ్చిన దైవాలకు, మెచ్చిన నాయకులకు గజమాల సత్కారాలు, పూలాభిషేకాలు, పాలాభిషేకాలు, వీధివీధిన ఫ్లెక్సీలు పేరిట ఎన్నో ఆర్థిక వనరులు నీళ్లప్రాయంగా ఖర్చుచేస్తున్నారు. విహార యాత్రలకు, వినోద కార్యక్రమాలకు, విందుభోజనాలకు, విచ్చలవిడి సౌకర్యాలకు ఒక ప్రణాళిక లేకుండా అప్పులు చేసి మరీ ఆడంబరంగా ఖర్చు చేస్తున్నారు. వన్ ప్లస్ వన్ ఆఫర్లకు ఆశపడి అవసరానికి మించి ఖరీదు చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందిలేనివారు, ఫంక్షన్‌లలో వేలు, లక్షలు ఖర్చుపెడుతూ ఏర్పాటు చేస్తున్న భోజనంతోపాటు,టిఫిన్స్, ఫ్రూట్స్, ఐస్‌క్రీమ్స్,కూల్‌డ్రింక్స్ రకరకాల పాన్‌లు, వినియోగం కంటే ఎక్కువ దుర్వినియోగం అవుతున్నా లెక్క చేయడంలేదు. మానవుని ప్రాథమిక అవసరాలన్నింటిలోనికి ముఖ్యమైనది ఆహారం. అది మనం పెట్టలేకపోయినా, పెట్టే వాళ్లను చూపించలేకపోయినా,కనీసం బతుకుకు ఆధారమైన ఆహార వ్యర్థాన్ని అరికట్టేందుకు పొదుపుపాటించే ప్రయత్నమన్నా చేయాలి. ప్రకృతి ప్రసాదించిన గాలి, నీరును కూడా వృధా చేసుకుని ప్రాణవాయువుల కోసం యంత్రాల మీద ఆధారపడుతున్నట్లే ఇంటివంటలను, మితమైన ఆరోగ్యకర భోజనాలను విస్మరించి వృధాచేస్తే అంతకుమించిన ఆర్థిక వనరుల్ని ఆస్పత్రులకు ఖర్చుచేయాల్సి ఉంటుంది. గంజినీళ్ల కోసం గంపెడాశతో ఎదురుచూసే పేదలు మదిలో మెదిలిన రోజు వృధా అరికట్టబడుతుంది. ఇక వండిన ఆహారం ఇలా ఉంటే దేశవ్యాప్తంగా పండిన ఆహార ధాన్యాలు గిట్టుబాటు ధరలు లేక నిల్వలకు శీతలగిడ్డంగులు సరిపోక పురుగుపట్టి పారబోస్తున్నది లోగుట్టు వ్యవహారం. పది మంది ఉన్న ఉమ్మడి సంసారాల్లో కూడా ఇంట్లో వంటలు మానేసి ఫాస్ట్‌ఫుడ్స్ కోసం వేలాదిగా డబ్బు ఖర్చు చేయడం ఆర్థిక వ్యవస్థ దెబ్బతినడానికి, అనారోగ్య సమస్యలు పెరగడానికి ముఖ్య కారణం. ఒక ప్రభుత్వాల,పెద్దల పర్యటనల కోసం, ఇతర ప్రభుత్వ ఖర్చుల కోసం, ఎంతో డబ్బు వృధా అవుతోంది. ప్రకృతి వనరుల దగ్గర నుండి ప్రాణం నిలబెట్టే ఆహారం దాకా అన్ని విషయాల్లో పొదుపు పాటిస్తేనే వ్యక్తిగత, దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టమవుతుంది. ●

# మాతృభాష పట్ల తగ్గుతున్న మక్కువ

ఒబ్బిని సన్యాసిరావు

కొందరు ఆవేశపరులు ఆంగ్లాన్ని దుమ్మెత్తిపోస్తూనే వారి బిడ్డలను మాత్రం ఇంగ్లీషు మీడియంలోనే చదివిస్తున్నారు. ఇక్కడ ఆ ఆవేశపరులు ఎవరంటే అడుగంటిపోతున్న తెలుగుభాషా సంస్కృతులకి ఆవేదన చెంది, వాటి పరిరక్షణకు పాటుపడేవారిపై ఈ ఆరోపణలు. ఇంచుమించు గత కొన్ని సంవత్సరాలుగా ఎక్కడో ఓ దగ్గర ప్రతి రోజూ వింటూనే ఉన్నాం. దీనికి ప్రధాన కారణం ఇక్కడ అమలు చేయబడుతున్న ఆంగ్లాక్షరమ్ 'కె' అక్షర ఆకారపు ఆర్థిక రాక్షసి. శిఖరాలు, లోయలుగా ప్రజలు విభజింపబడి, ముఖం చూసి బొట్టుపెడుతున్న చందాన, పాలనా విధానాలు అనుసరించడం వలన పైవిధమైన కలహాలు రేగుతున్నాయి. సమాజంలో ఈ కయ్యాల కల్లంలో నిలబడి కొందరు, బీదరికం పోవాలంటే ఆంగ్ల మాధ్యమమే శరణ్యం అన్నట్టుగా వితండవాదంతో వాదిస్తూ వత్తాసు పలుకుతున్నారు. అయితే గణాంకాలు మాత్రం ఆ వాదనను తోసిపుచ్చుతూ, నిరుద్యోగం పెచ్చు మీరుతుందని వక్కానిస్తున్నాయి. ఇంకా ఈ వాదాలు సార్వజనీనమైన సత్యాలను, మాతృభాషల్లో ప్రాథమిక విద్యని గరపడం శాస్త్రీయం. బహువిధాల మేలు కూడా. ఒప్పుకోవడానికి ససేమిరా ముందుకురావడం లేదు. ఇప్పటి సత్యానంతర కాలంలో జనం కేవలం రాజకీయుల ఆర్భాటాల, కోరికల, స్వీయ స్వార్థాలను నెరవేర్చుకోవడంలో పనిముట్లు అన్న కాలంలో పైవిధమైన వాదనలు, జగడాలు వెరసి జాతి అస్తిత్వ నిర్వీర్యాలు సాధారణమవుతున్నాయి. సమకాలీనంగా మళ్లీ ప్రపంచమంతా దేశీయ ప్రయోజనాల రక్షణ విధానాలు సంతరించుకుంటున్నాయి. డి-గ్లోబలైజేషన్ ఊపందుకుంది. మాతృభాషలు తల్లి వేళ్ల కవితా వృక్షాలకి, అవి శరీర నరాలై మల్లెపూల పొదలా మనిషిని పుష్పింపచేస్తాయి. పుట్టింటి మధురిమలని సరిగమల్లా పలికిస్తాయి. సెలయేటి తేట నీటిని దోసిళ్లతో తాగినట్లు తల్లి భాషని సుఉలువుగా పలకొచ్చు. అదే పరభాషలైతే గొట్టపు బావుల్లో నుంచి నీటిని తోడుకున్నట్లు ప్రయాస పడాల్సి వస్తుంది. కవితా దినోత్సవాలు వస్తున్నాయి, పోతున్నాయి. కానీ తల్లి వేళ్ల అయిన భాషలు అడుగంటిపోతుంటే ఇంకెక్కడి కవిత్వం.



ఇంకెక్కడి కవితా దినోత్సవాలు. ఇంకెక్కడి స్వీయా నుభూతులు, సుందరానుభూతులు. ఇంకెక్కడి మైత్రీ తంతులు, తెలుగు నేల మీద భాషావేళ్లు నరికేస్తున్నారు. ఈ వేళ్ల సజీవంగా ఉంచడానికి ప్రయత్నాలు నూతిలో గొంతుల్లా ఉన్నాయి. ఆంగ్ల భాషా సమర్థవాద రాజకీయ నినాదాలు ఈ తెలుగు నేల మీద ఎలా ఉన్నా ఊరట చెందే విషయం ఏమిటంటే అటు కన్నడ నేల మీద ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మూలంగా, కన్నడ భాషని నామఫలకాల మీద తప్పనిసరిగా రాయాలన్న నిబంధన నూటికి తొంబై శాతం అమలు అవుతున్నది. అలాగే జార్ఖండ్ ప్రభుత్వం తాజాగా గిరిజన భాషలతో పాటు మాతృభాషల్లో ప్రాథమిక విద్యని బోధించడానికి నడుం కట్టింది. పాత్రికేయ వృత్తుల్లో కూడా ప్రాంతీయ భాషా పాత్రికేయులు నిశ్శబ్దనిర్మాతలుగా కొనియాడబడుతున్నారు. సత్యాన్వేషణలో, వాస్తవ కథనాలు అందించడంలో, వారెంతో ఆధారభూతులవుతున్నారు. కేంద్రవిద్యాలయాల్లో కూడా ప్రాథమిక తరగతులకి ఆయా మాతృభాషల్లో పుస్తకాలు రూపొందించబడుతున్నాయి. విద్యాహక్కులాగే, విద్యనేర్చుకునే, నేర్పించే హక్కు కూడా అవసరమని ఈ మధ్య అభిప్రాయం వెలిబుచ్చుతున్నారు. ఉపాధ్యాయుడు, విద్యార్థి పరస్పరం విద్య నేర్చుకోవడంలో సమంగా పాలుపంచుకొనప్పుడు పెత్తందారీ భాష అన్నస్థానాలుండవు. అన్ని భాషలు సమాన స్థాయిని అందుకుంటాయి. గాంధీ గారు సంపద అంతా ఒకే చోట పోగుబడడంకూడా హింస కిందికి వస్తుందన్నారు. అలాగే వికేంద్రీకరణ లేకపోవడం గాని, బహుభాషా సమాజంలో ఆయా భాషలకి తగు ప్రాధాన్యత ఇవ్వకపోవడం గానిహింస కిందే పరిగణించవచ్చు. మళ్లీ కవిత్వం దగ్గరికివస్తే జీవితమే కవిత్వం. మనం జీవిస్తున్న సమాజమే కవితా సందర్భనం. మన భాషా సంస్కృతుల అస్తిత్వమే మన కవితా ధార. కవిత్వం జ్ఞాన తపస్సుకి మూలం. మాతృభాష ప్రకృతికి దగ్గరి చుట్టం. ప్రకృతి ఎలా ప్రేరణని అందిస్తూ, స్ఫూర్తిదాయాకమవుతుందో తల్లిభాషలుకూడా అదే కోవలో మనిషిని ప్రజ్ఞాప్రతిభల దారిలో నిలబెడతాయి. ఓ ద్వంద్వ వైఖరి అవలంబించబడుతుంది మన రాజకీయాల్లో. దేశంలోని అన్నీ రంగాల్లోనూ విదేశీ వ్యాపారాలకు తలుపులు బార్లా తెరవడమైంది. తాజాగా కార్పొరేట్ స్కూల్స్ కూడా టేక్ ఓవర్ చేయబడుతున్నాయి. విదేశీ వర్గాలచే చట్టాలు చేయడమే గాని అమలు చేయడంలో శ్రద్ధ కానరాదు. ఎన్నికలు, సీట్లు, కొట్లాటలు, కేసులు, కోర్టులు ఇటువంటి సంప్రదాయమే రాజకీయాల్లో ఎక్కువగా చోటు చేసుకుంటుంది. భాషా, కళా, సంస్కృతి సంప్రదాయాలకి నామమాత్రంగా సమయం కేటాయిస్తారు. ●

# అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్న 'బొల్లా' : జీవి ధ్వజం

## ధైర్యముంటే బహిరంగ చర్చకు రావాలి

వినుకొండ,మార్చి18,ప్రభాతవార్త: రాష్ట్రంలో సాగిన జగన్‌రెడ్డి అవినీతి, అరాచక పాలనను వ్యతిరేకిస్తూ ప్రజాగళంతో ప్రజలు సందేశం ఇవ్వడం జరిగిందని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. సోమవారం జీ.వీ నివాస గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిలకలూరిపేట వద్ద జరిగిన ప్రజాగళం పెద్ద ఎత్తున విజయవంతం అయిందన్నారు. ప్రజలు భారీగా తరలివచ్చి రాష్ట్రంలో జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడతామని సందేశం ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను జగన్ నెరవేర్చడంలో పూర్తి వైఫల్యం చెందారని విమర్శించారు. మద్యపాన నిషేధం, యువత ఉద్యోగాలు, రాజధాని అమరావతి,



పోలవరం ఇలా ప్రతి విషయంలో ప్రజలను దగా చేశారని అన్నారు. జగన్ విధానాల వల్ల రాష్ట్రం తీవ్రమైన అప్పుల ఊబిలోకి వెళ్ళిందని చెప్పారు. రానున్నది టిడిపి,జనసేన,బిజెపి కూటమి ప్రభుత్వమన్నారు. ఎన్నికల కోడ్ నేపధ్యంలో అధికారులు పారదర్శకంగా పని చేయాలన్నారు. వినుకొండలో అబద్ధాలు ఆడుతున్న ఎమ్మెల్యే బొల్లా అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ 100 పడకల ఆసుపత్రి, మున్సిపల్ మైనార్టీ కాలేజీ, రింగు రోడ్డు, రెండు పూటలా నీరు ఇలా జరిగిన పనులను చేసినట్లు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. అభూత కల్పనతో అబద్ధాలు చెప్పడం బొల్లా మానుకోవాలన్నారు. ధైర్యముంటే బహిరంగ చర్చకు రావాలన్నారు. అధికారులు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. సమావేశంలో నాయకులు పఠాన్ ఆయూబ్‌ఖాన్, షమీం, రోడ్డా వీరాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా 10పరీక్షలు ప్రారంభం

కొల్లిపర,మార్చి 18 ప్రభాతవార్త: 10 తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండలంలో 10 వ తరగతి పరీక్షకు 3 కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అత్తోట,కొల్లిపర,వల్లభాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరీక్షలు వ్రాసేందుకు కేంద్రాలు ఏర్పాటు చేయటంతో విద్యార్థులు పరీక్షా కేంద్రానికి అరగంట ముందుగా చేరుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద బస్సులు,ఆటోలు,స్కూటర్లు వంటి వాహనాలతో కోలాహలంగా



మారింది. 10 వ తరగతి చదివే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పరీక్షా కేంద్రాలకు వచ్చి తన పిల్లలకు జాగ్రత్తలు చెప్పి వెళ్ళారు. టెన్షన్ పడవద్దు నాన్నా..ఆలోచించి పరీక్షలు వ్రాస్తే మంచి మార్కులు సంపాదించవచ్చు...అని కొందరు చెబుతుంటే..అరే చిన్నా..పై చదువులకు తొలిమెట్టు 10 తరగతి



అది గుర్తుంచుకుని పరీక్షలు బాగా రాస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఇంకొందరు తల్లిదండ్రులు చెప్పారు. ఇంతలో పరీక్ష సమయానికి టైం ఆసన్నమవటంతో విద్యార్థులందరు తనకు ఏ గదిలో నెంబరు వేసారోనని బోర్డులో చూసుకున్నారు. మండలంలోని వల్లభాపురం హైస్కూల్ నుండి 79 మందికి గాను 73 మంది,కొల్లిపర హైస్కూల్ నుండి 250 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 248 మంది విద్యార్థులు హాజరయ్యారు. అత్తోటలో 113 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా వారిలో 109 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఆయా సెంటర్ల వద్ద ఎస్ఐ రవీంద్రరెడ్డి ముందు జాగ్రత చర్యగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు.

## కనుల పండువగా స్వామి వారి రథోత్సవం

కొల్లిపర,మార్చి 18 ప్రభాతవార్త: మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీనారాయణస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా సోమవారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పరాశరం జగన్నాథాచార్యులు ప్రత్యేక పూజలు చేసారు. ఉదయం 7 గంటలకు స్వామి వార్లకు విష్వక్సేన, పుణ్యాహవాచన వంటి కార్యక్రమాలు కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం స్వామి వారిని చంద్రప్రభ వాహనంపై గ్రామంలో ఊరేగింపు నిర్వహించటంతో భక్తులు హారతులు



ఇచ్చి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. రాత్రి 7 గంటలకు పూర్ణాహుతి,ధ్వజారోహణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమాలు చూసేందుకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తరువాత భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయటం జరిగింది. భజన సమాజం వారు ఆలయంలో రాత్రి పొద్దుపోయే వరకు భజనలు చేసారు. ఆలయం విద్యుత్‌దీపాలతో దగదగ మెరిసింది. కార్యక్రమంలో అర్చకులు పరాశరం రామాచార్యులు, పోగుల రామలింగేశ్వశర్మ, చిలుకూరు వెంకటేశ్వరశర్మ, కలువకొల్లు వీరభద్రయ్య, భక్తులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త



## టెన్త్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

గుంటూరు విద్య, మార్చి 18,ప్రభాతవార్త : స్థానిక కెఎస్ఆర్‌టి మున్సిపల్ హైస్కూల్లోని పరీక్షా కేంద్రంలో జరిగిన 10వ తరగతి ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్షను సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు. పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టిస్ జరగకుండా చూడాలని డిఈఓ శైలజను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉదయం జరిగిన 10వ తరగతి ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్షలకు



29,126 మంది విద్యార్థులు హాజరుకావలసి ఉండగా, 27,868మంది (95.68 శాతం) హాజరయ్యారు. 1,258మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లాలో మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

## ఎలక్ట్రానిక్స్‌లో జాతీయ సదస్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 18,ప్రభాతవార్త : వర్సిటీలోని ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెన్షన్ విభాగంలో "బయోమెడికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్"అనే అంశంపై జాతీయ సదస్సు సోమవారం జరిగింది. ప్రారంభోత్సవానికి విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ బయోమెడికల్ ఇన్‌స్ట్రుమెన్స్‌లో వివిధ రకాలైన సెన్సార్లు మన దైనందిన జీవితాల్లో ఎలా వినియోగించబడతాయో వివరించారు. విశిష్ట అతిధిగా విచ్చేసిన ఎడ్యుకేషన్ ఎడిషనల్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.సుందరాచారి, ఈఎమ్‌జి,ఈఈజి,



ఇన్‌స్ట్రుమెంట్స్ నరాల సంబంధిత వ్యాధులను గుర్తించు విధానం వివరించారు. గౌరవాతిధిగా పాల్గొన్న మంగళగిరి ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ కిషోర్ శేషమ్ ఎలక్ట్రానిక్ మైక్రోస్కోప్ యొక్క పనితీరు, ఉపయోగాలు వివరించారు. సదస్సు డైరెక్టర్ ఆచార్య సంధ్యాకోల్ వివిధ రకాలైన బయోమెడికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ బయోమెడికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యొక్క ఆవశ్యకతను తెలిపారు. మరో అతిధి విశ్వవిద్యాలయ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య గంగాధరరావు బయోమెడికల్ సెన్సార్స్ నిత్యం మన జీవితంలో ఎలా ఉపయోగపడతాయో వివరించారు. సదస్సులో ఆచార్య ఆర్.వి.ఎస్.ఎన్.రవికుమార్, ఆచార్య వి.రవికుమార్, ఆచార్య ఎమ్.రామిరెడ్డి, ఆచార్య సిహెచ్ లింగరాజు, బి.నాగరాజు, డాక్టర్ డి.షర్మిల పాల్గొన్నారు.

## జాతీయ సెమినార్ బ్రోచర్ ఆవిష్కరణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 18,ప్రభాతవార్త : వర్సిటీలోని డాక్టర్ వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 21,22తేదీల్లో ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్ అనే అంశంపై రెండురోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు



సదస్సు డైరెక్టర్ పి.నిహారిక తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సదస్సు బ్రోచర్‌ను ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్‌మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య, విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ వరలక్ష్మి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేతకు ప్రధాని అభినందన



గుంటూరు విద్య, మార్చి 18 ,ప్రభాతవార్త : చిలకలూరిపేట బొప్పూడి నందు బిజెపి-టిడిపి-జనసేన సంయుక్తంగా నిర్వహించిన ఎన్‌డిఏ ప్రజాగళం బహిరంగ సభలో దేశ పునర్వైభవం కోసం అహర్నిశలు కృషిచేస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉన్న మహానుభావులు, విశ్వనాయకుడు ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ని సభావేదిక వద్ద కలవడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని బిజెపి రాష్ట్ర మీడియా కో-కన్వీనర్ వెలగలేటి గంగాధర్ అన్నారు. గంగాధర్ పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించిన ప్రధాని మోడి ప్రత్యేకంగా అభినందించారు.

## యార్డుకు 1లక్షా 35వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు,మార్చి 18, ప్రభాత వార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 1,35,164 బస్తాల మిర్చి సోమవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 1,28,403 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. ఇంకా 84, 046 బస్తాల మిర్చి నిల్వఉంది .కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 19,500వరకు, ఐదవ నంబర్ రకం రూ.9,500నుంచి 17,000 వరకు, 273 నంబర్ రకం రూ.12,500 నుంచి రూ.15,000 వరకు, 341 నంబర్ రకం రూ.9,000 నుంచి 18,500 వరకు, తేజ రకం రూ.9,000నుంచి రూ.21,000వరకు, బాడిగ రూ.9,000 నుంచి 18,000వరకు, తాలురకం రూ.5,000 నుంచి రూ.12,500 వరకు ధరపలికింది.

## హంగ్రీఫర్ గోల్డ్ నూతన క్యాంపైన్

విజయవాడ, మార్చి 18, ప్రభాతవార్త : భారతదేశంలో ఒక దిశగా కొనసాగుతున్న క్రికెట్‌కు మించి క్రీడల పట్ల ఆశక్తిని పెంచే దిశలో ప్రముఖ బిస్కెట్ కంపెనీ బ్రిటానియా కొత్త క్యాంపైన్‌ను ప్రారంభించింది. జెఎస్‌డబ్ల్యు స్పోర్ట్స్ భాగస్వామ్యంతో తమ తాజా హంగ్రీఫర్ గోల్డ్ క్యాంపైన్‌లో భారతదేశ ఆరుగురు ప్రముఖ అథ్లెట్లు దేశవ్యాప్తంగా విభిన్న క్రీడలు, జెండర్లు, రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## కనులపండువగా ఆది లక్ష్మీనారాయణుల కళ్యాణం

గుంటూరు కల్చరల్, మార్చి 18,ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేటలోని అష్టలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి 29వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం నిత్యపూజలు, ఆదిలక్ష్మీనారాయణుల కళ్యాణం ఆలయ ప్రధానార్చకులు మర్రిపాటి ప్రసాద్, వారి బృందం ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ, మాంగల్యధారణ అనేక పుష్పాలతో అభిషేకం, తలంబ్రాలు వంటి కార్యక్రమాలతో కనుల పండువగా జరిగింది. విశేషంగా పాల్గొన్న దంపతులు భక్తులు, మహా



హారతి, మంత్రపుష్పం అనంతరం తీర్థప్రసాదాలను అందుకున్నారు. సాయంత్రం కుంకుమ పూజలు విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రిపాటి మాట్లాడుతూ ప్రతిరోజు కళ్యాణాల్లో భాగంగా ధాన్యలక్ష్మీ నారాయణుల కళ్యాణం జరుగుతుందన్నారు. భక్తులకు, దంపతులకు అన్నప్రసాద వితరణ జరిగింది. కళ్యాణాలతో పాటు ప్రతిరోజు సాయంత్రం సువాసినులచే కుంకుమపూజలు జరుగుతాయని భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ప్రత్యేక ఉపన్యాసానికి ప్రశంసాపత్రం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 18,ప్రభాతవార్త : దళిత మహాకవి కుసుమ ధర్మన్న 125వ జయంతి సందర్భంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ జాతీయ సదస్సును నిర్వహించింది. ఈ సదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని కుసుమ ధర్మన్న కళాపీఠం ఈనెల 16న నిర్వహించిన ఈ సదస్సులో కీలకోపాన్యసంలో రెక్టార్ వరప్రసాద్ మూర్తి మాట్లాడుతూ తొలి దళిత కవి, వ్యాసకర్తగా, వక్తగా జయభేరి పత్రిక సంపాదకులుగా ప్రత్యేకత సాధించిన కుసుమ ధర్మన్న వృత్తిరీత్యా ఆయుర్వేద వైద్యుడని కొనియాడారు. సాహితీ కోవిధుడుగా గణతికెక్కిన కుసుమ ధర్మన్న



ఆంగ్ల-ఆంధ్ర పండితుడు "మాకొద్దీ నల్లదొరతనం"గేయరచయితగా ప్రసిద్ధి గాంచారని పేర్కొన్నారు. కుసుమ ధర్మన్న కావ్యాలు, కవిత్వాలు నేటి సమాజానికి ఆదర్శప్రాయంగా ఉంటాయన్నారు. దళిత సాహిత్య అభ్యున్నతికి ధర్మన్న తనవంతు కృషిచేశారని కొనియాడారు. ఈ సందర్భంగా సోమవారం ఏఎన్‌యు ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ రెక్టార్ వరప్రసాద్ మూర్తిని అభినందించి సన్మానించారు. సాహిత్యరంగంలో రెక్టార్ అందేవేసిన చేయిగా పేర్కొన్నారు. తెలుగు, సంస్కృతి విభాగాల్లో ప్రత్యేకతను వరప్రసాద్ మూర్తి చాటుకున్నారని కొనియాడారు. ఈ సందర్భంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య, సిడిసి డీన్ ఆచార్య కె.మధుబాబు, దూరవిద్య కేంద్రం డైరెక్టర్, నూటా అధ్యక్షుడు డాక్టర్ బట్టు నాగరాజు, బాలికల వసతి గృహాల చీఫ్ వార్డెన్ ఆచార్య వి.వెంకటరత్నమ్మ, డాక్టర్ అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.

## 'బహుజనుల సమస్యల పరిష్కారమే ధ్యేయం'

గుంటూరు విద్య, మార్చి 18,ప్రభాతవార్త : బహుజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ప్రభుద్ద రిపబ్లికన్ పార్టీ ప్రధాన లక్ష్యమని, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు తెలిపారు. సోమవారం గుంటూరునగరంలోని ప్రభుద్ద రిపబ్లికన్ పార్టీ కార్యాలయంలో పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్న కేశవులు పాల్గొని ప్రసంగిస్తూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల కోసం జిల్లాలోని అభ్యర్థుల ఎంపిక పార్టీ బలోపేతం మరియు దళిత బహుజన సమస్యల పరిష్కారం వంటి అంశాలపై



జిల్లా స్థాయి నాయకులకు సూచనలు, సలహాలు అందించారని తెలిపారు. గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా పార్టీ నుంచి జల్దీ అనిల్‌కుమార్‌ను పోటికీ నిలబెడుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. 10సంవత్సరాల నుండి సేవారంగంలో, దళిత బహుజన ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటూ దళితుల పట్ల నిలబడి దళితులకు ఏ సమస్య వచ్చినా తానున్నానని అనేక సంఘటనల్లో నిరూపించి దళితుల పక్షపాతిగా దళిత సమాజంలో తనకంటూ మంచిపేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని దళితులు అభివృద్ధి అభ్యున్నతికి కృషిచేస్తున్న జల్దీ అనిల్‌కుమార్ అభ్యర్థిత్వాన్ని కార్యకర్తలు అందరూ బలపరచాలని కోరారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ బి-ఫామ్‌ను అందజేశారు. జల్దీ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ ఫ్రంట్ నుండి యువతకు ప్రాధాన్యం ఇస్తూ నాపై పార్టీ హైకమాండ్ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, దీనికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు జె.డి.లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు జి.ఎస్.ఆర్.కె.ఆర్.విజయ్‌కుమార్ (ఐఏఎస్ రిటైర్డ్), తెలుగు ప్రజాపార్టీ అధ్యక్షులు కె.ఎస్,భాగ్యారావు అవకాశం కల్పించినందుకు జల్దీ అనిల్‌కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుద్ద రిపబ్లిక్ పార్టీ బాపట్ల ఎంపి అభ్యర్థి పైనం జాన్‌బాబు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు లింగంగుంట శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై అవగాహన సదస్సు

గుంటూరు విద్య,మార్చి 18,ప్రభాతవార్త : స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో భారత్‌వికాస్ పరిషత్ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన, ప్రత్యామ్నాయ చికిత్సా సదస్సును సంస్థ ప్రెసిడెంట్ టి. ఎన్. రాజశేఖర్ తెలియజేశారు. సమావేశానికి ముఖ్యవక్తగా హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ ఆచార్య శశికాంత్‌శర్మ లెక్చరర్, బెస్ట్ చిరోఫాస్టర్ పాల్గొని సుజికో థెరపీ (సౌత్ కొరియా) గురించి వివరించారు. కార్యక్రమానికి 200మందికి పైగా నగరవాసులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ సెక్రటరీ అంకిత్‌కుమార్ జైన్ సలేచ, ఫైనాన్స్ సెక్రటరీ చిన్నం చలమయ్య, కన్వీనర్ పి.శేఖర్ మరియు జాతీయ కార్యవర్గ సభ్యులు మల్లికార్జునరావు, కె.వి.బ్రహ్మం ,నగరంలోని యోగ నిపుణులు పాల్గొన్నారు.

## ఫిడ్జి ద్రోణాచార్య-2 ప్రతిభా పరీక్ష

విజయవాడ, మార్చి 18, ప్రభాతవార్త: భారతదేశంలో పోటీ పరీక్షల స్వరూపాన్ని మార్చే దిశగా గణనీయమైన పురోగతితో దేశంలోని ప్రముఖ కోచింగ్ ఇనిస్టిట్యూట్ అయిన ఫిడ్జి ద్రోణాచార్య-2 స్కాలర్‌షిప్ పరీక్షను ఏప్రియల్-7న 6 నుండి 12 తరగతి విద్యార్థులకు నిర్వహించనున్నామని పాల్గొనడానికి 6,7,8 తరగతులకు ఒక ఫీజు మరియు పై తరగతులకు ఒక ఫీజు చొప్పున నమోదు చేసుకోడానికి ఏప్రియల్ 5 చివరి తేదీగా నిర్ణయించారు.

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE (MACT) AT PEDDAPALLY
M.V.O.P. No. 73 of 2022
Between :
Kankanla Pochaiah... ....Petitioners
AND
Sriramula Srinivas & Others... Respondents
To,
R-2, Mallikarjun Rao, S/o. Baba, Occ: Owner of Car Bearing No. AP-07-BP-6336, R/o. H.No. 12-96, Rustumbada Village, Machilipatnam Mandal, Krishna District.
WHEREAS the above named petitioner has filed the above M.V.O.P. for grant of compensation, the notices sent to you through court and Reg. Post are returned as unserved.
Hence take notice that the above case is posted on 12-04-2024, 10-30 a.m, for your appearance and counter, if any? You are hereby directed to appear in person or through pleader, on the afore said date and time. In case of making any default the matter will be heard and decided in your absence.
//By order of the Court//
Sd/- N. Parameshwar
Cell: 9849474775
Counsel for the Petitioner, Karimnagar

## 'ప్రజాగళం' విజయం వైసిపి ప్రభుత్వ పతనానికి నాంది : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మార్చి18, ప్రభాతవార్త: తెలుగుదేశం, జనసేన, బిజెపి 3 పార్టీల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా బొప్పూడి వద్ద నిర్వహించిన ప్రజాగళం సభకు రాష్ట్రం నలుమూలల నుంచి 10లక్షలకు పైగా ప్రజలు హాజరై చరిత్ర సృష్టించారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. దక్షణభారతదేశంలోనే ఇప్పటివరకు జరిగిన సభలలో ఇదే అతిపెద్ద సభ అని పలువురు నేతలు తనతో వ్యాఖ్యానించడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ప్రధానమంత్రి మోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సభను ఆద్యంతం అద్భుతంగా నిర్వహించారని వారు తెలియచేయడం తనకు ఎంతో తృప్తినిచ్చిందని అన్నారు. హెలికాప్టర్‌లో సభా ప్రాంగణానికి చేరుకునే సమయానికి ఏరియల్ సర్వేలో సభా నిర్వహణ ప్రదేశం చుట్టు కిలోమీటర్ల దూరంలో ప్రజలే కనిపించారని ప్రధాని చంద్రబాబుతో చెప్పటం జరిగిందని ప్రత్తిపాటి ఈ సందర్భంగా వివరించారు. ఇంతటి గొప్పసభను నిర్వహించడానికి భూములు ఇచ్చిన రైతులకు ముందుగా ప్రత్తిపాటి ధన్యవాదాలు తెలిపారు. సభావేదిక, పార్కింగ్ తదితర అవసరాలకు 300 ఎకరాల భూములు అందించడంతో రైతులు అందిం చిన సహకారం ఎప్పటకి మరువలేనిదని ప్రత్తిపాటి తెలియచేశారు. కొంతమంది రైతులు పంటలు వేసి ఉన్న పొలాలను సైతం సభ నిర్వహణకు తమ పొలాలను స్వచ్ఛందంగా ఇవ్వడం కారణంగానే ఈ విజయం సాధ్యమైందని ప్రత్తిపాటి తెలిపారు. బొప్పూడి రైతులు, మరియు చుట్టుప్రక్కల గ్రామాల రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా సభ విజయవంతానికి తొలినుంచి సహయసహకారాలు అందిస్తున్న మీడియా వారికి కూడా ప్రత్తిపాటి ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలియచేశారు. 2014 గుంటూరులో ఎన్‌డిఏ కూటమి ఆధ్వర్యంలో జరిగిన తొలిసభలో ఆ నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడిగా తాను సభను పర్యవేక్షించానని, మరలా 10 సంవత్సరాల తరువాత నా పర్యవేక్షణలోనే ఎన్‌డిఏ మిత్రపక్షాల ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రజాగళం సభ ఇట్లా జరగటం నా అదృష్టమని ప్రధానమంత్రి మోడీగారితో తెలియచేశానని, నాటి సెంటిమెంట్ మరలా పునరావృతం అవుతుందని, 3వసారి అధికారంలోకి వచ్చి మీరు ప్రధానిగా హ్యాట్రిక్ సాధించబోతున్నారని వారికి తెలియచేయడం జరిగిందని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలియచేశారు. బొప్పూడి శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి ఆశీస్సులు కూడా తోడవటంతో ఈ చారిత్రాత్మక సభ నభూతో నభవిష్యత్ అన్నచందంగా విజయవంతం అయినదని అన్నారు. ఈ సభ విజయవంతానికి కృషిచేసిన టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలకు, నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలను ప్రత్తిపాటి తెలిపారు.




### రాజకుమారికి ఘననివాళి



చిలకలూరిపేట, మార్చి18, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ నాయకుడు, పట్టణంలోని కందిమళ్ల హస్పటల్స్ అధినేత డాక్టర్ కందిమళ్ల వాసు తండ్రి కందిమళ్ల హనుమంతురావు సతీమణి కందిమళ్ల రాజకుమారి మృతిచెందారు. కాగా సోమవారం వారి స్వగ్రామమైన మురికిపూడి వెళ్లి రాజకుమారి భౌతికకాయాన్ని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడుప్రత్తిపాటి సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కందిమళ్ల హనుమంతురావును, డాక్టర్ కందిమళ్ల వాసుదేవ్‌ను, వారి కుటుంబసభ్యులను ప్రత్తిపాటి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, టిడిపి నాయకుడు ఈవూరి బ్రహ్మానందం, షేక్ కరిముల్లా, నాగబైరు ఆంజనేయులు, డాక్టర్ జక్కంపూడి సీతారామారావు తదితరులు రాజకుమారి భౌతికకాయానికి నివాళులు అర్పించారు.

### ' సుబ్బారావు మృతి టిడిపికి తీరనిలోటు'



చిలకలూరిపేట, మార్చి18, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం నియోజకవర్గ సీనియర్ నాయకులు అబ్బరాజు సుబ్బారావు ఆకస్మిక మృతిపట్ల మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. టిడిపి నిర్వహించే అన్ని బహిరంగసభలలో తన అద్భుత వాక్పటిమతో ఆకట్టుకునే విధంగా ప్రసంగించే సుబ్బారావు మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని ప్రత్తిపాటి తెలిపారు. సోమవారం పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి సుబ్బారావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సుబ్బారావు కుటుంబానికి లక్షరూపాయిలు ఆర్థిక సహాయాన్ని ప్రత్తిపాటి ప్రకటించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. భవిష్యత్‌లో కూడా సుబ్బారావు కుటంబానికి టిడిపి పార్టీ అండగా ఉంటుందని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలియచేశారు.

### కందిమళ్ల రాజకుమారికి 'మర్రి' నివాళి



చిలకలూరిపేట, మార్చి18, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు కందిమళ్ల వాసుదేవ్ మాతృమూర్తి కందిమళ్ల రాజకుమారి మృతిచెందారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు వారి స్వగ్రామమైన మురికిపూడి వెళ్లి రాజకుమారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాసుదేవ్‌ను వారి తండ్రి కందిమళ్ల హనుమంతురావును రాజశేఖర్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తో పాటు వైసిపి నాయకులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, సోమేపల్లి వాసులు రాజకుమారికి నివాళులు అర్పించారు.

### ప్రజల మద్ధతుతో ప్రజాగళం సభ విజయవంతం: బాలాజీ



చిలకలూరిపేట, మార్చి18, ప్రభాతవార్త: ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలంతా పడిన ఆవేదనలు, వారి ఆవేశాన్ని ప్రజాగళం సభ ద్వారా ప్రజలు వినిపించారని, సభ పూర్తిస్థాయిలో విజయవంతం అయిందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలలనుండి టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు లక్షలాదిగా తరలివచ్చి ప్రజాగళం సభను విజయవంతం చేశారని తెలిపారు. ప్రజలు ఆకాంక్షలు నెరవేరటానికి, వారి కష్టాలు తొలగిపోవడానికి ఉమ్మడి కూటమి అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందన్న విషయాన్ని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారన్నారు. ఈ సభలో లక్షలాదిగా పాల్గొని కూటమి పొత్తుకు సంపూర్ణమద్దతు ప్రకటించారని బాలాజీ తెలిపారు. ప్రధాని మోడీ, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చేసిన దిశా నిర్దేశం రానున్న రోజులలో రాష్ట్ర ప్రగతి, అభివృద్ధి సాధనే ధ్యేయంగా వైసిపి విముక్త రాష్ట్రాన్ని సాధించితీరుతామన్న సందేశాన్ని పంపాయని వివరించారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు పూర్గిగా వైఫల్యం చెందారని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలివస్తుంటే పోలీసులు అనేక అడ్డంకులు సృష్టించారని ఆయన మండిపడ్డారు.

### 'ప్రజాసమస్యలపై కౌన్సిల్‌లో టిడిపి కౌన్సిలర్ల పోరాటానికి నేటికి మూడేళ్లు'

చిలకలూరిపేట, మార్చి18, ప్రభాతవార్త: ప్రజాసమస్యలపై మున్సిపల్ కౌన్సిల్‌లో తెలుగుదేశం పార్టీ తరుపున గెలిచి చేస్తున్న పోరాటం సోమవారానికి 3 సంవత్సరాల కాలం పూర్తియింది. ఈ సందర్భంగా మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటిని వారి నివాసంలో కలుసుకొని టిడిపి



కౌన్సిలర్లు సత్కరించారు. చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిల్‌లో గంగా శ్రీనివాసరావు టిడిపి కౌన్సిల్ నాయకుడిగా ఎంతో భాద్యతగా వ్యవహరిస్తూ, అధికారపార్టీ బెదిరింపులను సైతం లెక్కచేయకుండా ప్రజాసమస్యలపై తమ పార్టీ కౌన్సిలర్లతో కలసి సంయుక్తంగా పోరాటం చేశారు. ఈ సందర్భంగా తమకు టిడిపి తరుపున కౌన్సిలర్‌గా నిలబడటానికి అవకాశం ఇచ్చి, గెలిచిన తరువాత గత 3 సంవత్సరాలనుంచి అన్నివిధాలుగా అండదండలుగా ఉంటూ, వెన్నుతట్టి ముందుకు నడిపిస్తున్న ప్రత్తిపాటిని వారు కలసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, కొత్తకుమారి, జంగా సుజాత, రాయని హరిత, పాములపాటి శివకుమారి, కంచర్ల కరుణ, కూనల ప్రమీల, కనమర్లపూడి లక్ష్మీతిరుమలలు ఉన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



### ప్రజాగళం సభ విజయవంతం చేసినవారికి ధన్యవాదాలు : టిడిపి



నరసరావుపేట, మార్చి 18 ప్రభాతవార్త : బొప్పూడి ప్రజాగళం సభను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాగళం సభ శివరాత్రి జాతను తలపించిందన్నారు. టిడిపి, జనసేన, బిజెపి లక్ష్యం వైకాపాను గద్దె దించడమేనన్నారు. ప్రభుత్వ పాలనలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. కేంద్రం జిల్లాలో ఐదు వేల గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. ప్రజాగళం సభకు వాహనాలు ఇచ్చిన ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు డాక్టర్ అరవింద్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు.

### బొల్లు రాజేశ్వరి - కృష్ణారావు ఛారిటబుల్ ట్రస్ట్ చేయూత

నరసరావుపేట, మార్చి 18 ప్రభాతవార్త : బొల్లు రాజేశ్వరి - కృష్ణారావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ధూళిపాళ్ళ గ్రామానికి చెందిన కానుగుల పూజిత మెడిసిన్ చదువుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉండటంతో సహాయం కోసం వారు ఎదురు చూస్తున్నారు. రూ.25 వేలను స్కాలర్‌షిప్ కింద పూజితకు ట్రస్ట్ నిర్వాహకులు అందజేశారు. ట్రస్ట్ ఫౌండర్ బొల్లు వెంకట కృష్ణారావు, సభ్యులు బొల్లు వెంకటేశ్వర్లు, మార్లపాటి రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్‌లో సేవా కార్యక్రమం



నరసరావుపేట, మార్చి 18 ప్రభాతవార్త : పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఆశ్రమంలో సేవ కార్యక్రమంనిర్వహించారు. వివరాలను ట్రస్ట్ ఛైర్మన్ పునూరి కృష్ణకుమారి తెలిపారు. మానికైండ్ ఫార్మా వారి నాదాన్‌పార్రైండే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్ధులకు దిండ్లు, దుప్పట్లు అందించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వేద హాస్పిటల్ డాక్టర్ నవులూరి క్రాంతి కుమార్‌రెడ్డితో పాటు ఫార్మ కంపెనీ ప్రతినిధులు రాఘవరెడ్డి, నరేంద్ర, నూర్ పాల్గొన్నారు. ట్రస్ట్ సభ్యులు సౌజన్య కంపెనీ వారికి కృతఘ్నతలు తెలిపారు. భవిష్యత్‌లోనూ ఇటువంటి సేవ కార్యక్రమాలు కొనసాగించటం జరుగుతుందని ఫార్మ కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు.

### 'ప్రజాగళం' సభ విజయవంతం: 'కడియాల'



నరసరావుపేట, మార్చి 18 ప్రభాతవార్త : ప్రజాగళం సభ విజయవంతమైందని టిడిపి రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రాష్ట్ర నిర్ణయించుకుందన్నారు. అందుకే సభకు లక్షల మంది జనాభా వచ్చారన్నారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. తెలుగుదేశం కేంద్రం సహకారంతో పోలవరాన్ని 72 శాతం పూర్తి చేసిందన్నారు. అయితే వైకాపా ఆర్థిక దుర్వినియోగం వలన ప్రాజెక్ట్ పూర్తి కాలేదన్నారు. వైకాపాను ఓడిస్తేనే రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కోసం తాకట్టుపెడుతున్నారని విమర్శించారు.

### గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా కార్యదర్శి సుబ్బరత్నమ్మ



నరసరావుపేట, మార్చి 18 ప్రభాతవార్త : స్థానిక శాఖా గ్రంథాలయాన్ని సోమవారం జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠకులను, విద్యార్థులను కలిసి వారి అభిప్రాయాలను తీసుకున్నారు. గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయాలలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. గ్రంథాలయాలు అంటే దేవాలయాలతో సమానమన్నారు. సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 97 శాఖా గ్రంథాలయాలు అందుబాటులో ఉన్నాయని, సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ కోరారు.

### గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ




నరసరావుపేట, మార్చి 18 ప్రభాతవార్త : శ్రీనాథసాహితీ పరిషత్ ఆధ్వర్యంలో కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయంలో పుస్తకాల వితరణ జరిగింది. ప్రముఖ వైద్యులు డాక్టర్ శివబాబు పాఠశాలలోని లైబ్రరీకి పుస్తకాలను అందజేశారు. జహీరాబాద్ నుండి పుస్తకాలను వారు పంపారు. ఈ సందర్భంగా డాక్టర్ శివబాబు మాట్లాడుతూ పల్నాడు గ్రంథాలయాల ఉద్యమానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఆంధ్రా చైతన్య గ్రూప్ తమను సంప్రదించిందని తెలియజేశారు. ప్రముఖ చారిత్రక శాసన పరిశోధకులు అద్దంకికి చెందిన అయ్యంకి వెంకటరమణయ్య, పురస్కార గ్రహీత శ్రీజ్యోతి చంద్రమౌళి వంద పుస్తకాలను అందజేశారు. నిర్వాహకులు స్వర్ణ చిన్నరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### 'మునిసిపల్ స్థలాలు, దేవుని భూములు కాపాడాలి'

నరసరావుపేట టౌన్, మార్చి 18 ప్రభాతవార్త : మున్సిపల్ స్థలాలు, దేవుని భూములు, వక్ఫ్‌బోర్డు భూములు కాపాడాలని ముస్లిం జేఏసి రాష్ట్ర నాయకులు ఎస్.కె.జిలానీమాలిక్ సోమవారం అన్నారు. జిల్లాలో వాగులు, ప్రభుత్వ స్థలాలు, చివరకు దేవుని మాన్యాలు సైతం ఆక్రమణకు గురవుతున్నాయని తెలిపారు. పట్టణంలో వాగుకు సంబంధించిన కాలువలను పూర్తిగా పూడ్చివేసి రియల్‌ఎస్టేట్ చేస్తున్నారన్నారు. అదే విధంగా ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయన్నారు. బహుళ అంతస్తులలో సెల్లార్‌లు లేవన్నారు. అక్రమ కట్టడాలు జరుగుతున్నా ఆపేవారు లేకుండా పోతున్నారన్నారు. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ఎస్.కె.జిలానీమాలిక్ కోరారు.

## నేటి నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు



గుంటూరు కల చ్రరల్, మార్చి 18, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్ స్లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ 25వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 19నుంచి 24వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య తెలిపారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 19న విష్వక్సేన ఆరాధన, ధ్వజారోహణ, అంకురారోహణ, 20న స్వామి వారిని శేషవాహనంపై నగరోత్సవం, 21 ఉదయం హనుమత్ వాహనంపై శ్రీవారి నగరోత స్వం సాయంత్రం గరుడ వాహనంపై శ్రీవారి ఊరేగింపు, 22న ఉదయం గజవాహనంపై స్వామి నగరోత స్వం, సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం, 23న ఉదయం సువాసిని పూజ, చండీహోమం, సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారి రథోత్సవం, 24న పూర్ణాహుతి, అన్నసమారాధన, పవళింపు సేవ నిర్వహించనున్నారు. ప్రతిరోజు బ్రహ్మోత్సవాల ఉపన్యాస కార్యక్రమాలో పలువురు పీఠాధిపతులు, మఠాధిపతులు, పలువురు సాహితీవేత్తలు, ప్రజాప్రతినిధులు పాలో ్గంటారన్నారు. సమావేశంలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపకులు బొల్లేపల్లి సత్యనారాయణ, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు లంకా విజయబాబు, సూర్యదేవర వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి పుట్టగుంట ప్రభాకర్‌రావు, ఊటుకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు.

### 'ప్రత్తిపాటి'కి సత్కారం



చిలకలూరిపేట, మార్చి18, ప్రభాతవార్త: ఎన్‌డిఏ కూటమిలో ఇటీవల టిడిపి చేరిన సందర్భంగా టిడిపి, జనసేన, బిజెపి పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో బొప్పూడిలో నిర్వహించిన ప్రజాగళం భారీ బహిరంగసభను చిలకలూరిపేటలో పార్టీ అధినేతను ఒప్పించి పెట్టించడం జరిగింది. కాగా అతితక్కువ సమయంలో బహిరంగసభను అత్యద్భుతంగా నిర్వహించి పార్టీ ప్రతిష్టను జాతీయస్థాయిలో ఇనుమడింపచేసిన మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటిని సోమవారం సాయంత్రం వారి నివాసంలో కలిసి పార్టీనేతలు సత్కరించారు. వీరిలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, యడ్లపాడు మండల టిడిపి అధ్యక్షుడు కామినేని సాయిబాబు, పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు పలువురు ప్రజాప్రతినిధులు కలసి ప్రత్తిపాటికి అభినందనలు తెలియచేశారు.

### చిలకలూరిపేట రోటరీ క్లబ్, శంకర్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో మెగా కంటి వైద్యశిబిరం



చిలకలూరిపేట, మార్చి18, ప్రభాతవార్త: కంటి సమస్యలు ఉన్న పెద్దలు, పిల్లలు, వృద్దులు కంటిచూపు పరీక్షలు చేయించుకొని సమస్యలు పరిరక్షించు కోవాలని చిలకలూరిపేట రోటరిక్లబ్ అధ్యక్షులు కాపు వెంకట్రావు అన్నారు. చిలకలూరిపేట రోటరిక్లబ్, శంకర్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో మురికిపూడి గ్రామంలోని ఎంపిపి పాఠశాలలో సోమవారం మెగా కంటివైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ నేత్ర వైద్యులు, రోటరి మాజీ గవర్నర్ డాక్టర్ చిలుకూరి శ్రీరామ్మూర్తి పాల్గొని ప్రసంగిస్తూ, గతంలోకంటే నేడు ఆధునిక పరికరాలు అందుబాటులో ఉండటం వలన కంటి ఆపరేషన్‌లు సులభతరమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు చింతన్, డాక్టర్ కమల, ఆసుపత్రి సిబ్బంది మొత్తం 364 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి వారిలో కంటిశుక్లంలు ఉన్నా 63మందికి ఆపరేషన్‌లు అవసరమని నిర్ణయించి ఉచిత ఆపరేషన్ కొరకు ఆసుపత్రికి పంపటం జరిగింది. అదేవిధంగా గతంలో శుక్లంలు తీయించుకున్న 250మందికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో రోటరి కార్యదర్శి ఆళ్ల వేమనరెడ్డి, క్లబ్ ట్రైనర్ తోటకూర వేంకటనారాయణ, డైరక్టర్లు కారుమంచి శివరావు, గల్లా సాంబశివరావు, గోగినేని నాగేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ సిఐ శ్రీనివాసరావు



సత్తెనపల్లి, మార్చి 18 ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిని సోమవారం సత్తెనపల్లి పట్టణ సి.ఐ.గా బదిలీపై వచ్చిన పి.శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పీ రవిశంకర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, ప్రజల రక్షణ, భద్రత కొరు కృషి చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడాలని సూచించారు.

### మాతాజీకి మంత్రి 'అంబటి' పరామర్శ



సత్తెనపల్లి, మార్చి 18 ప్రభాతవార్త : సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం వంశపారంపర్యం మఠాధిపతి, ధర్మకర్త చింతాడ లలితాంబ మాతాజీని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు సోమవారం పరామర్శించారు. వృద్ధాప్య సమస్యలతో స్థానిక గజ్జల హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న ఆమెను అంబటి పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమం బాధ్యులు ఆమె కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. పూర్తి ఆరోగ్యంతో తిరిగి వెళ్ళాతారన్నారు. కార్యక్రమంలో అంబటి వెంట పార్టీ సీనియర్ నాయకులు పక్కాల సూరిబాబు, బాసు లింగారెడ్డి, రాయపాటి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి నాయకులతో 'కన్నా' ఆత్మీయ సమావేశం



సత్తెనపల్లి, మార్చి 18 ప్రభాతవార్త : పట్టణంలోని రఘురాంనగర్‌లో గల కన్నా క్యాంప్ కార్యాలయంలో సోమవారం బిజెపి నాయకులతో టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమిని బలపరిచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### గోళ్ళపాడు మాజీ సర్పంచ్ టిడిపిలో చేరిక



సత్తెనపల్లి, మార్చి 18 ప్రభాతవార్త : ముప్పాళ్ళ మండలంలోని గోళ్ళపాడు గ్రామ మాజీ సర్పంచ్ ఓబ్బాని కుమారి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నుండి తెలుగుదేశంపార్టీలో టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో చేరారు. పార్టీలో చేరినవారికి కన్నా లక్ష్మీనారాయణ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని గెలిపించేందుకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 'ఏపి రాజకీయాల్లో చారిత్రక సంచలనం'



సత్తెనపల్లి, మార్చి 18 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో బొప్పూడి సభ చారిత్రకమని మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఐదు కోట్ల ఆంధ్రా ప్రజలు ఎదురు చూస్తున్న చారిత్రక సభ అది అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణం సభకు ప్రజలు లక్షలాదిగా తరలిరావడం అద్భుతంగా ఉందన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ తనను ఆప్యాయంగా పలకరించడం జరిగిందని కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.

### ఆలయ ధర్మకర్తకు అభినందన

గుంటూరు విద్య, మార్చి 18, ప్రభాతవార్త : రూరల్ మండలం ఏటుకూరు శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయం శాశ్వత ధర్మకర్త నిశ్శంకరరావు నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు అమ్మవారి గుడి ప్రాంగణలో ఘనంగా నిర్వహించారు. నాగేశ్వరరావు అందించిన ఆధ్యాత్మిక సేవలకు గాను భక్తులు స్థానిక ప్రజలు ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని ప్రత్యేకంగా అభినందిస్తూ అభినందనలతో ముంచెత్తారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎర్రంశెట్టి వేణు, ఎర్రగోపుల నాగేశ్వరరావు, రాంప్రభు, పోతుల రామకోటేశ్వరరావు బ్రదర్ ్స, మేడూరి బ్రదర్స్, చిన్నంశెట్టి శ్రీను, ఎడ్ల నాగమల్లేశ్వరరావు, 16వ వార్డు గ్రామ ప్రజలు, ఏటుకూరు గ్రామస్థులు, ఎన్ఎస్ఆర్ ఫాలోవర్స్ ఎన్ఎస్ఆర్ బ్రదర్ ్స, ఎన్వివిఎస్ ఫాలోవర్స్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాని ్న దిగ్విజయం చేసి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున నిశ ్శంకర నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని వర్గాలకు మంచి చేసే జగన్‌ను గెలిపించుకోవాలి

పొన్నూరు, మార్చి 18,ప్రభాతవార్త: అన్ని వర్గాలకు మంచి చేసే జగన్మోహనరెడ్డి ప్రభుత్వాన్ని మళ్ళీ గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నియోజకవర్గ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ సూచించారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో సోమవారం సాయంత్రం ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ జగన్మోహనరెడ్డి చేపట్టిన పథకాలను వివరించారు. ఈ నాలుగేళ్ళలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి, మంచి జరిగిందంటే ఓటెయ్యండి అని చెప్తున్న ఏకైక నాయకుడ జగన్ మాత్రమేనన్నారు. గతంలో ఎన్నో పార్టీలు అధికారాన్ని చేపట్టినప్పటికీ చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి ఓటెయ య్యండని అడిగే దమ్ములేకుండా పోయిందన్నారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడు జగన్ మాత్రమేనన్నారు. జగన్మోహనరెడ్డి చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధిని చూసిన ప్రజానీకం జగన్ వెంట నడుస్తున్నారని, డిపాజిట్లు కూడా రావనే నమ్మకంతోనే టిడిపి, జనసేన పార్టీ జాతీయ పార్టీలను కలుపుకొని ఎన్నికలకు వస్తున్నారన్నారు. ప్రజలు నిజాన్ని నమ్మి మంచి ప్రభుత్వమైన వైకాపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ కర్లపూడి రమేష్, భవనం వంశీరెడ్డి, కందులవెంకట సుబ్బారావు, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్, షేక్ నాజర్, దాసరి శివరామకృష్ణ, అంబటి వెంకటేశ్వరరావు, షేక్ చాన్‌బాషా తదితరులున్నారు.



## అధికారంలోకి రావడంతోనే సమస్యలు పరిష్కరిస్తా

పొన్నూరు, మార్చి 18,ప్రభాతవార్త: టిడిపి,బిజెపి,జెఎస్పీ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే టింబర్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకుల సమస్యలను పరిష్కరిస్తానని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హామీ ఇచ్చారు. స్థానిక నేతాజీనగర్‌లో టింబర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడు గోపాళం వెంకట సుబ్బారావు కలప వ్యాపారులు, వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను నరేంద్రకుమార్ దృష్టికి తెచ్చారు. సమస్యలను విన్న నరేంద్రకుమార్ రేపు మన ప్రభుత్వం వచ్చాక మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈసారి తనను ఆశీర్వదించాలని కోరారు. అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించాలని టింబర్ మర్చంట్స్ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో వడాలశెట్టి సత్యనారాయణ, పోతన శ్రీనివాసరావు, రెడ్డి సత్యనారాయణ, బాబూరావు తదితరులున్నారు.



## విజ్ఞాన్స్ ఫార్మసీతో సీఎస్‌సీ అకాడమీ అవగాహన ఒప్పందం

పొన్నూరు, మార్చి 18,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాల భారత ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ విభాగంతో నిర్వహించబడుతున్న విశాఖపట్టణంలోని సీఎస్‌సీ(కామన్ సర్వీస్ సెంటర్) అకాడమీతో సోమవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎస్‌సీ అకాడమీ వర్చువల్ లెర్నింగ్ ఎగ్జిక్యూటీవ్ రామమోహనరావుతో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వల్ల విద్యార్థులకు వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, త్రీడీ ప్రింటింగ్, రోబోటిక్ ప్రాసెసింగ్ టెక్నాలజీపైన ఉచితంగా శిక్షణ అందిస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను అందిస్తామన్నారు. విద్యార్థులకు, అధ్యాపకులకు ఉపయోగపడేవిధంగా పరస్పర అవగాహనతో కళాశాలోని కానీ, వర్చువల్‌గా కానీ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. ఎఎస్‌సీ అకాడమీ వర్చువల్ లెర్నిగ్ ఎగ్జిక్యూటీవ్ రామమోహనరావు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు ఇండస్ట్రీ లేదా వృత్తితో సంబంధం లేకుండా డిజిటల్ ప్రపంచంలో వస్తున్న సాంకేతికతను స్వీకరించాలన్నారు. విద్యార్థులకు నైపుణ్యాలను పెంచే ప్రయత్నంలో విజ్ఞాన్స్ ఫార్మసీ కళావాలతో భాగస్వామి అయినందుకు మేము సంతోషిస్తున్నామన్నారు. డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.



## మంత్రి రజనీని కలిసిన అంబటి

పొన్నూరు, మార్చి 18,ప్రభాతవార్త: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి విడదల రజనీని, పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికల్లో మన ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వచ్చే విధంగా పార్టీని బలోపేతం చేసి సుపరిపాలన అందించాలన్నారు. ఇరువురు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ పరిస్థితులను, ఇటీవల విజయవంతమైన సిద్ధం సభల గురించి వారి మధ్య కొద్దిసేపు చర్చ జరిగింది.



## 20న జాబ్ మేళా

పొన్నూరు, మార్చి 18,ప్రభాతవార్త: నిడుబ్రోలు పిబియన్ కళాశాలలో ఈ నెల 20వ తేదీన ఉదయం 10గంటల నుంచి జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శివకుమారి తెలిపారు. నిడుబ్రోలు పిబియన్ కళాశాలలో కళాశాల అధ్యక్షులు కెప్టెన్ నన్నపనేని అంకప్ప చౌదరి చేతుల మీదుగా అందుకు సంబంధించిన కరపత్రాలను, గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శివకుమారి మాట్లాడుతూ డిగ్రీ మూడవ సంవత్సరము చదువుతున్న, ఉత్తీర్ణులైన బిఎస్సీ, బికాం, బిసిఎ విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు చేయూత నివ్వడమే ఫౌండేషన్ ధ్యేయం

పొన్నూరు, మార్చి 18,ప్రభాతవార్త: పేదలకు చేతనైనంతలో సహాయం చేయడమే ధ్యేయంగా ఆర్కే ఫౌండేషన్ ఏర్పాటు చేశామని ఫౌండేషన్ అధ్యక్షురాలు చింతల రత్నకుమారి అన్నారు. నిడుబ్రోలులో ఆర్కే ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పేదలను, అవసరార్థులను ఆదుకోవడం, వారికి చేయూతనివ్వాలన్నదే ఆర్కే ఫౌండేషన్ చిరకాల వాంఛ అని చెప్పారు. అర్హులందరికీ పౌండేషన్ సేవలను అందజేస్తామన్నారు. ప్రథమ వార్షికోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సేవ ద్వారా మానసిక ఆనందం కలుగుతుందన్నారు. పలువురి పేదలకు ఆహార పొట్లాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## పేదల వైద్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు

పొన్నూరు, మార్చి 18,ప్రభాతవార్త: పేదల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక చక్కని భరోసా అని పొన్నూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో పలువురికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదలకు ఎంతో ప్రయోజనం చేకూరే విధంగా పథకాలను రూపకల్పన చేసి అమలు చేస్తున్నారన్నారు. అర్హులందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కర్లపూడి రమేష్, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్, భవనం వంశీరెడ్డి, కందుల వెంకట సుబ్బారావు, తదితరులున్నారు.



## అక్రమ మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు

పొన్నూరు, మార్చి 18,ప్రభాతవార్త: అక్రమ మద్యం విక్రయాలు నిర్వహించినా, బెల్టుషాపులు నిర్వహించినా చట్టపరమైన చర్యలు తీసుకొంటామని అర్బన్ సిఐ పొనూ న్రు భాస్కర్ హెచ్చరించారు. పట్టణంలోని బాపట్ల బస్టాండ్ వద్ద ఓ వ్యక్తి అక్రమ మద్యం కలిగి ఉన్నాడని వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో ఆ ప్రదేశంలో సోదాలు నిర్వహించామన్నారు. మండల పరిధిలోని కొండముది గ్రామానికి చెందిన కొంద్రు పేరయ్య అనే అతను అక్రమంగా మద్యం కిలిగి ఉండడాన్ని గుర్తించామన్నారు. వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి వివిధ బ్రాండ్లకు సంబంధించి 12 మద్యసం బాటిళ్ళను స్వాధీనం చేసుకొని, వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



# బాపట్ల జిల్లా వార్త



## టెన్త్ పరీక్షా కేంద్రాల సందర్శన

బాపట్ల,మార్చి18,ప్రభాతవార్త: జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత మైన వాతావరణంలో పకడ్బందిగా నిర్వహిస్తున్నా మని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడూత పదవ తరగతి పరిక్షలు తొలి రోజు ప్రశాంతంగా జరిగాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 108 పరిక్షా కేంద్రాల్లో పరిక్షలు ఎటువంటి అంవాంచనీయ సంఘటనలు జరగకుండా సజావుగా జరిగాయన్నారు. తొలిరోజు తెలుగు,సంస్కృతం ,ఉర్దూ,పరిక్షలు జరిగాయన్నారు. జిల్లాలో 17436 మంది విద్యార్థులు పబ్లిక్ పరిక్షలు రాయాల్సి ఉండగా అందులో 16806 మంది హాజరయ్యారన్నారు.పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలోని పరిక్షా కేంద్రాలల్లో 198 మంది విద్యార్థులను కేటాయించగా నూరుశాతం విద్యార్థులు పరిక్షలకు హాజరయ్యారన్నారు.జిల్లాలో మిగిలిన పరిక్షలు సమర్ధవంతంగా నిర్వహించాలని ఆధికారులను అదేశించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రావణ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటి పై ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయిల్ రన్ విజయవంతం

బావట్లరూరల్,మార్చి18,ప్రభాతవార్త: ఎయిర్‌క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయిల్ విజయవంతం అయ్యేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. బాపట్ల జిల్లాలోని కొరిశపాడు మండలం పిచికలపాడు గూడు వద్దగల 16 వ నెంబర్ జాతీయ రహదారిపై 4.1 కిలో మీటర్ల మేర నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ పెసిలిటి ప్రాంతంలో ఎయిర్‌క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయిల్‌రన్‌ను సోమవారం భారత వైమానిక దళ అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ వరదలు ,భూకంపాలు,ప్రకృతి విపత్తులతో పాటు అత్యవసర పరిస్థితులలో విమానాలను ల్యాండింగ్ చేయడానికి అనువుగా 16వ నెంబర్ జాతీయ రహదారిపై ఎమర్జెన్సీ ల్యాండింగ్ పెసిలిటి నిర్మించడం జరిగిందన్నారు. గత ఏడాది డిసెంబర్ నెలలో ట్రయిల్‌రన్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. వైమానిక దళ అధికారులు నిర్వహించిన ఎయిర్‌క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయిల్ విజయవంతంఅవడం సంతోషంగా ఉందన్నారు. ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం 1 గంట వరకు ట్రయిల్ రన్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ట్రయిల్ రన్ వలన జాతీయ రహదారిపై ప్రయాణించే వాహన దారులకు అటంకం కల్గకుండా వాహనాలను దారి మళ్లించామన్నారు. బారీ వాహనాలను పార్కింగ్ ఏరియాలో నిలుపుదల చేయడం జరిగిందన్నారు. రన్‌వేకు ఇరువైపులా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వైమానిక ధళం పోలీస్ శాఖ కలిసి చెపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్,వైమానికధల అధికారులు ,అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వరరావు,ఇతర పోలీస్ అధికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాలాలయ ప్రతిష్ఠా మహోత్సవాలు

బాపట్ల,మార్చి18,ప్రభాతవార్త:పట్టణంలో వెంచేసి యున్న శ్రీ సువర్చలా సమేత ప్రపత్తాంజనేయ స్వామి వారి దేవాలయ జీర్ణోద్ధరణ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 18వ తేది నుంచి 20వ తేదివరకు బాలాలయ ప్రతిష్టమహోత్సవాలు నిర్వహిస్తున్నామని నెమలికంఠి హనుమంతరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా 19వ తేది విష్వక్సేన పూజ, పుణ్యాహవాచన,పంచాగవ్యారాధన,ప్రాశనకుంభ అరాధనహోమాలు, క్షీర,జలప్రోక్షణ,ఉత్సవ మూర్తులకు అభిషేకం ,అదివాస హోమములు,నీరాజన తీర్ధ ప్రసాద వినియోగం,సాయింత్రం అగ్ని అరాధనలు,కుంభ అరాధన,హో త్రప్రశంసన,శయనాధివాసం ,మహోశాంతి హోమం,నిరాజన తీర్థ ప్రసాద వినియోగం,20వ తేది విష్వక్సేన పూజ,పుణ్యాహవాచన అగ్నిధ్యానములు,తదితర కార్యక్రమాలు జరుతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి భక్తులుఅదిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్ధప్రసాదాలనుస్వీకరించాలని ఆయన కోరారు.

## రైలు కింద పడి యువకుడు మృతి


బాపట్ల,మార్చి18,ప్రభాతవార్త: బాపట్ల రైల్వేస్టేషన్‌లో సుమారు 45 సంవత్సరాలు కల్గిన యువకుడు రైలు కింద పడి మృతి చెందిన సంఘటన సోమవారం సాయింత్రం బాటప్ల రైల్వే స్టేషన్‌లో చోటు చేసుకుంది,స్థానికుల సమాచారం మేరకు మృతుడు షేక్ సమ్మీర్(45) రైలులో ప్రవేట్ కాంట్రాక్ట్ పద్ధతిలో సమోసాలు,వాటర్ బాటిల్స్ విక్రయాలు చేస్తుంటాడని తెలిపారు.మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చెపట్టారు.

## విద్యుత్ స్థంబాన్ని ఢీకొని యువకుడు మృతి

బాపట్ల,మార్చి18,ప్రభాతవార్త: వృద్దురాలిని తప్పించబోయి విద్యుత్ స్ధంబానికి ఢీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణంలోని పాండురంగాపురం రోడ్డులో సోమవారం చోటు చేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం పాండురంగాపురం రోడ్డులో రోడ్డు నడుస్తున్న వృద్దురాలిని తప్పించబోయి ద్విచక్ర వాహనం పై ఉన్న కనుమర్లపూడి మణిదీప్ ఎదురుగా వున్న విద్యుత్ స్థంబాన్ని డీ కొట్టాడు, ఈ సంఘటనలో మణిదీప్ ముఖానికి తీవ్రగాయాలుఅవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు గడియార స్ధంబం రోడ్డులోని ప్యాన్సీ షాపు యజామానిగా తెలియజేస్తున్నారు.

## స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం: లోకేష్

మంగళగిరి, మార్చి 18,ప్రభాతవార్త : మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోనికి వలసల పరంపర కొనసాగుతోంది.మంగళగిరి పట్టణ ప్రముఖులు బిసి నేత ఆకురాతి నాగేంద్రంతో సహా 200కుటుంబాలు యువనేత నారా లోకేష్ సమక్షంలో సోమవారం ఉండవల్లిలోని నివాసంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు.వారందరికీ యువనేత నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. నాగేంద్రంతో పాటు గోలి నాగార్జున, కొల్లి వెంకటర మణ,కాసుల వేణు,కాటాబత్తుల విజయ్, పెంటపాటి రవి,మునగాల శ్రీనివాస్, వద్ది వసంత,ఆకురాతి శ్రీను,చీపురి వెంకటేశ్వర రావు,నాగులపల్లి వెంకటరత్నం తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ....బంగారు నగల పేరు చెబితే మంగళగిరి గుర్తొచ్చే విధంగా మంగళగిరి ప్రాంతాన్ని గోల్డ్ హబ్‌గా తీర్చిదిద్దుతామని యువనేత లోకేష్ పేర్కొన్నారు.మంగళగిరిలో స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఆదుకుంటాం అని చెప్పారు.కోవిడ్ సమయంలో మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు అనేక విధాలుగా సేవ చేశామని,ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ 29సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య,తమ్మిశెట్టి జానకీదేవి,దామర్ల రాజు,షేక్ రియాజ్,గోవాడ దుర్గారావు,జగ్గారపు రాము,మంద్రు రాము,చిలకా వెంకటేశ్వరరావు,గుంటి నాగరాజు,వంగర రమేష్,కాశిన కొండలు,వడిశ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన శాస్త్రీయ సంగీత కచేరి

గుంటూరు కల్చరల్, మార్చి 18,ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురం లోని శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి వల్లూరి కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో నెలవారీ కార్యక్రమాల్లో భాగంగా సు ప్రసిద్ధ యువ కళాకారులు జె.ఏ.జయంత్ చెన్నై వారి వేణుగాన శాస్త్రీయ సంగీత కచేరి వీనుల విందుగా జరిగింది.వయోలిన్‌పై సి.ఎస్.చిన్మయి,మృదంగంపై పి.సు బ్రమణియన్ చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.జయంత్ కచేరిలో శ్రీ త్యాగరాజ మరియు అనేక వాగ్గేయకార కీర్తనలను వేణువుగా శ్రావ్యంగా పలికించి సంగీతాభిమానులను అలరించారు.ఉపాధ్యక్షులు ఎస్.గిరిజాశంకర్ మరియు కార్యవర్గం వారు కళాకారులను సత్కరించారు.



## ప్రారంభమైన పది పరీక్షలు

పొన్నూరు, మార్చి 18,ప్రభాతవార్త: పట్టణ, మండల పరిధిలోని పలు పరీక్షా కేంద్రాలలో పదోతరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రశాతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలో ఐదు పరీక్షా కేంద్రాలు, రూరల్‌లో రెండు మొత్తం ఏడు పరీక్షా కేంద్రాలలో విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షా సమయాని కంటే గంట ముందు పరీక్షా కేంద్రాలకు వెళ్ళి హాల్ టిక్కెట్ ప్రకారం కేటాయించిన రూములను చూసుకొన్నారు. పరీక్షా కేంద్రాలలోకి విద్యార్థులను తప్ప, వారి తల్లిదండ్రులను కూడా లోపలికి రానీయకుండా పరీక్షలను పగడ్బందీగా నిర్వహించారు. లీకేజీలు, కాపీయింగ్‌ను నిరోధించేందుకు ఈసారి పూర్తిస్థాయిలో అందుకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకొన్నారు. ప్రతి ప్రశ్నాపతాన్ని బార్‌కోడింగ్‌తో అనుసంధానం చేశారు. ఒక వేళ పేపరు ఎక్కడైనా లీకైతే అది ఎక్కడి నుంచి, ఏ పరీక్షా కేంద్రం, ఏ రూమ్ నుంచి లీకైందో కూడా తెలుసుకొనే విధంగా బార్ కోడింగ్ సిస్టమ్‌ను ఉపయోగించారు. చీఫ్ ఎగ్జామినర్‌తో సహా, ఇన్విజిలేటర్లు కూడా సెల్ పోన్‌లను వాడకుండా పూర్తిగా కట్టడి చేశారు. పరీక్షలలో నిబంధనలు కఠినతరం చేయడంతో ఇన్విజిలేషన్ చేసే ఉపాధ్యాయులు కూడా భయాందోళనలతో అల్లాడిపోయారు. సోమవారం పరీక్షకు ఎనిమిది మంది రెగ్యులర్ విద్యార్థులు, ప్రైవేట్ విద్యార్థులు-37మంది పరీక్షకు హాజరుకానట్లుగా విద్యాశాఖాధికారులు చెప్పారు.



## అధికారంలోకి వచ్చాక ముస్లీంల సంక్షేమానికి పెద్దపీట

పొన్నూరు, మార్చి 18,ప్రభాతవార్త: రానున్న ఎన్నికల్లో టిడిపి,జనసేన ,బిజెపి కూటమి అధికారంలోకి రావడంతోనే ముస్లీంల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని టిడిపి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హామీ ఇచ్చారు. మండల కేంద్రమైన చేబ్రోలులో సోమవారం ముస్లీం మైనార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైకాపా పాలనలో ముస్లీంలు ఎదుర్కొంటున్న సమస్యలను, వారిపై జరిగిన దాడులపై చర్చించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లీంల సంక్షేమానికి చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. 2014లో బిజెపితో ఉన్నప్పుడు కూడా దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మౌజన్లకు, ఇమామ్‌లకు డబ్బులు ఇవ్వడం మొదలు పెట్టిన ఘనత టిడిపిదేనన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో, పట్టణంలో మసీద్‌కు, బరియల్ గ్రౌండ్స్ నిర్మాణాలకు రూ.10లక్షల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ముస్లీం సోదరులున్న ప్రతి గ్రామంలో రంజాన్ మాసంలో మసీదు అవసరాలకు డబ్బులు ఇవ్వడం కూడా జరిగిందన్నారు. అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లీంల సంక్షేమానికి సంబంధించిన అన్ని పథకాలను తుంగలో తొక్కారన్నారు. ముస్లీంలతా రానున్న కాలంలో గతంలో చేసిన తప్పు చేకుండా ఈసారి టిడిపిని ఆదరించాలని కోరారు. ముస్లీంలందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



## సజావుగా 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

రేపల్లె, మార్చి 18, ప్రభాతవార్త : డివిజన్‌లో ఉన్న అన్ని పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయని ఆర్డీవో యేలా షారోన్ అన్నారు. సోమవారం పలు పరీక్షా కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం జరిగిందని విద్యార్థులు



పరీక్షా సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆమె తెలియేశారు. కాపీయింగ్‌లకు పాల్పడితే డీబార్ చేయటం జరుగుతుందని, ప్లైయింగ్ స్క్వాడ్‌లు తిరుగుతున్నాయని ఆమె తెలియచేశారు.

## పార్టీల ప్రయోజనానికే 'ప్రజాగళం' సభ: 'జైభారత్' విమర్శ

తెనాలి, మార్చి 18, ప్రభాత వార్త : అపవిత్ర కూటమిగా ఏర్పడి తమ పార్టీల ప్రయోజనాలకే ప్రజాగళం సభను ఏర్పాటు చేశారని రాష్ట్ర ప్రయోజనాలకు ప్రజల అవసరాలకు ఎటువంటి హామీలు ప్రధాని నుండి రాబట్టలేకపోయారని జైభారత్ పార్టీ నాయకులు ప్రజాగళం సభనుద్దేశించి అన్నారు. సోమవారం తెనాలి జైభారత్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధిగా పోటీ చేయనున్న బాషా మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలు లేని ప్రేమ రాష్ట్రంపై ఆకస్మాత్తుగా నరేంద్రమోదీకి కలగడం ఆశ్చర్యంగా ఉందని చీకటి అనైతిక పొత్తుగా ఆ పార్టీల పొత్తును విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలను ప్రక్కన పెట్టి పార్టీ ప్రయోజనాలకే పెద్ద పీఠ వేస్తూ సభ జరగడం విచారకరమన్నారు. గుంటూరు పార్లమెంట్ స్థానం నుండి జైభారత్ తరపున పోటీ చేయనున్న మంచాల సునీల్‌రాజా మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి సభలో బిజెపి, టిడిపి, జనసేన పార్టీలు ఏ నాయకుడు కూడా రాష్ట్ర ప్రయోజనాలకు, ప్రత్యేక హోదాకు నిబద్దతతో కట్టుబడి ఉన్నట్లుగా తెలియజేయకపోవడం విచారకరమన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు ఈ ఎన్నికల్లో ప్రజలు తగు విధంగా గుణపాఠం చెప్పాలని ప్రజల కోసం వారి ప్రయోజనాల కోసం ఏర్పడిన జైభారత్ పార్టీ అభ్యర్థులకు ప్రజలు తోడ్పాటును ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జైభారత్ రాష్ట్ర కార్యదర్శి టి.రవికిరణ్, వి.రాజయ్య, బి.సాంబశివరావు, నాగరాజు, దక్షిణామూర్తి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల్లో జనసేన విజయం కోరుతూ బైక్‌యాత్ర

తెనాలి, మార్చి 18, ప్రభాత వార్త : తెలంగాణా రాష్ట్రం వరంగల్‌కు చెందిన దీపక్ అనే యువకుడు పవన్‌కళ్యాణ్ పట్ల ఉన్న అభిమానంతో ఆంధ్రాలో రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలన్న సంకల్పంతో చేపట్టిన బైక్ యాత్రలో భాగంగా తొలుత తెనాలి నియోజకవర్గంలోని నాదెండ్ల మనోహర్ కొరకు ప్రచారం చేపట్టాలన్న లక్ష్యంతో సోమవారం దీపక్ తెనాలి చేరుకున్నాడు. ఈ క్రమంలో జనసేన కార్యాలయంలో నాదెండ్ల మనోహర్‌ను కలిసి తన అభిలాషను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ దీపక్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ దీపక్ చేపట్టే ప్రచారానికి తమ వంతు తోడ్పాటు ఉంటుందన్నారు. తెనాలి నియోజకవర్గంలో నాదెండ్ల మనోహర్ విజయం కోసం బైక్ యాత్రను కొనసాగించనున్నట్లు దీపక్ తెలిపారు. ప్రతి కూడలిలో ఒక ప్లెక్సును చేతిలో పట్టుకుని వినూత్న రీతిలో దీపక్ తన ప్రచారాన్ని కొనసాగించారు.



## ప్రధాని మోదీ నుండి ప్రజలకు ఒక్క హామీ రాలేదు: డాక్టర్ సాంబశివుడు

తెనాలి, మార్చి 18, ప్రభాత వార్త : విభజన హామీల్లో ప్రధానమైన ప్రత్యేక హోదా కాని, అమరావతి రాజధాని అంశం గాని ఏ ఒక్క హామీ కూడా ప్రజాగళం సభ నుండి ప్రజలకు ప్రధాని నుండి ఎటువంటి హామీ లభించకపోవడం శోచనీయమని కాంగ్రెస్ తెనాలి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్



చందు సాంబశివుడు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో చందు సాంబశివుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలకు ఎటువంటి హామీ కూడా ప్రధాని ప్రసంగంలో కనిపించలేదని కేవలం, ఎన్టీఎ కూటమి అభ్యర్థులను గెలిపించమని తప్ప మరోకటి లేదన్నారు. పార్టీల ప్రయోజనానికే ప్రజాగళం సభను చందు సాంబశివుడు ఎద్దేవ చేశారు. ఈసమావేశంలో పట్టణ పార్టీ అద్యక్షులు పొన్నూరు నాగసూర్య శశిధర్, మీడియా కో ఆర్డినేటర్ మాదాల పూర్ణచంద్రరావు, పి.శివకుమార్, టి.శివన్నారాయణ, స్టీవెన్‌బాబు, బీమా రమేష్, మాబు, ఎస్.సత్యనారాయణ, అయ్యప్ప, కె.వీరయ్య, శ్రీను, మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# మెగా బ్లాక్‌బస్టర్ 'మగధీర' రీరిలీజ్

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా రామ్ చరణ్ అభిమానులు అందరికీ ఒక రోజు ముందేపండగ రాబోతోంది.. తెలుగు సినిమా ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసి తెలుగు వాడి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ ప్రతిష్టాత్మకంగా నిర్మించి, దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో రూపొందించిన మెగాబ్లాక్ బస్టర్ మూవీ మగధీర. ఈచిత్రం మార్చి 26న థియేటర్లలో రీరిలీజ్‌కాబోతోంది.. ఈసందర్భంగా పంపిణీదారులు శ్రీ విజయలక్ష్మి



ట్రేడర్స్ అధినేత యర్రంశెట్టిరామారావు, అరిగెల కిశోర్‌బాబు మాట్లాడుతూ, ఈచిత్రాన్ని భారీస్థాయిలో అత్యధిక థియేటర్లలో తెలుగు రాష్ట్రాల్లో రీరిలీజ్ చేస్తున్నామని తెలిపారు. మమ్మల్ని ప్రోత్స మించి మాకు రీరిలీజ్ చేసే అవకాశం కల్పించిన అల్లు అరవింద్‌గారికి ధన్యవాదాలు అని తెలిపారు. తెలుగు ప్రేక్షకులు మెగా అభిమానులు ఈచిత్రాన్ని ఆదరించి మరోసారి ఘనవిజయాన్ని అందించి రామ్‌చరణ్‌కు బర్త్‌డే గిఫ్ట్ ఇస్తారని కోరుకుంటున్నామని చెప్పారు.

# క్రికెటర్ శ్రీశాంత్ ముఖ్యపాత్రలో పొలిటికల్ బ్యాక్‌డ్రాప్: యమధీర

కన్నడ హీరో కోమల్ కుమార్ హీరోగా, ఇండియన్ క్రికెటర్ శ్రీశాంత్ నెగిటివ్ రోల్‌ప్లే చేస్తూ మన ముందుకు రానున్న చిత్రం యమధీర.. శ్రీమందిరం ప్రొడక్షన్స్‌లో వేదాల శ్రీనివాస్ నిర్మిస్తున్న తొలి చిత్రంగా వస్తోంది. ఈసినిమాలో నాగబాబు, ఆలీ, సత్యప్రకాష్, మధుసూదన్ తదితరులు నటిస్తున్నారు. ఇటీవల ఈసినిమాకు సంబంధించిన టీజర్‌ను ప్రముఖ నిర్మాత అశోక్‌కుమార్ విడుదల చేశారు.. ట్రైలర్‌ను తాజాగా ఫిలిం ఛాంబర్‌లో విడుదల చేశారు. తెలుగు ఫిలిం



ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ట్రెజరర్ రామ్ సత్యనారాయణ, నిర్మాత డిఎస్‌రావు, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, వేదాల శ్రీనివాస్ నిర్మాతగా శంకర్ దర్శకుడిగా చేస్తూ కన్నడ సినిమా తీసి తెలుగులో వస్తున్న సినిమా యమధీర అన్నారు. ఈసినిమాలో మన తెలుగువారు నాగబాబు, ఆలీ, సత్యప్రకాష్‌లు నటించటం ఇది ఒక తెలుగు సినిమాగానే అన్పిస్తోందని అన్నారు. ఈచిత్రం మంచి



సక్సెస్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. రామ్ సత్యనారాయణ మాట్లాడుతూ, టైటిల్ చాలా బాగుందన్నారు. విదేశీ లోకేషన్స్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా మేకర్స్ నిర్మించినట్టు తెలిపారు. వేదాలకు ఈసినిమా మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నట్టుతెలిపారు. పి.శ్రీనివాస రావు, నిర్మాత వేదాల శ్రీనివాస్ రావు తదతరులు మాట్లాడారు ఈచిత్రం ఈనెల 23న ప్రేక్షకుల ముందుకు రాను న్నట్టు మేకర్స్ తెలిపారు. ఈసినిమాకు మంచి సక్సెస్ అందించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.




# సరికొత్త కథతో డిఫరెంట్ జోనర్ 'బచ్చలమల్లి'



బచ్చలమల్లి... సరికొత్త కథతో డిఫరెంట్‌జోనర్ సినిమా. సందీప్ కిషన్, కిరణ్ అబ్బవరంతో చేసే సినిమాలు కూడ యూనిక్ కాన్సెప్ట్‌తో అలరిస్తాయని, 2025లో తప్పకుండా పాన్‌ఇండియా మూవీ చేయబోతున్నానని ప్రముఖ సక్సెస్‌ఫుల్ నిర్మాత రాజేష్ దండా అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంపిణీదారుని కంటే నిరానమతగా ప్రయాణం బాగుందని అన్నారు. నచ్చిన కథతో ప్రయాణం చేసే వెసులు బాటు నిర్మాతకు ఉంటుందని అన్నారు. తాను పంపిణీ దారునిగా ఉన్నపుడే సందీప్ కిషన్, అల్లరి నరేష్ నన్ను నమ్మారని, అలా నాతో జర్నీ చేస్తున్నారని తెలిపారు. వారితో మరలా సినిమాలు తీయటానికి కారణమదే అంటూ హాస్య మూవీస్ అధినేత రాజేష్ దండా పేర్కొన్నారు.. మార్చి 19న ఆయన పుట్టిన రోజుసందర్భంగా సినిమా నిర్మాణం, భవిష్యత్ సినిమాల విషయాలను మీడియాతో వెల్లడించారు.

**ఈసారి బర్త్‌డేగిఫ్ట్‌గా ఏమేమి చేయబోతున్నారు?**

స్వామిరారా.. చిత్రంతో పంపిణీదారునిగా మొదలై దాదాపు 82 సినిమాలనువిడుదల చేశా.. ఒక్క క్షణం, నాంది సినిమాలకు సహనిర్మాతగా వ్యవహరించా.. అనిల్ సుంకరతో ప్రయాణం సాగిస్తూ ఊరుపేరు భైరవ కోన ,సామజవరగమన వంటి సినిమాలను నిర్మించా. అవి హిట్ కావటంతో ఈ బర్త్‌డే గిఫ్ట్‌గా మరో కొనిన సినిమాలు సిద్ధంచేసుకున్నా.

**మీ బ్యానర్‌లో సొంతంగా సినిమా చేస్తున్నారే?**

నేను ఇంతకుముందు కూడ చేసినవి సొంత బ్యానర్‌లోనే.. నా కిష్టమైన వారితో నా బ్యానర్‌లో చేయటం హ్యాపీ .. నాంది సినిమా నా జోనర్ సినిమా.. బచ్చలమల్లి కూడ నా జోనర్ సినిమా. ఇలా నా కిష్టమైన కథలతో మనుషులతో చేయటం చాలా ఆనందంగా ఉంటుంది. దీనికి సుబ్బు దర్శకుడు.

**బచ్చలమల్లి.. ఎలాంటి కథ.. సీరియస్‌గా ఉంటుందా?**

90 దశంలోకి కథ చాలా ఆసక్తికరంఆ ఉంటుంది. కథ ప్రకారం సహజమైన లొకేషన్స్‌లోతీయాని అన్నవరం, తుని చుట్టుపక్కల విలేజ్‌ల్లో షూటింగ్ చేశాం.. మే 10 నుంచి సాగే సింగిల్ షెడ్యూల్‌లో సినిమాను పూర్తిచేస్తాం.

**పెద్ద నిర్మాతలే నిదానంగా చేస్తున్న రోజుల్లో మీరు స్పీడ్‌గా చేయటం శాటిలైట్ బిజినెస్ కూడ పొందటం ఎలా అన్పిస్తుంది?**

ఇక్కడ ఒక్కటే కొలమానం... సినిమాలు బాగా ఆడుతున్నాయి కనుక బిజినెస్ జరుగుతుంది.. ఇంతకంటే పెద్దనిర్మాతలు చిన్న చిత్రాలుఅనే తేడా లేదు.

**సహజంగా మీకు ఏ జోనర్ అంటే ఇష్టం?**

కమర్షియల్ సినిమా అంటే ఇష్టం. అందులో నాకు యాక్షన్ సినిమాలంటే మరీ ఇష్టం.. అవి నా సినిమాలోఉండేలా చూసుకుంటాను. అది కూడ కథ ప్రకారం ఉండాలి.

**చిన్న సినిమాలను తక్కువలో అవ్వగొట్టొచ్చు.. అనే టాక్ బయట ఉంది? కానీ మీ సినిమాలకు ప్రభాస్ సినిమాకు పనిచేసే కెమెరామెన్,సంగీత దర్శకుడిని తీసుకోవటానికి కారణం?**

సినిఆకు కథ, తర్వాత ముఖ్యమైంది ఫొటోగ్రఫీ... అది చక్కగా ఉంటేనే కంటికి ఇంపుగా ఉంటుంది.. రంగస్థలం, కోమాలి, సినిమాలుచూశాను.. సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉంది.. తను నాకు బాగా తెలుసు.. అందుకే నేను తీసుకున్నాను.అలాగే సంగీత దర్శకుడ కూడా ఎంపిక చేశాను. తను బిజీగా ఉన్నా,. నా కోసం చేస్తానని హామీ ఇచ్చారు.. ఇలా మంచి మనుషులతోకలిసి పనిచేయటం నాకు చాలా ఇష్టం... ప్రేక్షకులను కూడ ఆ ఫీలింగ్ ఉంటేనే కనెక్ట్ అవుతారు.. క్వాలిటీ పరంగా ఎక్కడాకాంప్రమైజ్ కాకుండా తీయగలుగుతున్నా.

**హాస్య మూవీస్‌కు ప్రత్యేకతగా మీరు ఏం చేయబోతున్నారు?**

హాస్య మూవీస్‌తో అన్ని మంచి సినిమాలు కొత్త కథలు తీయటమే ప్రత్యేకత.. పలు పెదనద సంస్థలు తీసినట్టే మా బ్యానర్‌లో మంచి కథాంశం.. కొత్త కథలు తీయాలనుకుంటున్నాం.. ఇప్పటి వరకు తీసినవి, అలాంటి కొత్త కథలే.. రేపు దర్శకుడు త్రినాధ్‌తో తీయబోయే సినిమా కూడ భిన్నమైన కథతో ఉంటుంది.

**ప్రస్తుతం తెలుగు సినిమా పాన్‌ఇండియా స్థాయికి చేరింది.. మీ బ్యానర్‌లో ఆ స్థాయి సినిమా ఉంటుందా?**

తప్పకుండా . పాన్‌ఇండియా హీరో, కథ లభిస్తేతప్పకుండా చేస్తా.. 2025లో తప్పకుండా చేస్తా.

**కొత్త సినిమాలు?**

అల్లరి నరేష్ సినిమా యాభైశాతం పూర్తయింది. సందీప్‌కిషన్, కిరణ్ అబ్బవరం సినిమాలున్నాయి.

**మీ బ్యానర్‌లోపెద్ద ప్రాజెక్టు ఎపుడు ఉండబోతుంది?**

వచ్చే ఏడాది తప్పకుండా పెద్ద హీరోతోచేయబోతున్నా.. అది ఎవరనేది సస్పెన్స్.

# వైభవంగా 4వ ఎడిషన్ 'గామా' అవార్డుల వేడుక

దుబాయ్‌లో ఎఫ్ఎం ప్రాపర్టీస్‌ప్రజెంట్స్ గామా తెలుగు మూవీ అవార్డులు 4వ ఎడిషన్ అంగరంగ వైభవంగా జరిగింది.. తాజాగా దుబాయ్‌లోని జబిల్ పార్క్‌లో ప్రతిష్టాత్మకంగా ఎఫ్ఎం ప్రాపర్టీస్ ప్రజెంట్స్ గామా అవార్డుల వేడుకలను అవార్డుల ఛైర్మన్ కేసరి త్రిమూర్తులునిర్వహించారు. 2021, 2022,2023లో విడుదలైన చిత్రాల నుంచి బెస్ట్ యాక్టర్, (మేల్,ఫిమేల్), బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్, బెస్ట్ సింగర్ (మేల్,ఫిమేల్), బెస్ట్ బ్యాగ్రౌండ్ స్కోర్,బెస్ట్ లిరిక్స్, బెస్ట్‌సెలబ్రిటీ సింగర్, వంటి 42 విభాగాల్లో అవార్డులను అందజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ప్రముఖులు హాజరయ్యారు. తెలుగుచిత్ర పరిశ్రమ నుంచి హీరోలు మంచు మనోజ్ ఉత్తమ నటుడిగా, నిఖిల్ సిద్ధార్థ, సందీప్ కిషన్,తేజ సజ్జ, ఆనంద్ దేవరకొండ, హీరోయిన్లు డింపుల్ హయతి, దక్ష నగార్కర్, ఆషిక రంగనాదన, నేహాశెట్టి,ఫరియా అబ్దుల్లా గామా అవార్డులు అందుకోవటమే కాకుండా అద్భుతమైన నృత్యప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఆస్కార్ అవార్డు అందుకున్న ఆర్ఆర్ఆర్ చిత్రానికి గానూ, మూవీ ఆఫ్ ది డికేడ్ అవార్డును చిత్రనిర్మాత డివివి దానయ్య అందుకున్నారు. జాతీయ పురస్కారం అందుకున్న పుష్ప ఉత్తమచిత్రంగా, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ చిత్రాలుగా పుష్ప, బ్రో, సీతారామం, గామా బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్‌గా దేవిశ్రీ ప్రసాద్, తమన్, హేష్ అబ్దుల్ వహాబ్, ఉత్తమ ఆల్బమ్‌గా సీతారామం, విశాల్ చంద్రశేఖర్, బెస్ట్ సింగర్స్‌గా అనురాగ కులకర్ణి, ధనుంజయ్, హారిక నారాయణ్,



ఎంఎల్ శృతి, మౌనిక యాదవ్, ట్రెండింగ్ సాంగ్‌కు, రఘు కుంచె గామా గద్దర్ మెమోరియల్ అవార్డు నల్లగొండ గద్దర్ నరసన్న, లెజెండరీ మ్యూజిక్ సంగీత దర్శకుడ కోటి అవార్డులను అందుకున్నారు.. 25 సంవత్సరాల సంగీత దర్శకురాలిగా ఎంఎం శ్రీలేఖ గామా పురస్కారం అందుకున్నారు. కార్యక్రమంలో గామా అవార్డుల సిఇఒ సౌరభ్, జ్యూరీ సభ్యులు మ్యూజిక్ డైరెక్టర్ కోటి, సీనియర్ దర్శకుడు విఎన్ ఆదత్య, మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం శ్రీలేఖ ఆధ్వరనయంలోసుమ, హైపర్ ఆది యాంకరింగ్ చేసిన ఈ కార్యక్రమంలో టాలీవుడ్ సింగర్స్‌తో పాటలు, హీరోయిన్ల డ్యాన్స్ పెర్ఫామెన్స్ ఆకట్టుకున్నాయి.



## 50 సెకన్ల యాడ్ కోసం రూ.5కోట్లు!

లేడీ సూపర్‌స్టార్ నయనతార.. తాజాగా ఒక కమర్షియల్ యాడ్స్‌లో నటించేందుకు ఓకే చెప్పిందని తెలిసింది..అయితే కేవలం 50 సెకన్ల యాడ్‌లో కన్పించేందుకు ఏకంగా రూ.5 కోట్లు రెమ్యూనరేషన్ అందుకుంటున్నట్టుగా సమాచారం. అంతేకాదు ఏడాదిపాటు ఆ కంపెనీకి ప్రమోషన్‌లో అమ్మడి ఫొటోలు, వీడియోల్లో కన్పించనుంది.. యాడ్ చిత్రీకరణ స్టార్ట్ అయినట్టు తెలిసింది. లేడీసూపర్‌స్టార్‌గా సౌత్ ఇండియన్ భాషల్లో అనినంటా కూడ ఎంతో క్రేజ్‌ను సొంతం చేసుకుందీ అమ్మడు.

# 'తలకోన' రిలీజ్ డేట్ ఫిక్స్



అక్షర క్రియేషన్స్ పతాకంపై నగేష్ నారదాసి దర్శకత్వంలో దేవర శ్రీధర్‌రెడ్డి (చేవెళ్ల) నిర్మాతగా అప్సరరాణి ప్రధాన పాత్రలోరూపొందిన సస్పెన్స్‌థ్రిల్లర్ తలకోన.. ఈచిత్రం అన్ని హంగులు పూర్తిచేసుకుని మార్చి 29న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా చిత్ర నిర్మాత శ్రీధర్‌రెడ్డి మాట్లాడారు. క్రైమ్ థ్రిల్లర్‌తో సాగే ఈ కథాంశం మొత్తం ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండబోతోందని అన్నారు. అయితే ఫారెస్ట్ అనగానే కేవలం ప్రకృతి అందాలేకాదు. అందులో ఇంకో కోణం ఉందన్నారు. అదే విధంగా పాలిటిక్స్, మీడియాను సైతం మిక్స్‌చేసి చూపించటం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రకృతిలో ఏమేమి జరుగుతాయో తెలిపే ప్రయత్నం కూడా చేశామన్నారు.. అందుకు తగ్గ టీమ్‌ను, టెక్నికల్ టీమ్ కూడ సినిమాకు తీసుకోవటం జరిగిందన్నారు. అలాగే థ్రిల్లింగ్ సస్పెన్స్‌తో మార్చి 29న ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిపారు. ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశీస్తున్నానని పేర్కొన్నారు. దర్శకుడు నగేష్ నారదాసి మాట్లాడుతూ, అప్సర రాణి నటించిన వెరైటీ స్టోరీ అన్నారు. తలకొనలో షూటింగ్ అద్భుతంగా జరిగిందని తెలిపారు.

# '1920 భీమునిపట్నం'

కంచర్ల ఉపేంద్ర, అపర్ణాదేవి, హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం '1920 భీమునిపట్నం'. అవార్డు చిత్రాల దర్శకుడు నరసింహ నంది దర్శకత్వంలో ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్చుతరావు నిర్మిస్తున్న చిత్రం చిత్రీకరణ రాజమహేంద్రవరం పరిసరాల్లో జరుపుకుంటోంది... ఈ మధ్యనే రామోజీ ఫిల్మ్ సిటీలోషూటింగ్ ప్రారంభించుకుని అక్కడేపది రోజులపాటు చిత్రీకరణ జరుపుకున్న ఈచిత్రం యూనిట్ రాజమండ్రికి వెళ్లి అక్కడి పరిసరాల్లో



హీరోహీరోయిన్ల మధ్య వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈసందర్భంగా నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడారు.. ఈచిత్రంలోని సీతారాం, సుజాత పాత్రలమధ్య నడిచే ప్రేమకథను దర్శకుడు అద్భుతంగా తెరకెక్కిస్తున్నారని తెలిపారు. కథానుసారం సంగీతం, ఫొటోగ్రఫీ ప్రాణంగా నిలుస్తాయన్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా సంగీతం అందిస్తుండటం ఓ హైలెట్ అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య పోరాట నేపథంలో చక్కటి భావోద్వేగాల మధన నడిచే కథతో ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్టు తెలిపారు. పాత్రలన్నీ సహజంగా ఉంటాయని తెలిపారు. నిజజీవితంలో జరిగిన కొన్ని ఘటనలను ప్రేరణగా తీసుకుని ఆసినిమాను చేస్తున్నామని తెలిపారు. అప్పటి బ్రిటీషు ప్రభుత్వ పోలీసు అధికారి పాత్రలో హీరో కంచర్ల ఉపేంద్ర నటిస్తున్నట్టు తెలిపారు.. స్వాతంత్ర్య సమరయోధుడి కుమార్తె పాత్రలో హీరోయిన్ అపర్ణాదేవి నటిస్తున్నారని తెలిపారు. సమావేశంలో హీరో కంచర్ల ఉపేంద్ర, హీరోయిన్ అపర్ణాదేవి మాట్లాడారు.

19-3pg5.qxd:19-3pg5.qxd 01/01/01 6:13 AM Page 1



# సిఎఎ విధివిధానాలు.. ఒక పరిశీలన

గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, పంజాబ్‌లో 13జిల్లాలలో నిసిస్తున్న అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌నుండి హింసించబడిన ముస్లిమేతర మైనారిటీలను హిందువులు, సిక్కులు, జైనులు,బౌద్ధులు హోంశాఖ ప్రకటన ప్రకారం రూపొందించబడిన నియమాలు ప్రకారం భారతీయ పౌరస్తవం కోసం దరఖాస్తు చేసుకోండి అని చెబుంది. ఈ నోటిఫకేషన్‌ను చాలా మంది పౌరసత్వ సవరణ చట్టం సిఎఎ సవరించిన సంస్కరణగా చెప్పారు. సిఎఎ పేరుతో ప్రజలను తప్పుదారి చాలా ప్రచారాలు మొదలయ్యాయి. నిశిత పరిశీలన అయితే పూర్తిగా భిన్నమైన కథను చెబుతుంది.

హోంశాఖ ఆర్డర్ 1955లో ఆమోదించిన పాత పౌరసత్వ చట్టం ప్రకారం జారీ చేయబడింది. సిఎఎ 2019 ప్రకారం కాదు. పైన పేర్కొన్న చట్టం ప్రకారం జిల్లాల 2018లో కూడా ఇదే విధమైన ప్రకటన జారీ చేయబడింది. 1955 చట్టం ప్రకారం, ఒక వ్యక్తి సహజత్వం లేదా రిజస్టేషన్ ద్వారా కూడా పౌరుడిగా మారవచ్చు. పౌరసత్వం కోసం ఇతర ప్రమాణాల మాదిరిగా కాకుండా, సహజత్వం కింద పౌరతసత్వం కోసం, భారతీయ సంతతి, జననం లేదా భారతీయ మూలం యొక్క అవసరాలు లేవు. ముందు 12 నెలల పాటు తప్పని సరిగా భారతదేశంలో నివసించాలి. అలాగే, ఈ 12 నెలలకు ముందు. ఆ వ్యక్తి పౌరసత్వం కోసం దరఖాస్తు చేయడానికి ముందు 13 నెలలపాటు తప్పనిసరిగా భారతదేశంలో నివసించాలి. అలాగే,ఈ 12 నెలలకు ముందు, ఆ వ్యకి 14సంవత్సరాలలో మొత్తం 11 సంవత్సరాలు భారతదేశంలో నివసిస్తూ ఉండాలి.మనం ఏం తెలుసుకోవాలి అంటే హోంశాఖ ప్రకటనను హిందూ-ముస్లిం డిబేట్‌గా చూపడానికి ప్రయత్నిస్తున్నవారు ఉద్దేశపూర్వకంగా సహజీకరణ పౌరసత్వంలోని కొన్ని ముఖ్యమైన అంశాలను దాచడానికి ప్రయత్నిస్తున్నారు. పైన పేర్కొన్న జిల్లాల్లో నివసిస్తున్న మూడు దేశాలకు చెందిన ముస్లిమేతరులను భారత ప్రభుత్వం

## పౌరసత్వంపై కేంద్ర హోంశాఖ ప్రకటన సారాంశం..

అధికారికంగా ఆస్పష్టమైన ఆధారాలతో పీడించబడిన మైనారిటీల కోసం సహజీకరణ ఎంపిక అందుబాటులో లేదు. పైన పేర్కొన్న జిల్లాల్లో నివసిస్తున్న మూడు దేశాలకు చెందిన ముస్లిమేతరులను భారత్ ప్రభుత్వం అధికారికంగా స్పష్టమైన ఆధారాలతో పీడించి బడిన మైనారిటీలుగా గుర్తించింది. పొరుగు దేశాలలో ఉన్న పరిస్థితుల ఆధారంగా, కొద్దిమంది హిందూ మైనారిటీల కోసం సహజీవన ప్రక్రియలో ప్రత్యేక ఏర్పాటు చేయబడింది. మతపరమైన హింసను ఎదుర్కొంటున్న పై కమ్యూనిటీలు తమ ప్రాణాలను, గౌరవాన్ని కాపాడుకోడానికి సరిహద్దు దాటవలసి వచ్చినందున ఈ మినహాయింపు అందించబడింది. అలాగే, భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే చట్టపరమైన వలసదారులకు, అన్ని నియమాలు ఒకే విధంగా ఉంటాయి. ముస్లింలు, ముస్లిమేతరులు అనే తారతమ్యం లేదు పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్తాన్ నుండి ముస్లింలు కూడా అందరిలాగే చట్టపరమైన మార్గాల ద్వారా భారతీయ పౌరులు కావచ్చు. సిఎఎ కింద అందించబడిన మినహాయింపులు పైన చెప్పిన ముస్లిం శరణార్థులకు అందుబాటులో ఉండవని గుర్తుంచుకోవాలి. సిఎఎ 2019 కాదు 1955 చట్టం. ఇది సిఎఎ బ్యాక్‌డోర్ ఎంట్రీ వంటి అన్ని కుట్ర సిద్ధాంతాలకు సరైన సమాధానం.

నోటిఫికేషన్ ప్రకారం, మూడు దేశాలకు చెందిన మైనారిటీలు మాత్రమే ప్రస్తుతం భారతదేశంలో చట్టబద్ధంగా పౌరసత్వం పొందగలరు. ఉదాహరణకు,దీర్ఘకాలిక వీసాలపై వచ్చినవారు. యాదృచ్ఛికంగా,దరఖాస్తు చేస్తున్నవారిలో ఎక్కువ మంది దీర్ఘకాలిక వీసాపై ఉన్నవారు. వారు భారతదేశంలోని 14 సంవత్సరాలలో 11 సంవత్సరాల నివాస అవసరాన్ని కూడా నెరవేర్చవలసి ఉంటుంది. (సిఎఎ 2019 ప్రకారం కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే కాకుండా)మయన్మార్‌లోని రోహింగ్యాలను భారతదేశంలో స్థిరపడనివ్వడం లేదని ఒక వర్గం ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. పాకిస్థాన్ కేస్ స్టడీ దీనికి సంబంధించిన సందేహాలను తొలగిస్తుంది. అధికారికంగా, 55,000 మంది రోహింగ్యాలు నేడు పాకిస్తాన్‌లో నివసిస్తున్నారు.చాలా మంది కరాచీలోని అర్కనాబాద్ పరిసరాల్లో ఉన్నారు. 1962లో బర్మాలో సైనిక అణచివేత పాలన అధికారంలోకి వచ్చిన తర్వాత, వాస్తవానికి 300,000 మంది వరకు ఉండే ఈ రోహింగ్యా కుటుంబాల్లో చాలా మంది కరాచీకి వచ్చారు. పాకిస్తాన్ చేరుకుని అర్ధశతాబ్దం గడిచినా, కరాచీలోని రోహింగ్యాలు ఇప్పటికీ పౌరసత్వం పొందలేకపోయారు. గత మూడేళ్లలో జనవరి 1,2017 నుండి ఆగస్టు 3, 2020 వరకు 2,063 మంది పాకిస్తానీయులతో సహ మొత్తం 2,664 మంది విదేశీయలకు భారత పౌరసత్వం మంజూరు చేయబడింది. భారత పౌరసత్వం పొందేందుకు మిగిలిన 601 మంది ఇతర 42 దేశాలకు చెందిన వారు అని ఆర్టీఐ దరఖాస్తుపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ కథనం స్పష్టం చేసినట్లుగా, పౌరసత్వం కోసం హోంశాఖ నోటిఫికేషన్, సిఎఎ 2019 మధ్య ఎటువంటి సంబంధం లేదు. ధృవీకరించబడని వార్తలకు ప్రతిస్పందించే సమయంలో సామాన్య ప్రజలు సంయమనం పాటించాలి, సంక్షోభస మయంలో ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి. అన్నింటి కంటే, ఇతర మార్గాల ద్వారా మనపై ఒత్తిడి చేయడంలో విఫలమైనందున మనదేశం లోపల నుండి బలహీనపడాలని పొరుగు దేశాలు కోరుకుంటున్నాయి.

**-ఇన్షావార్సీ ఫ్రాంకోఫోన్, జర్నలిజం అధ్యయనం, జామియా మిలియా ఇస్లామియా.**



## బీహార్‌లో లోక్‌సభ సీట్ల పంపకం ఖరారు
## బిజెపి 17, జెడియు16, చిరాగ్ ఐదు

**పాట్నా, మార్చి 18:** బీహార్ లోక్‌సభ స్థానాలకు సంబంధించి ఎన్డీయే మిత్రపక్షాలమధ్య సీట్ల పంపకం ఖరారయింది. బిజెపి 17 స్థానాల్లో పోటీచేస్తుంటే బీహార్‌లో అధికారంలో ఉన్న జనతాదళ్ యునైటెడ్ 16 స్థానాలు, చిరాగ్‌పాశ్వాన్ ఆధ్వర్యంలోని ఎల్జేపి ఐదుస్థానాల్లో పోటీ చేస్తుంది. అలాగే మాజీ సిఎం జితన్‌రామ్ మాంజి హుందూస్థాన్ అవామ్‌మోర్చా, ఉపేంద్ర కుష్వాహా ఆర్ఎల్లెమ్ పార్టీలు చెరొక స్థానంలో పోటీచేస్తాయి. బీహార్‌లోని మొత్తం 40 స్థానాల్లో ఎన్నికలు పోల్‌షెడ్యూలు విడుదలచేసిన 40 రోజుల పాటు కూడా కొనసాగుతుంది. ఏడు విడతల్లోను 40 స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘంప్రకటించింది. బీహార్‌లో నెలకొన్న రాజకీయ అనిశ్చితి, ఇతరత్రా శాంతిభద్రతల సమస్యల కారణంగా ఈసీ ఈ నిర్ణయం ప్రకటించింది. ముందుగా రాష్ట్రాలనుంచి అభిప్రాయాలను తీసుకున్న తర్వాతనే ఎన్నికల సంఘం దశలవారీగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేసింది.

## హెడ్‌కానిస్టేబుల్ కాల్పుల్లో టీచర్ మృతి

**లక్నో, మార్చి 18:** పరీక్షల విధుల్లో ఉన్న స్కూలు టీచర్‌ను సెక్యూరిటీ విధుల్లో ఉన్న పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గన్‌తో కాల్పులు జరిపి చంపేసాడు. మద్యం సేవించి ఉన్న ఆ పోలీస్ పొగాకు ఇవ్వనుందుకుగాను టీచర్‌ను హత్యచేసాడు. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫరానగర్‌లో ఈదారుణం జరిగింది.వారణాసికి చెందిన విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ ఉపాధ్యాయులు కలిసి పోలీస్‌భద్రత మధ్య బోర్డు హైస్కూలు పరీక్షల జవాబు పత్రాలను పలు కాలేజిలకు వాహనంలో తరలించారు. ఆదివారంరాత్రి చివరిగా ముజఫర్ నగర్‌లోని కాలేజికి వాటిని తెచ్చారు. అయితే వాహనంలో ఉన్న పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ చందర్‌ప్రకాష్ మద్యం సేవించి ఉన్నాడు. ప్రభుత్వ ఉపాధ్యాయుడైన ధర్మేంద్రకుమార్‌ను పొగాకు అడిగాడు. ఆ టీచర్ ఇవ్వకపోవడంతో వారిమధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో తన వద్ద ఉన్న సర్వీస్‌గన్‌తో ధర్మేంద్రకుమార్‌పై కాల్పు లు




జరిపాడు. తీవ్రంగా గాయపడిన అతడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మరోవైపు ఉపాధ్యాయుడు ధర్మేంద్రకుమార్‌పై కాల్పులు జరిపి హత్యచేసిన పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ చందంప్రకాష్‌పై పోలీసులు కేసు నమోదు చేసారు. ఏం జరిగిందన్న అంశంపై వాహనంలో ఉన్న మిగిలిన వారిని కూడా ప్రశ్నించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

# మళ్లీ అతడే అధ్యక్షుడు..

## 24 యేళ్లుగా అధికారంలోనే పుతిన్!
## గూఢచారి నుంచి అధ్యక్షుడి వరకు..

**మాస్కో, మార్చి 18:** ప్రధానిగా, అధ్యక్షుడిగా కలిపి గత 24 యేళ్లగా అధికారంలో కొనసాగుతోన్న పుతిన్.. ఈ పదవీకాలం పూర్తయితే రష్యాను సుదీర్ఘకాలం పాలించిన నేతగా రికార్డు సృష్టించనున్నారు. ఒకే పార్టీ లేదా వ్యక్తి దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగడం ప్రజాస్వామ్య దేశాల్లో అరుదు. కానీ, పలు దేశాల పాలనా పగ్గాలు ఎక్కువకాలం కొందరి చేతుల్లోనే ఉండిపోతున్నాయి. తాజాగా జరిగిన రష్యా అధ్యక్ష ఎన్నికల్లో 87 శాతం ఓట్లతో పుతిన్ భారీ విజయం సాధించడం కూడా ఈ కోవలోనే వస్తుంది. తాజా ఫలితంతో మరో ఆరేళ్ల పాలనను ఆయన చేతుల్లోనే ఉంచుకోనున్నారు. గత 24 యేళ్లుగా అధికారంలో (ప్రధానిగా, అధ్యక్షుడిగా కలిపి) కొనసాగుతోన్న ఆయన.. ఈ పదవీకాలం పూర్తయితే రష్యాను సుదీర్ఘకాలం పాలించిన నేతగా రికార్డు సృష్టించనున్నారు. ఈ నేపథ్యంలో ఓ గూఢచారి నుంచి సుదీర్ఘకాలంగా దేశాన్ని పాలిస్తూ ఎదురులేని నేతగా పుతిన్ ఎదిగిన క్రమాన్ని పరిశీలిస్తే..

**ఎందరో దేశాధినేతలు మారినా..** పుతిన్ రష్యా పాలనా పగ్గాలు చేపట్టినప్పటి నుంచి పలు దేశాల్లో అనేకమంది పాలకులు మారారు. 24 యేళ్ల పుతిన్ అధికార ప్రస్థానం.. ఎనిమిది ఆస్ట్రేలియన్ పార్లమెంటరీ పర్యాయాలకు సమానం. అంటే.. అక్కడ మూడుసార్లు పాలకపక్షం మారగా, ఎనిమిది మంది ప్రధానులను చూసింది. అమెరికాలో ఐదుగురు అధ్యక్షులు



మారారు. ఈ రెండున్నర దశాబ్దాల్లో బ్రిటన్‌కు ఏడుగురు వేర్వేరు ప్రధానులు వచ్చారు. భారత్‌లోనూ ముగ్గురు ప్రధానులు మారగా, మన్మోహన్‌సింగ్, నరేంద్రమోడీ పదేళ్ల చొప్పున అధికారంలో ఉన్నారు.

**గూఢచారి నుంచి అధ్యక్షుడి వరకు..** న్యాయశాస్త్రం పూర్తి చేసిన పుతిన్.. 1975లో రష్యా గూఢచార సంస్థ కెజిబిలో చేరారు. 1991లో రాజకీయ ప్రవేశం చేసిన ఆయన.. సెయింట్ పీటర్స్ బర్గ్ డిప్యూటి మేయరగా బాధ్యతలు చెపట్టారు. 1998లో రష్యా సెక్యూరిటీ సర్వీసెస్‌కు అధిపతిగా అప్పటి అధ్యక్షుడు బోరిస్ యెల్సిన్ నియమించారు. 1999లో అప్పటి ప్రధానమంత్రిని తొలగించిన యెల్సిన్.. 46 యేళ్ల పుతిన్‌ను ఆ స్థానంలో భర్తీ చేశారు. ఆ తర్వాత కొన్ని నెలలకే ఆయన రాజీనామా చేయడంతో తాత్కాలికంగా అధ్యక్ష బాధ్యతలను పుతిన్ చేపట్టారు. అనంతరం 2000లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో గెలవడంతోపాటు రెండోసారి ఆ బాధ్యతల్లో కొనసాగారు. రాజ్యాంగం ప్రకారం.. వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా కొనసాగే అవకాశం లేకపోవడంతో 2008లో ప్రధాని పదవి చేపట్టారు. ఈ సమయంలోనే అధ్యక్ష పదవీకాలాన్ని ఆరేళ్లకు పెంచుతూ రాజ్యాంగ సవరణ చేశారు. మళ్లీ 2012లో మరోసారి అధ్యక్ష పగ్గాలు చేపట్టిన పుతిన్.. 2018లో నాలుగోసారి ఎన్నికయ్యారు. తాజా (2024 ఎన్నికల్లో) గెలుపుతో ఐదోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న ఆయన.. మరో ఆరేళ్లు పాలించేందుకు సిద్ధమయ్యారు.

ఇలా 1999లో తొలిసారి రష్యా పాలనా పగ్గాలు చేపట్టిన పుతిన్.. గత 24 యేళ్లుగా ఆ దేశ ప్రధానిగా, అధ్యక్షుడిగా కొనసాగుతూనే ఉన్నారు. ఈ పూర్తి పదవీకాలం అధికారంలో కొనసాగితే.. 29 యేళ్లు సోవియట్‌ను పాలించిన జోసెఫ్ స్టాలిన్‌ను (1924 నుంచి 1953) అధిగమిస్తారు. దాంతో 200 యేళ్లలో సుదీర్ఘకాలం రష్యాను పాలించిన నేతగా పుతిన్ రికార్డు సృష్టించనున్నారు.

## నేను సోనియా గాంధీతో భేటీ కాలేదు..
## అది రాహుల్ పొలిటికల్ స్టంట్ : అశోక్ చవాన్

**ముంబయి, మార్చి 18:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తావించిన సీనియర్ లీడర్ని తాను కాదని బిజెపినేత, రాజ్యసభఎంపి అశోక్ చవాన్ అన్నారు. రాజీనామా తర్వాత తాను సోనియా గాంధీతో భేటీ కాలేదని స్పష్టం చేశారు. ముంబయిలో జరిగిన భారత్ జోడో న్యాయ్ యాత్ర ముగింపు కార్యక్రమంలో రాహుల్ మాట్లాడుతూ ఇక్కడ నేను పేర్లు ప్రస్తావించ దలుచుకోలేదు. మహారాష్ట్రకు చెందిన ఒక సీనియర్ నేత కాంగ్రెస్‌ను వీడారు. ఆయన మా అమ్మతో మాట్లాడుతూ సోనియాజీ వారితో పోరాడే శక్తి నాకు లేదు. నేను జైలుకు వెళ్లాల నుకోవడం లేదు. ఇలా మాట్లాడుతున్నందుకు సిగ్గుగా అనిపిస్తోంది అని కన్నీటిపర్యంతమ య్యారు అని అన్నారు. ఈ వ్యాఖ్యలు అశోక్ చవాన్‌ను ఉద్దేశించే అని వార్తలు వచ్చాయి. దీనిపై ఆయన వీడియో సందేశం విడుదల చేశారు. ఆయన చెప్పింది నా గురించే అయితే ఆ మాటలు నిరాధారమైనవి. నేను రాజీనామా చేసేవరకు ఆ విషయం ఎవరికీ



తెలీదు. నా నిర్ణయం ప్రకటించేవరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలోనే పని చేశాను. నేను సోనియాగాంధీతో భేటీ కాలేదు. నేను ఆమెతో మాట్లాడి, కన్నీరు పెట్టుకున్నానన్నది నిరాధారమైనవ్యాఖ్య. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రకటనలు చేశారు అని ఆ వార్తలను తోసిపుచ్చారు. ఇదిలాఉంటే, ఈ మాజీ సిఎంపై పలు కేసులున్నాయి.ఆదర్శ్‌హౌసింగ్ సొసైటీ కుంభకోణంలో ప్రమేయముందన్న ఆరోపణలతో 2010లో సిఎం పదవికి రాజీనామా చేశారు.

## ఆప్‌నేత సత్యేందర్ జైన్‌కు సుప్రీంలో చుక్కెదురు



**న్యూఢిల్లీ, మార్చి 18:** మనీలాండరింగ్ కేసులో ఆప్ నేత సత్యేందర్ జైన్ సాధారణ బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టేసింది. ఇప్పటికే మధ్యంతర బెయిల్‌పై బయట ఉన్న ఆయన్ను వెంటనే లొంగిపోవాలని న్యాయమూర్తులు బేలా ఎం త్రివేది, పంకజ్ మిథాల్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. లొంగి పోయేందుకు వారం రోజుల గడువు ఇవ్వాలంటూ జైన్ న్యాయ వాది చేసిన అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. వైద్య కారణాతో 2023 మే 26న జైన్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. వైద్య కారణాలతో 2023 మే 26న జైన్‌కు మధ్యంతర బెయిల్ మం జూరు చేసిన అత్యున్నత న్యాయస్థానం దానిని పొడిగిస్తూ వచ్చింది. 2015-16 సమయంలో జైన్ సంస్థలకు హవాలా నెట్‌వర్క్ ద్వారా పలు షెల్ కంపెనీల నుంచి సుమారు రూ.4.81 కోట్లు ముట్టినట్లు ఇడి దర్యాప్తులో గుర్తించింది. ఈ క్రమంలో ఆయన కుటుంబానికి చెందిన రూ.4.81 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్‌చేసింది. 2022 మే 30న ఆయన్ను అరెస్టు చేసింది.

## బంగారం స్మగ్లింగ్ కేసులో నేపాల్ మాజీ స్పీకర్

**ఖాట్మండు, మార్చి 18:** నేపాల్ ప్రతినిదుల సభ సీనియర్‌సభ్యుడు, అధికార పార్టీకి చెందిన ఎంపి మాజీ స్పీకర్ కృష్ణబహాదూర్ మహారాను పోలీసులు అరెస్టుచేసారు. భారీ ఎత్తున బంగారం స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న కేసుల్లో మాజీ స్పీకర్‌ప్రమేయం ఉందని పోలీసులు నిర్ధారించారు. ప్రధాని పుష్పకమాల్‌దహల్‌ప్రచండ అధికార నేపాల్ కమ్యూనిస్టుపార్టీ మవోయిస్టు సెంటర్‌కు చెందిన కీలక నాయకుడు. కపిలవాస్తు జిల్లాలోని పకాడి వద్ద ఆయన్ను అరెస్టుచేసారు. అక్కడినుంచి భైరాహవా ఎయిర్‌పోర్టునుంచి రాజధానికి తీసుకు వచ్చారు. రాజధానికి చేరినవెంటనే 65 ఏళ్ల మహారాను నేపాల్ పోలీసులు సిఐబి విభాగం అదుపులోకి తీసుకుంది. ఇందుకు సంబంధించి మహారా పై కేసు నమోదయిందని, ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో నివేదికను అటార్నిజనరల్ కార్యాలయానికి పంపించామని తెలిపారు. మహారా రిమాండ్‌ను పొడిగించేందుకు ఆయన్ను కోర్టులో హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. నేపాల్ డిప్యూటీ ప్రధాని హోంమంత్రి రబీ లమిచానే మాట్లాడుతూ భారీ ఎత్తున బంగారం స్మగ్లింగ్‌పై విచారణ కమిషన్‌లోభాగంగానే అరెస్టుజరిగిందని కమిషన్‌కుహైకోరుప్ట మాజీ చీఫ్‌జడ్జి నేతృత్వంలో విచారణ నివేదికను కూడా అందచేసారని తెలిపారు. మాజీ స్పీకర్ మహారాతోపాటు నేపాల్ పోలీస్ చీఫ్, కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ నేపాల్ యుఎంఎల్ నాయకుడు సర్బేంద్ర ఖనాల్‌లను విచారించాలని కూడా సిఫారసులు చేసింది. విచారణ కమిషన్ నివేదికను



ప్రధానికి పంపించారు. అంతేకాకుండా విచారణకమిషన్ సిఫారసులు అమలుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనితో వెంటనే విచారణను ప్రారంభించిన సిఐబి నేపాల్ మాజీ స్పీకర్‌పై వేటువేసింది. ముందుగా మోటార్ బైక్ బ్రేక్‌షూస్ లో ఉంచి 60 కిలోల బంగారాన్ని రవాణాచేసారని, తొమ్మిది కిలోల బంగారాన్ని ఈసిగరెట్లలో ఉంచి రవాణాచేసినట్లు కమిషన్ నివేదికలో పొందుపరిచింది. మహారా కుమారుడు రాహుల్ కూడా తొమ్మిది కిలోల బంగారం స్మగ్లింగ్‌లోఅనుమానితుడుగా ఉన్నారు. అంతేకాకుండా గత ఏడాది రాహుల్‌ను సిఐబి అరెస్టుచేసింది. తండ్రీకొడుకులిద్దరూ కూడా చైనా బంగారం స్మగర్లుగా కొనసాగుతున్నట్లు సిఐబి గుర్తించింది. గత ఏడాది దీపేష్ పున్ అనే వ్యక్తినిఅరెస్టుచేసి 60.716 కిలోల బంగారం స్మగ్లింగ్‌కేసు నమోదుచేసింది. వెంటనే స్వాధీనం కూడాచేసుకుంది. దీపేష్ వాస్తవానికి ఆల్ నేపాల్ నేషనల్‌ఫ్రీ స్టూడెంట్స్‌యూనియన్ ప్రధానకార్యదర్శిగా ఉన్నారు. స్మగ్లింగ్‌లో కింగ్‌పిన్‌గా ఉన్న దావా చిరింగ్‌కు అత్యంత సన్నిహితుడని తేల్చారు.

## కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేల అనర్హతపై స్టేకు సుప్రీం నిరాకరణ



**న్యూఢిల్లీ, మార్చి 18:** హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేలపై ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ విధించిన అనర్హత వేటుపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీనిపై దాఖలైన పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం అసెంబ్లీ స్పీకర్‌కు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా దీనిపై స్పందన తెలియజేయాలని కోరింది. ఆరుగురు ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ కోర్టు పరిధిలో ఉన్నందున అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనేందుకు ఓటుహక్కును వినియోగించుకునేందుకు వారిని అనుమతించకూడదని స్పష్టం చేసింది. ఈ ఆరు స్థానాలో ఉప ఎన్నికలు నిర్వహించాలని ఇసి ప్రకటించిన నేపథ్యంలో దానిపై స్టే విధించే అంశాన్ని పరిశీలించాల్సి ఉందని తెలిపింది. తదుపరి విచారణను మే 6కు వాయిదా వేసింది. సార్వత్రిక ఎన్నికల కోసం ఇటీవల షెడ్యూల్ ప్రకటించిన ఎన్నికల సంఘం హిమాచల్‌ప్రదేశ్‌లో అనర్హత వేటు పడిన ఆరుస్థానాల్లో ఉప ఎన్నిక చేపట్టేందుకు సిద్ధమైంది. ఇందుకు మే 7నుంచి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ప్రకటించింది. గత నెలలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో పార్టీ విప్ ధిక్కరించి ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారు. వీరిపై ఫిబ్రవరి 29న స్పీకర్ అనర్హత వేటు విధించారు. దీనిపై వారంతా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మరోవైపు ఎమ్మెల్యేలపై వేటుతో అసెంబ్లీలో కాంగ్రెస్ సంఖ్యాబలం 40 నుంచి 34కి పడిపోయింది.

## ఢిల్లీ జల్‌బోర్డు కేసులోనూ.. ఇడి సమన్లకు కేజ్రీవాల్ డుమ్మా



**న్యూఢిల్లీ, మార్చి 18:** దేశ రాజధాని లోని నీటి మండలిలో అవకతవకలకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ క్రమం లోనే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సమన్లు జారీచేయగా, విచారన్‌కు ఆయన గైర్హాజరయ్యారు. ఈ కేసులో సోమవారం ఇడి కార్యాలయానికి వచ్చి వాంగ్మూలం ఇవ్వాలని సిఎంకు ఆదివారం సమన్లు జారీచేశారు. అయితే వీటిపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందిస్తూ, నోటీసులు చట్టవ్యతిరేకమని ఆరోపించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి దర్యాప్తు సంస్థలతో కేజ్రీవాల్‌ను టార్గెట్ చేసిందని దుయ్యబట్టింది. సోమవారం విచారణకు సిఎం హాజరుకారని వెల్లడించింది. కానీ మనీ లాండరింగ్ చట్టం కింద కేజ్రీవాల్‌కు సమన్లు జారీ అయిన రెండోకేసు ఇది. ఇప్పటికే ఢిల్లీ మద్యం కేసులో ఆయనపై అభియోగాలు రాగా, ఇడి పలుమార్లు నోటీసులు జారీచేసింది. అవి న్యాయ విరుద్ధమైనవిగా పేర్కొంటూ విచారణకు సిఎం గైర్హాజరయ్యారు. ఈ వ్యవహారంపై కోర్టులో విచారణ పెండింగ్‌లో ఉంది. ఈ క్రమంలోనే ఈ నెల 21న దర్యాప్తు సంస్థ ఎదుట హాజరుకావాలని ఇడి ఇటీవల తొమ్మిదో సారి సమన్లు పంపింది.

## అఫ్ఘానిస్థాన్‌లో పాక్ వైమానిక దాడులు: 8 మంది మృతి

**కాబుల్, మార్చి 18:** ఆఫ్ఘానిస్థాన్‌లో పాక్ సైన్యం సోమవారం వైమాణిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 8మంది మరణించినట్లు తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ తెలిపారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఆరుగురు పిల్లలు ఉన్నట్లు వెల్లడించారు. పాక్ సరిహద్దుకు సమీపంలోని పక్టికా ప్రావీన్సుల్లో పాక్ దాడులకు పాల్పడిందని పేర్కొన్నారు. ఈ అటాక్స్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఇవి తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని అభివర్ణించారు. ఇటీవల పాక్‌భూ భాగంలోనూ దాడులు జరగ్గా ఏడుగురు పాక్ సైనికులు మరణించారు. దీనికి తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటామని ఆ దేశ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే అఫ్ఘన్ భూభాగంపై పాక్ దాడులకు పాల్పడడం విశేషం.2021లో తాలిబన్ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టినప్పటి నుంచి పాక్, ఆఫ్ఘానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఆఫ్ఘాన్‌లోని ఉగ్రవాదులు తరచూ తమపై దాడులకు పాల్పడుతున్నాయని పాక్ ఆరోపిస్తున్నది. అలాగే పాక్‌లో ఉన్న తెహ్రీక్-ఇ-తాలిబన్ వంటి ఉగ్రవాద సంస్థలు ఆఫ్ఘాన్ సరిహద్దుల్లో పనిచేస్తున్నాయి. 2022లోనూ పాక్ దాడి చేయగా 47 మంది చనిపోయినట్లు తాలిబన్లు ప్రకటించారు. దీంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



## బాలికపై డిఎస్‌పి లైంగిక దాడి: కేసు నమోదు, అరెస్టు

**గువాహతి, మార్చి 18:** తన ఇంట్లోపనిచేసే మైనర్ యువతిపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులు రావడంతో డిఎస్‌పి స్థాయి అధికారిని అసోం పోలీసులు అరెస్టు చేసారు. గోలాఘాట్‌జిల్లాలో లచిత్‌బోర్ఫుఖన్ పోలీస్ అకాడమిలో డిఎస్‌పిగా పనిచేస్తున్న కిరణ్‌నాథ్ అని పోలీసులు చెప్పారు. ప్రాథమికంగా కేసు నమోదుచేసిన పోలీసులు ముందురోజు సాయంత్రం ఆయన్ను అరెస్టు చేసారు. 15 ఏళ్ల బాలిక తనను అనేక పర్యాయాలు లైంగికంగా వేధించాడని, తన ఇంట్లోనే బంధించి తనను హింసించే వాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. బాలిక కుటుంబసభ్యులు ఈ సమాచారంతో పోలీసులకు ఫిర్యాదుచేయడంతో ఐపిసి 376 లైంగిక దాడి, 506 నేరపూరితంగా భయకంపితులనుచేయడం, పోక్సో చట్టం సెక్షన్ ఆరు కింద కేసునమోదు చేసినట్లు డిజిపి జిపిసింగ్ తెలిపారు. ఆధారాలు లభించడంతో కిరణ్‌ను అరెస్టు చేసారన్నారు. బాలిక ఆమె తల్లితండ్రులనుంచి వాంగ్మూలం సేకరించిన తర్వాత దర్యాప్తును వేగవంతంచేసినట్లు డిజిపి తెలిపారు.

## బెంగాల్ కొత్త డిజిపిగా వివేక్ సహాయ్



**కోల్‌కత్తా, మార్చి 18:** పశ్చిమబెంగాల్‌కు కొత్త డిజిపిని నియమించారు. సీనియర్ ఐపిఎస్ అధికారి వివేక్ సహాయ్‌ను కొత్త డిజిపిగా బెంగాల్‌ప్రభుత్వం నియమించింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు డిజిపిని మార్చిన సంగతి తెలిసిందే. సాయంత్రం ఐదు గంటల్లోపు ముగ్గురు సీనియర్ల జాబితాను అందించాలని కూడా ఎన్నికల సంఘం ఆదేశించింది. వీటితో ప్రస్తుత డిజిపి రాజీవ్ మల్లిక్‌ను తప్పించి ఆయన స్థానంలో సహాయ్‌ను నియమించారు. 1988 బ్యాతచ్ ఐపిఎస్ అధికారి అయిన సహాయ్ పలు విభాగాల్లోపనిచేసి సమర్థుడిగా పేరు తెచ్చుకున్నారు. కాగాప్రస్తుత డిజిపి రాజీవ్‌మాలిక్ 2016 అసెంబ్లీ ఎన్నికలు, 2019లోక్‌సభ ఎన్నికల సమయంలో కూడా విధులనుంచి తప్పించారు. ఆయనపై ఎన్నికల్లో అనేక వివాదాస్పద ఫిర్యాదులు రావడంతో ఈసారి కూడా మమతా ఆయన్ను డిజిపి హోదానుంచి తప్పించారు. ఆయన్ను ఇన్ ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ శాఖకు తరలించారు.

## 'ప్రమాణస్వీకారానికి జైలు నుంచి పార్లమెంటుకు తీసుకెళ్లండి': ఢిల్లీ కోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 18:** మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్‌కు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ నేత సంజయ్‌సింగ్ ప్రస్తుతం జైల్లో ఉన్న సంగతి తెలిసిందే. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన ఆయనను ప్రమాణస్వీకారం కోసం మార్చి 19న తీహాడ్ జైలు నుంచి పార్లమెంటుకు తీసుకెళ్లాలని ఢిల్లీ కోర్టు ఆదేశించింది. ఇందుకు అవసరమైన భద్రత కల్పించాలని జైలు అధికారులకు సూచించింది. రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేయడం కోసం 19,03,2023న నిందితుడిని పార్లమెంటుకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేయండి. అది పూర్తయిన తర్వాత జైలుకు సురక్షితంగా తీసుకురండి' అని తీహాడ్ జైలు సూపరింటెండెంట్‌కు ప్రత్యేక న్యాయమూర్తి ఎంకె. నాగ్‌పాల్ ఆదేశాలు జారీ చేశారు. ఆ సమయంలో సంజయ్‌సింగ్ మొబైల్ వాడకుండా చూ




డడంతో పాటు ఇతర నిందితులు, సాక్షులు, మీడియాతోనూ సంభాషించకుండా చూడాలని అందులో పేర్కొన్నారు. కేవలం అతడి న్యాయవాది, కుటుంబసభ్యులతో మాత్రమే మాట్లాడేందుకు అనుమతిచ్చారు. ఇదిలా ఉంటే, ఆప్ నేత సంజయ్‌సింగ్ రాజ్యసభపదవీకాలం ఈ యేడాది జనవరి 27తో ముగిసింది. ఈ క్రమంలోనే సంజయ్‌ని ఆమ్ ఆద్మీపార్టీ రెండోసారి ఎంపిగా నామినేట్ చేసింది. అయితే ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించి నమోదైన సిబిఐ కేసు ఆధారంగా దర్యాప్తు చేస్తోన్న ఇడి, సంజయ్ సింగ్‌ను గతేడాది అక్టోబర్ 4న అరెస్టు చేసింది.

19-3pg6exHMNWJQE.qxd:19-3pg6exHMNWJQE.qxd 01/01/01 7:03 AM Page 1



# ప్రధాని మోడీని ఆంధ్రకు ఎలా ఆహ్వానించారు?

## - ఎన్డీఏ కూటమి పేదలకు వ్యతిరేకం - మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్



**అనంతపురం, మార్చి 18 ప్రభాతవార్త బ్యూరో** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పదేళ్లలో ఆంధ్రకు చేసిందేమీ లేదు. రాష్ట్ర హక్కులకు భంగం కలిగించే విధంగా కర్ణాటకలో అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మించడానికి నిధులు ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎలా ఆహ్వానించారని మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్ ప్రత్యేకంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ప్రశ్నించారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చిలకలూరిపేటలో ప్రజాగళం పేరుతో నిర్వహించిన సభ తీరును తప్పు బట్టారు.

రాబోయే ఎన్నికల్లో ఎన్డీఏ కేటమికి 400 ఎంపి సీట్లు వస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం మార్చే స్తుందని డాక్టర్ శైలజానాథ్ విమర్శించారు. రాష్ట్ర విభజన హామీలను గురించి ప్రధాని మోదీ ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. అయితే సభలో ప్రధానిమోదీ తెలుగు మాట్లాడిన మాటలకే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు చప్పట్లు కొట్టారని రాష్ట్ర విభజన హామీలను గురించి ఏం మాట్లాడకపోయినా స్పందించ లేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర విభజన హామీలు, రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులపై కేంద్రాన్ని అడిగే నోరు ఇక్కడ లేదా..? ఎందుకోసం బిజెపితో టిడిపి, జనసేనలు పొత్తులు పెట్టుకున్నాయని

డాక్టర్ శైలజానాథ్ ప్రశ్నించారు. ఎన్డీయే కూటమి పేదలకు వ్యతిరేకమని రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని ఆయన వెల్లడించారు.

# సామాజిక న్యాయం కొనసాగాలంటే వైఎస్సార్సీతోనే సాధ్యం

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మార్చి 18, ప్రభాతవార్త :** గత ప్రభుత్వాలు వెనుకబడిన వర్గాలను ఓటు బ్యాంకుగా చూశాయేతప్ప సామాజిక న్యాయం పాటించలేదని, నేటి సిఎం జగన్మోహనరెడ్డి పరిపాలనలో అన్ని వర్గాలకు సముచిత స్థానం లభించి సామాజిక న్యాయం అమలు జరుగుతోందని జగ్గయ్యపేట సిట్టింగ్ ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోని పెనుగంచిప్రోలు కంఠమనేని ఫంక్షన్ హాలులో సోమవారం జరిగిన నియోజకవర్గ యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. టిడిపి ప్రభుత్వం బిసిలను కేవలం ఓటు బ్యాంక్‌గానే పరిగణించిందన్నారు. యాదవులను చంద్రబాబు మోసం చేశారని, జగన్మోహనరెడ్డి మాత్రం రాజ్యసభ సీటు ఇవ్వటమే కాకుండా అన్ని పదవుల్లో బిసిలకు సముచిత స్థానం కల్పించారన్నారు. రాష్ట్రంలో పేరెన్నికగన్న పెనుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మవారి దేవాలయ కమిటి చైర్మన్ పదవిని తాను యాదవులకే కేటాయించానని గుర్తుచేశారు. మాజీ ఎంఎల్ఏ శ్రీరాం తాతయ్య పదేండ్లు అధికారంలోవున్నా యాదవులకు ఏమి న్యాయం చేశారని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో బిసిలకు సముచిత స్థానం కల్పించిన వారిని గుర్తించి వారికే అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ యాదవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సోమవారం పార్టీలో చేరిన నేతలతో నారా లోకేష్

# మంగళగిరిని గోల్డ్‌హబ్‌గా తీర్చిదిద్దుతా

## - స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం: నారా లోకేష్

**అమరావతి, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరి నియోజకవర్గంలో టిడిపిలోకి వలసల పరంపర కొనసాగుతోంది..సోమవారం తాజాగా పట్టణ ప్రముఖ బిసి నేత ఆకురాతి నాగేంద్రం సహా 200 కుటుంబాలు లోకేష్ సమక్షంలో పార్టీలోచేరారు. ఉండవల్లిలోని నివాసంలో జరిగిన ఈకార్యక్రమంలో నేతలందరికీ పసుపుకండువాలు కప్పి లోకేష్ పార్టీలోకి ఆహ్వానించారు.. నాగేంద్రంతోపాటు గోలి నాగార్జున, కొల్లి వెంకరమణ, కాసుల వేణు, కాటాబత్తుల విజయ్, పెంటపాటి రవి, మునగాల శ్రీనివాస్, వద్ది వసంత, ఆకురాతి ఎను, చీపురివెంకటేశ్వరరావు, నాగులపల్లి వెంకటరత్నం పార్టీలో చేరారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడారు. బంగారు నగల పేరు చెబితే మంళగిరి గుర్తొచ్చేవిధంగా మంగళగిరి ప్రాంతాన్ని గోల్డ్‌హబ్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు.. మంగళగిరిలో స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకుంటామని తెలిపారు.. కోవిడ్ సమయంలో నియోజకరవర్గ ప్రజలకు అనేక విధాలుగా సేవ చేశామని, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ 29 సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామని తెలిపారు. గతంలో మంగళగిరికి ఐటి కంపెనీలు తీసుకొచ్చామని, మళ్లీ అధికారంలోకి వచ్చాక పెద్దఎత్తున ఐటి కంపెనీలను తీసుకువచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానని తెలిపారు. చేనేతల ను అన్నివిధాలా ఆదుకుంటామని తెలిపారు. నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నందం అబద్ధయ్య, తమ్మిశెట్టి జానకీదేవి, దామర్లరాజు, షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, జగ్గారపు రాము, మంద్రు రాముడు, చిలకా వెంకటేశ్వర రావు, గుంటి నాగరాజు, వంగర రమేష్, కాశిన కొండలు, వడిశ నరేష్ పాల్గొన్నారు.



# ప్రజలకు అత్యంత దగ్గరగా సేవలను నిర్వహిస్తున్నాం

## మళ్లీ భారీ నమెజార్టీతో అధికారాన్ని చేపడతాం: సిఎం జగన్

**విజయవాడ,మార్చి 18,ప్రభాతవార్త:** ప్రజలకు అత్యంత దగ్గరగా వెళ్ళి క్షేతస్థాయిలో వారికి సేవలందించే బాధ్యతను అయిదేళ్ళ ప్రభుత్వ పాలనలో అత్యంత అంకితభావంతో నిర్వహిస్తున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.ప్రజల నమ్మకానికి, ఆకాంక్షలకు అనుగుణంగానే మన తాజా ఎన్నికల ప్రణాళిక ఉంటుందన్నారు.ప్రజల పొత్తులో మనం ఉన్నాం,వారి సహకారంతోనే అత్యధికంగా మేజార్టీతో మనం తిరిగిగెలుస్తున్నామన్నారు. వైనాట్175 మన లక్ష్యమన్నారు,ఎన్ని కూటములు ఎదురొచ్చినా ప్రజల అండతో మనం అధికారం చేపడతామన్నారు.ముఖ్యమంత్రి అధ్యక్షతన సీఎం క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్సీపీ రీజినల్ కో ఆర్డినేటర్లు సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు.ఎన్నికల ప్రణాళిక రూపకల్పనకు సంబంధించి పలు సూచనలను,వారి నుంచి తీసుకున్నారు.బస్సు యాత్ర రూపకల్పన,రూట్ మ్యాప్ ఇతరంశాలను సమావేశంలో కీలకంగా ప్రస్తావించారు.పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం విషయంలో చురుగ్గా వ్యవహరించాలన్నారు. ఎన్నికల షెడ్యూల్డు వలన మనకు ప్రజల దగ్గరకు వెళ్ళే వెసులుబాటు వచ్చిందన్నారు.ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి సచివాలయ పరిధిలోని ఇంటింటిని సందర్శించాలి, ప్రజల ఆశీర్వాదం తీసుకోవాలన్నారు. 21 రోజుల పాటు ఎన్నికల ప్రచారంలో భాగంగా తన మేమంతా సిద్ధం తన బస్సు యాత్ర జరుగుతుందన్నారు.21జిల్లాల్లో బహిరంగ సభలో తాను పాల్గొంటానన్నారు.ఆ వెంటనే తాను ఎన్నికల ప్రచార కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొంటామని తెలిపారు.ప్రజలు మన ముందుంచే ప్రతి అంశంపైన మన దృష్టి ఉండాలన్నారు.నవరత్నాలను కొనసాగిస్తునే మెరుగైన రీతిలో మనం ఈ ఎన్నికలల్లో మెనిఫెస్టోను అమలులోకి తీసుకుని వస్తా మన్నారు. కేవలం మన ప్రణాళిక ఎన్నికల వరకు పరిమితం కాలేదన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను 99శాతం వరకు అమలు చేసామన్నారు.ఈ సారి అదే రీతిలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసే దిశలో ఎన్నికల ప్రణాళిక ఉంటుందన్నారు.మనకు మేనిపెస్టో ఒక బైబిల్,భగవద్గీత,ఖురాన్‌తో సమానమన్నారు. అత్యంత బాధ్యతతో మన ఎన్నికల ప్రణాళికలో పొందుపరిచిన అంశాలను అమలు చేస్తామన్నారు. విపక్షాల కూటమి ఎన్నో కుట్రలు చేస్తోందని, వాటిని మనం సమర్ధవంతంగా ఎదుర్కో వాలన్నారు. అబద్దాలు చెబుతారు.అభూత కల్పనలు చేస్తారు.ప్రత్యక్షంగా ఒక జాతీయ పార్టీతో జతగడతారు.పరోక్షంగా మరో జాతీయ పార్టీతో జతగడతారు.వాళ్ళు ప్రజలకు ఏమీ చేస్తారో చెప్పరు.

# ప్రధాని సభలో పోలీసుల వైఖరిపై సమగ్ర విచారణ చేపట్టాలి

## - ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన జనసేన - ఖాళీ పాస్‌లు జారీ చేశారంటేనే యంత్రాంగం తీరు అర్ధమవుతోంది - పవన్ కృషికారణంగానే మూడు పార్టీల 'కూటమి' ఏర్పాటు

## - రాష్ట్రంలో ఇక వైఎస్సార్సీ టైం అయిపోయింది

## - మీడియా సమావేశంలో 'జనసేన' రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

**అమరావతి, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం పాల్గొన్న 'ప్రజాగళం' బహిరంగ సభలో పోలీసు శాఖ నిర్లక్ష్య వైఖరిఅడుగడుగునా కన్పించిందని, గతంలో ఎన్నడూ లేనట్టుగా ప్రధాని పాల్గొన్న సభలో ఇచ్చినకీలక పాస్‌ల మీద కనీసం ఎవరి పేరు మీద జారీ అయినయందో వారిపేరుగానీ, వివారలు లేకుండానే ఖాళీవి జారీ చేశారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు.. అధికారులు సంతకాలు చేసి ఇచ్చేశారంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలన్నారు.. ఇది పోలీసుశాఖ, జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికార యంత్రాంగం తప్పిదమని మనోహర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జనసేనపార్టీ కేంద్ర కార్యాలయంలోమీడియాతో మాట్లాడారు... ప్రధాని సభ జరుగుతున్న సమయంలోనూ భద్రతా వైఫల్యాలు, జనాన్నికంట్రోల్ ఏసే చర్యలు ఎక్కడా పోలీసు శాఖ చేపట్టలేదని అన్నారు. దీనిపై సోమవారం సాయంత్రంమే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాద చేయటం జరిగిందన్నారు.. ప్రధాని సభలో పోలీసుల నిర్లక్ష్య వైఖరిపై సమగ్ర విచారణ జరగాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. ప్రధానమంత్రి పాల్గొన్న సభలో ఇంతటి తీవ్రమైన తప్పిదాలు జరగటం ఎపుడూ లేదన్నారు. సభా ప్రాంగణం అంతా పోలీసులచేతిలోనే ఉన్నప్పటికీ వారుమాత్రం పట్టనట్టు వ్యవహరించారని అన్నారు. దీంతోనే పదేపదే సభకు అంతరాయం కల్గిందని మనోహర్ చెప్పారు.



సోమవారం 'జనసేన' కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న నాదెండ్ల మనోహర్

**ఇది ఒక మేలు కలయిక:** 2020 జనవరిలో అమరావతి రైతులు పవన్‌కళ్యాణ్‌ను కలిసి వైపిసి ప్రభుత్వంచేస్తున్న దాష్టీకాలను చెప్పిన సమయంలో వారి వెతలు తెలిపేందుకు మొదటిసారి ఢిల్లీ వెళ్లామని అన్నారు. అపుడే రాష్ట్రంలో విపక్షాల ఓట్లు ఒకే తాటిపైకి తేవాలనే సంకల్పంతోకూటమి పొత్తు కోసం ఢిల్లీ పెద్దలతోపవన్‌కళ్యాణ్ మాట్లాడారని తెలిపారు. విపక్షాల ఓటు చీలకుండా ఉంటేనే వైపిసి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించగలమనే రాజకీయ వ్యూహంతోనే పవన్‌కళ్యాణ్ మూడు పార్టీలను ఒకే వేదికపై తీసుకురాగలిగారని అన్నారు.. ఇది రాష్ట్ర భవిష్యత్‌కోసం, ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిషనయత్‌కోసం 4 సంవత్సరాలుశ్రమించి పవన్‌కలిపిన కూటమి పొత్తు అని అన్నారు. విపక్షాలన్నీ ఒకే వేదికపైకి వచ్చిన మేలు కలయిక అని చెప్పారు. ఇది కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో ఘనవిజయంసాధించబోతోందని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలకుకూటమికి ఓటు వేయాలని నిర్ణయించుకున్నాని అన్నారు. 'ప్రజాగళం' సభలో ప్రధాని మోడీ చెప్పినట్టుగా కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడటం ద్వారా మాత్రమే ఎపి ప్రగతి పరుగులుతీస్తుందని అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారుతోనే నవ ఆంధ్రప్రదేశ్ సాధ్యం అని మనోహర్ పేర్కొన్నారు.. కచ్చితంగా కేంద్రంలో 400 సీట్లతో ఎన్డీయే ప్రభుత్వం రావాలని అన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోనూ అవినీతిలో కూరుకుపోయిన వైపిసి పాలన పోవాలన్నారు.. అన్ని శాఖల్లోనూ జరుగుతున్న అవినీతి మీద జనసేన పార్టీ ఎప్పటికపుడు వివరాలు బయటపెడుతూనే ఉందన్నారు. విద్యాశాఖ దగ్గర నుంచి ఇసుక, మద్యం, వలంటీర్లు, సలహాదారులు ఇంకా దొరికిన కాడికి అవినీతి చేసిన వైపిసి ప్రభుత్వంలో మంత్రులు ఎంత అవినీతి చేస్తునానరనో ప్రధాని మోడీ చెప్పారని అన్నారు.. వైపిసి పాలన ఎంత అక్రమాల్లో కూరుకుపోయిందో వివరించారని అన్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో ప్రజలుఎన్డీయేకు ఓటు వేయాలని నిర్ణయం తీసుకున్నారని అన్నారు. పవన్‌కళ్యాణ్ చెప్పినట్టు వచ్చే ఎన్నికల్లో ధర్మానిదే విజయం అని నాదెండ్ల వ్యాఖ్యానించారు.

# ప్రధాని 'ప్రజాగళం' సభలో పోలీసుల నిర్లక్ష్యం

## - ఎన్నికల సంఘానికి ఎన్డీయే నేతల ఫిర్యాదు

**అమరావతి, మార్చి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి, జనసేన, బిజెపిల ఉమ్మడి 'ప్రజాగళం' సభకు రాష్ట్రం నలుమూల నుంచి అశేష ప్రజానీకం హాజరైందని, ఈ సభకు ప్రధాని మోడీ తోపాటు టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి హాజరయ్యారని, కాగా ఈసభలో పోలీసులు నిర్లక్ష్య వైఖరి అవలంభించారని కూటమికి సంబంధించిన ఎన్డీయే నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.. ప్రజాగళంసభకు భద్రతా ఏర్పాట్లు చేయాలని



మీడియాతో మాట్లాడుతున్న వర్ల రామయ్య, చిత్రంలో బిజెపి నేత పాతూరి, జనసేన నేత 'బండ్రెడ్డి' తదితరులు

రాష్ట్ర డిజిపికి ఎన్డీయే నేతలు లేఖ రాశారని అయినా ప్రధాని మోడీ హాజరైన సభకు నిరంతరం అంతరాయాలు వస్తున్నా పోలీసులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారని లేఖలో పేర్కొన్నారు.. ఈ విషయంపై సోమవారం ఎన్డీయే నేతలు వర్లరామయ్య, పాతూరి నాగభూషణం, చిల్లపల్లి శ్రీనివాసరావు, బుచ్చిరాంప్రసాద్, షేక్ బాజీ, బండ్రెడ్డి రామకృష్ణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కలిసి ఫిర్యాదుచేశారు.. అనంతరం టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య మీడియాతో మాట్లాడారు.. సభను భగ్నం చేయాలని నలుగురు పోలీసు అధికారులు కంకణం కట్టుకున్నారని అనాననరు.. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం , పోలీసుశాక బరితెగించి వ్యవహరిస్తోందని పేర్కొన్నారు.. చట్టంతో పనిలేదు.. తమ విధి విధానాలంటే గౌరవం లేదని అన్నారు. ఎన్డీయే ఆధ్వర్యంలోనిర్వహించిన ప్రజాగళం సభకు సాక్షాత్తూ భారత ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారని తెలిపారు. ఈసభకుమేం ఊహించిన దానికంటే లక్షలాది మంది కదిలి వచ్చారని, ఈ సభకు కావాల్సి న భద్రతా ఏర్పాటు చేయండి అని, ఈనెల 12న తేదీన రాష్ట్ర డిజిపికి టిడిపి నుంచి లేఖ పంపించామని రామయ్య తెలిపారు.. కానీ నిమ్మకు నీరెత్తినట్టు పోలీసులు కూర్చొని , సభను ఛిన్నాభిన్నం చేసేందుకు కుట్రపట్టారన్నారు. మేం ఎంత చెప్పినా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించలేదని, విద్యుత్, సౌండ్ బాక్సుల స్తంభాలపైకి ఎక్కి అభిమానులు, కార్యకర్తలు ఎక్కితే,, వారిని దింపేందుకు సాయంచేయమని మేం, మా వలంటీర్లు పోలీసువారిని కోరినా పట్టించుకోలేదన్నారు. ప్రొటోకాల్ కూడ ఉల్లంఘించి విద్యుత్ స్తంభాలు దిగాలిని స్వయంగా ప్రధాని విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. ప్రధాని సభ అనుకున్నారో దారిన పోయే దానయ్య సభ అనుకున్నారో మాకు అర్థం కాలేదన్నారు. పల్నాడు ఎస్పీ అనవసరంగా ఖాకీ చొక్కా వేసుకున్నారని, వైసిపి కార్యకర్తగా పల్నాడు ఎస్పీ వ్యవహరించారని అన్నారు.. సభకు భగ్నం చేసేందుకు శాయశక్తులా ఎస్పీ పనిచేశారన్నారు.. లక్షన్నర ప్రజలు వస్తారని ఇంటెలిజెన్స్ వాళ్లు అనుకున్నారని, ఇంటెలిజెన్స్ డిజి కంకణం కట్టుకున్నారనానరు. ప్రధాని ప్రసంగించే సబలో మైక్ అంతరాయం కావటం ఏంటని? ప్రశ్నించారు.. ప్రధాని మాట్లాడుతుంటే కరెంట్ పోవటం ఎపుడైనా ఉందా? అని ప్రశ్నించారు.. ప్రధాని ప్రసంగంలో 11 నిముషాలు కరెంట్ పోవటం ఏంటని నిలదీశారు.

# మోడీ మెగా రోడ్‌షోకు ముందు బాంబు బెదరింపు!

**చెన్నై, మార్చి 18:** దక్షిణాది రాష్ట్రాలే లక్ష్యంగా ప్రధానిమోడీ శరవేగంగాప్రచారం నిర్వహిస్తుంటే మరోపక్క బాంబు బెదిరింపులు కూడా ఎదురవుతున్నాయి. గడచిన కొద్దిరోజులుగా కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాల్లో మోడీ సుడిగాలిపర్యటనలు చేస్తున్నారు. ఎన్డీయేకి 400 సీట్లు ఇవ్వాలని మోడీప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉంటే సోమవారం తెలంగాణ, కర్ణాటక తమిళనాడులో మోడీ ప్రచారం నిర్వహిం చారు. తదనంతరం కోయంబత్తూరులో భారీ రోడ్‌షో నిర్వహించారు. మోడీ రోడ్‌షో నేప థ్యంలో బాంబు బెదిరింపులు వచానచయి. దీనితోపోలీసులు కోయం బత్తూరులోభారీ భద్రత ఏర్పాటుచేసారు. ముందు మోడీ రోడ్‌షోకు పోలీసులు అనుమతి నిరాకరించారు. తర్వాత మద్రాసు హైకోర్టు అనుమతివ్వడంతో మోడీ రోడ్‌షో నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు ఈ రోడ్‌షోకు తరలివచ్చారు. కోయంబత్తూరుపర్యటనకు కొద్ది గంటలముందే బాంబు బెదిరింపులు వచ్చాయి. దీనితో కోయంబత్తూరు విమానా శ్రయంలోకూడా ఐదంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటుచేసారు. సిఐఎస్ఎఫ్; సిఆర్‌పిఎఫ్, స్థానిక పోలీసులు ఇతర విభాగాల సిబ్బంది సమగ్ర తనిఖీల తర్వాతమోడీ రోడ్‌షో జరిగింది. మెట్టుపళయం వద్దప్రారంభించిన రోడ్‌షో ఆర్ఎస్‌పురం దగ్గర ముగిసింది. తర్వాతకన్యాకుమారిలో జరిగిన బహిరంగసభలో మోడీ పాల్గొన్నారు. గతంకంటే ఈసారి దక్షిణాదిరాష్ట్రాలపైనే ఎక్కువ ఫోకస్ పెంచారు. బిజెపి అంటే ఉత్తరాదిపార్టీ అన్న అపద్రను పోగొట్టుకోవడంకోసం మోడీ ఎక్కువ సార్లు ఈ ఐదు రాష్ట్రాల్లోనే పర్యటనలుచేస్తున్నారు. దక్షిణాదిలో బిజెపికి మొదటినుంచి బలం తక్కువగానే ఉంది. కేవలం కర్ణాటక మినహా మరెక్కడా పాలనలో ఉన్న దాఖలాలు లేవు. అందుకోసమే మోడీ ఈసారి ఎలాగైనా దక్షిణాదిలో ఎక్కువస్థానాలు గెలిచేలక్ష్యంతో రోడ్‌షోలు భారీగా ఏర్పాటుచేసారు.




# పిఆర్సీపై ఉద్యోగ సంఘాలతో కమిషన్ భేటీ

## ప్రతిపాదనల సాధ్యాసాధ్యాలపై వివరణ

## 20 నుండి 26 వరకూ జరగనున్న సమావేశాలు

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండో వేతన సవరణ విషయమై అన్ని శాఖల ఉద్యోగ సంఘాలతో పీఆర్సీ కమిషన్ సమావేశాలు నిర్వహించనుంది. ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకూ ఆరు రోజుల పాటు జరపనుంది. హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణారావు భవన్‌లోని పీఆర్సీ కమిషన్ కార్యాలయంలో ఈ భేటీలు జరగనున్నాయి. దీనికి సంబంధించి ఆయా సంఘాలకు చైర్మన్ నోట్ పంపించారు. ఏ సంఘం ఏ రోజు, ఏ సమయానికి హాజరవ్వాలనే వివరాల షెడ్యూల్‌ను ఆ నోట్‌లో పేర్కొన్నారు. తొలి దశలో ఆయా ఉద్యోగ సంఘాలతో పీఆర్సీ చైర్మన్ శివశంకర్, సభ్యులు రామయ్య సమావేశమవుతారు. సంబంధిత సంఘాల నేతలు సమర్పించిన ప్రతిపాదనలు, వాటి అమలుచర్చించనున్నారు. కాగా పీఆర్సీకి సంబంధించి సూచనలు, సలహాలు తదిర వాటి ప్రతిపాదనలు సమర్పించేందుకు ఈ నెల 4వ తేదీ తుది గడువు ముగిసింది. వీటికి సంబంధించి మొత్తంగా 3 వేలకు పైగా సంఘాల నుండి పీఆర్సీ కమిషన్‌కు ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో కొన్ని సంఘాలతో కమిషన్ భేటీ కానుంది. కాగా వివిధ ఉద్యోగ సంఘాల నుండి ప్రధానంగా కనిష్ట వేతనం 35 వేల రూపాయల నుండి గరిష్టంగా 2,99,100 రూపాయలకు పెంచడంపై ప్రతిపాదనలు అందాయి. అదేవిధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ పద్దతిని కొనసాగించాలని, ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీన్‌ను ఇప్పుడున్న 6/12/18/24 స్థానాలలో 5/10/15/20-25లుగా ఇవ్వడం, ఇంటి అద్దె బత్యాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 27 శాతంగా, 2 లక్షలకు పై జనాభా కలిగిన మున్సిపల్ కార్పొరేషన్‌లో 18.5 శాతంగా 50 వేల కంటే ఎక్కువగా, 2 లక్షల కంటే తక్కువ జనాభా కలిగిన మండల కేంద్రాల్లోన 14 శాతం, అలాగే మిగిలిన ప్రాంతాల్లో 11.5 శాతం అద్దె చెల్లించాలని సూచించాయి.

# కృష్ణా బేసిన్ అవసరాలు తీర్చాకే నీరు తరలించాలి




సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీమంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి.కె సమరసింహారెడ్డి తదితరులు

## తెలంగాణకు అన్యాయం చేసిన బ్రిజెష్‌కుమార్ ట్రిబ్యునల్

## మాజీమంత్రి డికె సమరసింహారెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** కృష్ణా బేసిన్ అవసరాలు పూర్తిగా తీర్చిన తరువాతనే ఇతర నదీబేసిన్‌లోని ప్రజల అవసరాలు తీర్చాలని బ్రిజెష్‌కుమార్ ట్రిబ్యునల్ నిర్ణయాల వల్ల తెలంగాణకు అన్యాయం చేసి పెన్నా బేసిన్‌లోని ఇతర రాష్ట్రాలకు లాభం చేస్తున్నారని మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి.కె సమరసింహారెడ్డి ఆరోపించారు. సోమవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ గత పదేళ్ల కెసిఆర్ పాలనలో కృష్ణానదిపై పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను నిర్మించకపోవడంతో ఈరోజు అత్యంత తక్కువ వాటా పొందిన తెలంగాణ ఎక్కువ నీటిని వాడుకొందని కృష్ణా రివర్‌బేసిన్ యాజమాన్యం ఆరోపణలు చేసే పరిస్థితి తలెత్తినదని సమరసింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. హంద్రీనీవాకు నీళ్ల తీసుకొని పోతామని పెన్నా ఉపనది కుందూరుకు కృష్ణానది మళ్ళించినారని అక్కడితో ఆగకుండా సోమశిలప్రాజెక్టు ఎత్తుపెంచారని ఆయన అన్నారు. వంద టింఎంసిల కృష్ణానది జలాలు పెన్నాబేసిన్‌లోని కందలేరు చేరుతున్నదని ఇక్కడి ప్రజలు తాగునీటి అవసరాల కోసం తీసున్న నీటిని ఎక్కువగా వాడినారని అనడం భావ్యం కాదని అన్నారు. జూరాల ప్రాజెక్టు ద్వారా 17.84టింఎంసిల నీటిని ఉపయోగించి లక్షా 85వేల ఎకరాలు సాగు చేయాల్సి ఉండగా ఇప్పటికి లక్షా ఐదువేల ఎకరాలకు మించి నీరు రావడంలేదని ఖమ్మం, నల్లగొండ, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ప్రజల దాహార్తి కోసమే మిగితా ఆయకట్టుకు నీరు ఇచ్చుకోలేక పోతున్నామని ఇలాంటి పరిస్థితిని కృష్ణారివర్‌బోర్డు పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా తెలంగాణ కృష్ణానదినీటిని అధికంగా వాడుకొందని అనడం ఖండిస్తున్నామని అన్నారు.కృష్ణానదిపై పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకొని తర్వగా పూర్తిచేయాలని తెలంగాణకు నదిపరివాహక ప్రాంతంకు ఉండే హక్కును వినియోగించుకొనేలా కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుకు డిమాండ్ చేయాలని ఆయన కోరారు. బ్రిజెష్‌కుమార్ ట్రిబ్యునల్ చూపిన 811టిఎంసిలలో 64శాతం నీళ్ల తెలంగాణకు వాటా దక్కాలని ఆయన కోరారు. తెలంగాణ వాళ్లు ఎక్కువ నీళ్ల వాడుకున్నారని కేంద్రజలసంఘం, కేంద్రజలశక్తీ మంత్రిత్వశాఖ, కెఆర్ఎంబి ఆరోపణలు బాధకరమని వెంటనే వాటిని వాపస్ తీసుకోవాలని సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా నీటి పంపాకాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పెన్నాబేసిన్‌కు నీళ్ల తరలించేందుకు దోహదపడిన 29 అధికారులను రెవెన్యూమినిస్టర్‌గా నేను సస్పెండ్ చేశానని ఉమ్మడి రాష్ట్రంలోనే తెలంగాణ హక్కుల పరిరక్షణకు పూనుకన్నానని ఇప్పుడు కృష్ణానది జలాల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాశ్వతంగా నీటిహక్కులు పొందేందుకు చర్యలుచేపట్టి భవిష్యత్ తరాలకు న్యాయం చేయాలని ఆయన సూచించారు. వందరోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేయాల్సి నదానికంటే ఎక్కువ పనులు చేశారని కీర్తించారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్నరాష్ట్రంలో క్రమశిక్షణగా వ్యవహరిస్తూ ప్రజా సంక్షేమం, అబివృద్ధిని సమానంగా పరిగెత్తిస్తు న్నారని చెప్పారు. అఖిలభారత కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడు కోండరెడ్డి మాట్లాడుతూ 2014నుంచి కృష్ణానది కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని దీనికి గత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కారణమని ఆరోపించారు. రాజోలిబండ నుంచి పాద యాత్ర చేసిన కెసిఆర్ ఆ సమస్యను పరిష్కరించడానికి ముఖ్యమంత్రిగా కనీస చొరవచూపలేదని దుయ్య బట్టారు. బ్రిజెష్‌కుమార్ కుమార్ ట్రిబ్యునల్ నిర్ణయాలు సరిగాలేవని ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి వాటిని ప్రశ్నించాలని కోరామని ఆయన స్పందించకపోతే తెలంగాణ,ఆంధ్ర,రాయలసీమరైతాంగ ప్రయోజనం కోసం మేం పోరాటం చేశామన్నారు.

19-3pg7exHMNWJQE.qxd:19-3pg7exHMNWJQE.qxd 01/01/01 7:10 AM Page 1



# బిఆర్ఎస్, బిజెపి కుట్రలను ఛేదించే సమర్థుడు సిఎం రేవంత్

## ప్రలోభపెట్టి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది కెసిఆర్ కాదా?: పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** బిఆర్ఎస్, బిజెపి కుట్రలకు బలికావడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతకానివాడు కాదని దెబ్బకు దెబ్బ తీస్తాం మా ప్రభుత్వాన్ని ఐదేళ్లు ఎలా కొనసాగించుకోవాలో మాకు తెలుసు అని పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ పార్టీ పిరాయింపులపై బిఆర్ఎస్ తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అన్నారు. పదేళ్ళలోల విచ్చలవిడిగా ఫిరాయింపులను ప్రోత్సహించింది కెసిఆర్ కాదా అని ఆయన ప్రనశ్నించారు. కాంగ్రెస్, టిడిపి, బిఎస్పీపి, చివరకుసిపై ఎమ్మెల్యేలను కూడా ప్రలోభపెట్టి బిఆర్ఎస్‌లో చేర్చుకోలేదా అని నిలదీశారు. తెలంగాణ పునర్నిర్మాణం పేరుతో శాసనసభ్యులను చేర్చుకున్నది మీరు కాదా రాంమోహన్‌రెడ్డి అడిగారు. పదేళ్ళలో మొత్తం 39 మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను బిఆర్ఎస్‌లోకి చేర్చుకున్నారు అని చరిత్రను వివరించారు. 2014లో 23మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్నారు. ఇందులో 12మంది టిడిపి నుంచి ఐదుగురు కాంగ్రెస్ నుంచి వైసిపి నుంచి 3, బిఎస్పీ నుంచి 2సిపిఐ నుంచి 1ని చేర్చుకున్నారని గణాంకాలతో వివరించారు. కెటిఆర్, హరీశ్‌రావు, ప్రతిపక్ష ఎమ్మెల్యేల ఇళ్ళ చుట్టు తిరిగి ప్రలోభపెట్టినారని ఆరోపించారు.

తలసాని శ్రీనివాస్‌కు పార్టీ నుంచి రాజీనామా చేయకుండానే మంత్రి పదవి ఇచ్చారు కదా అని గుర్తు చేశారు. కాంగ్రెస్‌లో గెలిచిన సబితా ఇంద్రారెడ్డికి మంత్రి పదవి ఇవ్వలేదా అప్పటి స్పీకర్లు మధుసూధనచారీ, పోచారం శ్రీనివాసరెడ్డిలు అనర్హత పిటిషన్లపై విచారణ జరపలేదని ఏలాంటి చర్యలు తీసుకోలేదని రాంమోహన్ అన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఫిరాయింపులద్వారా చేర్చుకోవాలని ఎప్పుడు కూడా మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరుకోలేదని ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు గౌరవం ఇచ్చాం,వారు కోరగానే అపాయింట్‌మెంట్ కూడా సిఎం ఇచ్చారని అయితే ఈ ప్రభుత్వంను కూల్చివేసేందుకు కుట్రలు బిఆర్ఎస్ బిజెపి చేశాయని ఆయన ఆరోపించారు. ప్రమాణస్వీకారంకు ముందుగానే కడియం శ్రీహరి లాంటి వాడు ఈప్రభుత్వం కూలిపోతుందని శాపనార్థాలు పెట్టారని గుర్తుచేశారు. కెసిఆర్ త్వరలోనే ముఖ్యమంత్రి అవుతాడని కెటిఆర్ కూడా దానికి బలం చేకూరేలా అన్నారని ఆయన చెప్పారు. మన ప్రభుత్వం ఆరునెలలో వస్తుందని కెసిఆర్ కూడా అన్నాడని ఆయన చెప్పారు. ఇలాంటి కుట్రలు ఎదుర్కొనడానికి మేం సిద్ధంగాఉన్నామని అన్నారు.

## 28న తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 18, ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యా లయం ప్రతీయేటా వివిధ రంగాల్లో విశేషమైన కృషిచేసిన ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 12 మంది ప్రముఖులను ప్రతిభా పురస్కారాలతో సత్కరిస్తోందని విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ తెలిపారు. అందులో భాగంగా 2022 సంవత్సరానికి విశ్వవిద్యాలయం వివిధ ప్రక్రియల్లో ప్రకటించిన ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన వారిలో వైద్యం వెంకటేశ్వరాచార్యులు-కవిత్వం; డా. టి.రాజారెడ్డి-పరిశోధన; అన్నవరం శ్రీనివాస్-చిత్రలేఖనం; టి.గంగాధర్-శిల్పం; డా. పసుమర్తి రామలింగశాస్త్రి-నృత్యం; డా. పప్పు వేణుగోపాలరావు-సంగీతం; ఆర్. దిలీప్‌రెడ్డి-పత్రికారంగం; బిహెచ్ కళ్యాణి-నాటకం; కొంకుల్ల ఎల్లయ్య-జానపద కళా రంగం; డా. గంధ్ర లక్ష్మణ రావు-అవధానం; ఆచార్య కొలకలూరి మధు జ్యోతి-ఉత్తమ రచయిత్ర; దేవులపల్లి కృష్ణమూర్తి-నవల/కథ ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 28న మధ్యాహ్నం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగే ప్రత్యేక ఉత్సవంలో ఈ పురస్కారాలు ప్రదానం చేస్తామని, పురస్కారం కింద ఒక్కొక్కరికి రూ. 20,116 నగదు అందజేసి సత్కరిస్తామని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ తెలిపారు.

## అత్యాచారం కేసులో ఒకరికి జీవిత ఖైదు

### రూ.50 వేలు జరిమానా

### బాధితులకు రూ.10 లక్షలు ఇవ్వాలని ఆదేశం

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మార్చి 18, ప్రభాతవార్త:** అత్యాచారం చేసిన కేసులో ఓ యువ కుడికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. సరూర్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. 2016లో జరిగిన అత్యా చారానికి సంబంధించి సోమవారం రంగారెడ్డి జిల్లా న్యాయస్థానంలో ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి అత్యాచారానికి సంబంధించిన కేసుల్లో నిందితుడిగా ఉన్న యువకుడికి జీవితఖైదుతోపాటు రూ.55వేల జరిమానా విధించినట్లు పోలీసులు వెల్లడించారు. మహబూబ్ నగర్ జిల్లా వంగూరు కొండారెడ్డిగూడానికి చెందిన ఉప్పునూతల హరీశ్ (22) కర్మన్‌ఘాట్ మాధవనగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. హరీశ్ 2016లో అత్యాచారం చేసినట్లు సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కాగా సోమవారం ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి ఆధ్వర్యంలో విచారణ చేపట్టి నింది తుడికి జీవిత ఖైదు విధించారు. అదేవిధంగా బాధితుడికి నష్టపరిహారంగా రూ.10 లక్షలు చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశించినట్లు పోలీసులు తెలిపారు.

## సాగర్ జలవిద్యుత్ కేంద్రాల మరమ్మతుకు జూన్ 15 తుదిగడవు

### ప్రతి బుధవారం సాధారణ నిర్వహణకు అనుమతి

**హైదరాబాద్, మార్చి 18,ప్రభాతవార్త:** కృష్ణానది యాజమాన్య బోర్డు సాగర్‌లోని జలవిద్యుత్ కేంద్రాల మరమ్మతు కోసం జూన్ 15 తుదిగడవు విధిస్తూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. ప్రతి బుధవారం సాగర్‌పై ఉన్న విద్యుత్ కేంద్రాల సాధారణ నిర్వహణకు నలుగురు ఇంజనీర్లతోపాటు మరో ఇద్దరకి పెన్‌స్టాక్ ఇంటేక్ గేట్ నుంచి వెళ్ళడానికి అనుమతి ఇచ్చింది. ప్రత్యేకమైన ఇతర సాంకేతిక కార్యనిర్వహక పనులు చేపట్టాలనుకుంటే కెఆర్ఎంబి నుంచి ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని ఆ పని పూర్తి చేయడానికి పట్టే పనిగంటలు లేదా రోజులు ఎంత మంది పనిచేయాల్సి వుంటుందో వివరాలు కూడా అందులో పొందుపరచాలని కోరారు.అత్యవస పనుల కోసం జెన్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్‌లతో కూడిన 10మంది బృందంకు పిఐజి గేట్ నుంచి పోవడానికి కెఆర్ఎంబి అనుమతి ఇస్తుంది. పిఐజిపై పెండింగ్ వర్క్ ఏప్రిల్ 15లోగా పూర్తిచేయాలని సూచించారు. ఏపి జెన్‌కో మూడు వాహనాలు ఆరుగురు అధికారులకు అనుమతి పర్యవేక్షణ కోసం అనుమతి ఇచ్చారు.విద్యుత్ ఉత్పాదక కేంద్రంలో జరిగే నష్టాలకు కెఆర్ఎంబి కి బాధ్యత ఉండదని అవి పూర్తిగా ఆయారాష్ట్రాలు మాత్రమే చూసుకోవాలని పేర్కొన్నారు.



ప్రసంగిస్తున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు

## ఉప్పల్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలి

### ఖర్చు నేనే భరిస్తా: మాజీ ఎంపి విహెచ్

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** ఉప్పల్‌లోని స్టేడియాన్ని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంగా నామకరణం చేసిన సందర్భంగా వెంటనే ప్రవేశద్వారం ముందు మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మాజీ ఎంపి వి.హనుమంతరావు కోరారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతి నిధుల సమావేశంలో హెచ్‌సిఎ మాజీ కార్యదర్శి శేషునారాయణ, పూర్వ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు అమర్‌నాథ్, పి.గనేశ్వర్‌గౌడ్, సద్గారు, శంబుల శ్రీకాంత్‌గౌడ్, ఆది అవినాష్ తదితరులతో కలిసి మాట్లాడారు. తాను అంబర్‌పేట క్రికెట్ క్లబ్ అధ్యక్షుడిగా గత నెల 18న జరిగిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ చివరి వార్షిక సర్వసభ్య సమావేశంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సమావేశంలో ప్రస్తావించడం జరిగిందని, ఇప్పటివరకు ఆ దిశలో స్టేడియం ముఖద్వారం ముందు ఏర్పాటు ప్రయత్నాలు ప్రారంభించలేదని అన్నారు. ఆ మహనీయుడి విగ్రహం తయారీకి అయ్యే ఖర్చు లన్నీ తానే భరిస్తానని, ఈ సంవత్సరం ఆగస్టు 20న రాజీవ్‌గాంధీ జయంతి సంద ర్భంగా విగ్రహ ప్రతిష్టాపనకు అవసరమైన ఇతర ఏర్పాట్లు చేయాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు విజ్ఞప్తి చేశారు.

## మరణిస్తూ మరో ఇద్దరికి ఊపిరిపోసిన డెలివరీ బాయ్

**హైదరాబాద్, మార్చి 18,ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం వట్టినాగులపల్లికి చెందిన బిశ్వాల్ ప్రభాస్ (19), స్థానిక కలాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతూ పార్ట్‌టైమ్‌గా జొమాటో డెలివరీ బాయ్‌గా పనిచేస్తు న్నాడు. ఈ క్రమంలో ఈనెల 14న యాక్సిడెంట్‌కు గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన బిశ్వాస్ ప్రభాస్‌ని దగ్గరలోని కాంటినెంటల్ ఆస్పత్రికి తీసుకువచ్చారు. ప్రభాస్ పరిస్థితి పరి శీలించిన డాక్టర్లు తనకు బ్రెయిన్‌డెడ్ అయ్యిందని ప్రభాస్ తల్లిదండ్రులకు చెప్పారు. కొన ఊపిరితో ఉన్న ప్రభాస్‌ను రక్షించడం కష్టమని డాక్టర్లు తెలిపారు. అదే సమయంలో అవయవ దాయం గురించి ప్రభాస్ తల్లిదండ్రులకు వివరించారు. కొడుకు పరిస్థితిని చూసి కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు గొప్ప మనుసుతో కొడుకు అవయవాలను దానం చేసేం దుకు ఒప్పుకున్నారు. అలా ప్రభాస్ నుంచి సేకరించిన కాలేయాలన్ని సోమ వారం వేరే వ్యక్తులకు అమర్చారు.



వట్టినాగులపల్లిలోని ఫైర్‌సర్వీస్ అకాడమిలో శిక్షణలో ఉన్న ఫైర్ సర్వీస్‌మెన్‌లు

## ఫైర్ సర్వీస్‌మెన్‌లకు మొదలైన శిక్షణ

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** రాష్ట్ర అగ్నిమాపక, విపత్తుల విభాగంలో ఫైర్‌మెన్ లుగా చేరిన 481 మందికి శిక్షణ మొదలయ్యింది. ఈ మేరకు ఈ విభాగం అ దనపు డిజి ధనుంజయ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు సంబంధించిన ఫైర్‌మెన్లు ఇందులో వున్నారని ఆయన తెలిపారు. మొత్తం 534 మంది ఈ పోస్టులకు ఎంపికవగా 481 మంది శిక్షణకు హాజరయ్యారని ఆయన తెలిపారు.వీరికి వట్టినాగులపల్లిలో గల ఫైర్ సర్వీస్ అకాడమిలో శిక్షణ మొదలైందని, ఫైర్ సర్వీస్ డిజి నాగిరెడ్డి దీనిని లాంఛ నంగా ప్రారంభించారని ఆయన తెలిపారు. ఉమ్మడి పది జిల్లాలకు సంబంధించి ఈ ఎంపిక వుందని, ఇందులో ఆదిలాబాద్‌లో 54 మంది, కరీంనగర్‌లో 57 మంది, ఖమ్మంలో 31 మంది, మహబూబ్‌నగర్‌లో 58 మంది, మెదక్‌లో 29 మంది, నల్లగొండలో 50 మంది, నిజామాబాద్‌లో 31 మంది, రంగారెడ్డిలో 53 మంది, వరంగల్‌లో 49 మంది, హైదరాబాద్‌లో 69 మంది వున్నారని ఆయన తెలిపారు. నాలుగు నెలల పాటు సాగే ఈ శిక్షణలో ఫైర్ ఫైటింగ్‌తో పాటు డ్రిల్, అగ్ని ప్రమాదాలు జరిగే సమయాలో ఉపకరణాలను ఎలా వాడాలనే దానిపై తర్ఫీదును ఇవ్వడం జరుగుతుందని, మార్ డ్రిల్‌లో అందరు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## బిసి హాస్టళ్లకు బడ్జెట్ విడుదల చేయండి

### 10 నెలలుగా బిల్లులు రాక విద్యార్థులకు ఇబ్బందులు

### సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** గత 10 నెలలుగా బిసి హాస్టళ్లకు బిల్లులు చెల్లించక పోవడంతో అన్ని స్తంభించిపోయి మూసివేసే దశలో ఉన్నాయని ప్రభుత్వం వెంటనే బడ్జెట్‌ను విడుదల చేసి ఆదుకోవాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఈమేరకు పలుఅంశాలతో కూడిన లేఖను ముఖ్యమంత్రికి రాశారు.

గత పదినెలలుగా మెస్‌బిల్లులు చెల్లించకపోవడంతో హాస్టళ్లకు సప్లై చేసే నిత్యావసర వస్తువులు, కూరగాయలు, నూనెలు, పప్పులు, చికెన్, గుడ్లు ఇతర ఆహార వస్తువులను సరఫర చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. అసలే పరీక్షల సమయమని ఇలాంటి సమయంలో ఈపరిస్థితి ఎంటే విద్యార్థుల చదువు, రిజల్ట్స్‌పై ఆప్రభావం పడుతుం దన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి బిసి హాస్టళ్లన్నీ అద్దెభనాల్లోనే ఉన్నాయని ఓనర్లకు అద్దె చెల్లించకపోవడంతో భవనాలు ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారన్నారు. కావున సిఎం రేవంత్‌రెడ్డి దృష్టిసారించి బిసిహాస్టళ్లకు బడ్జెట్ విడుదల చేయాలని కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

## ఎన్టీపిసిని పరిశీలించిన కేంద్ర బొగ్గు గనుల సెక్రటరీ

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త :** తెలంగాణలోని మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ)ను కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ విస్మిత తేజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ ఎఫ్‌జీడీ, వాటర్ ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ల పనితీరును పర్యవేక్షించారు. కాగా 800 మెగావాట్ల మూడో యూనిట్, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, కార్బన్ డై ఆక్సైడ్‌ను మిథనాల్‌గా మార్చే ప్లాంట్‌ను కూడా చేపడుతున్నట్లు అడిషనల్ సెక్రటరీకి ఎన్టీపీసీ అధికారులు వివరించారు. ప్లాంట్‌లో 100 శాతం బూడిద వినియోగం జరుగుతుం దన్నారు. రైల్వే ద్వారా బొగ్గు రవాణాతో కాలుష్యాన్ని అరికడుతు న్నామని చెప్పారు. అనంతరం పర్ ప్రజెంటేషన్ ద్వారా ప్లాంట్ల పనితీరు, నిర్వహణ తదితర వివరాలను గురించి తెలియచేశారు.

## నీట్, జెఇఇ పరీక్షల తేదీల్లో మార్పు లేదు

### స్పష్టం చేసిన ఎన్‌టిఎ

### సియుఇటి పరీక్షలపై దరఖాస్తుల తర్వాత నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** తెలంగాణ జాతీయ స్థాయిలో నిర్వహించనున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) యూజీ, జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) మెయిన్ పరీక్షల తేదిల్లో మార్పు లేదని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ స్పష్టం చేసింది. శనివారం దేశంలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన విషయం తెలిసిందే. దేశ వ్యాప్తంగా 7 విడతల్లో పోలింగ్‌ను నిర్వహించనున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో ఏప్రిల్‌లో జరిగే జేఈఈ మెయిన్-2024 చివరి విడత పరీక్షలు యధావిధిగానే కొనసాగుతాయని ఎన్‌టీఏ ప్రకటించింది. ఇప్పటికే ప్రకటించినట్టుగా ఏప్రిల్ 4 నుంచి 15 వరకు జేఈఈ మెయిన్ తుది విడత పరీక్షలను నిర్వహించనున్నట్టు ఎన్‌టీఏ స్పష్టం చేసింది. అలాగే మే 5న కొనసాగనున్న నీట్ యూజీ పరీక్షలను కూడా అదే తేదిల్లో నిర్వహించనున్నట్టు ప్రకటించింది. నీట్ యూజీకి సంబంధించిన దరఖాస్తుల్లో తప్పులను సరి చేసుకోవడానికి సోమవారం నుంచి 21 వరకు అవకాశం కల్పించింది. ఇక సీయూఈటీ పరీక్షలకు సంబంధించి మే 15 నుంచి 31 వరకు నిర్వహించాలని ఇప్పటికే తేదిలను ప్రకటించింది.

## ఇఎపి సెట్-2024కి 1,49,183 దరఖాస్తులు

### ఇంజినీరింగ్‌కి 1,03,586.. అగ్రికల్చర్, ఫార్మసీకి 45,466

### కొనసాగుతున్న దరఖాస్తుల ప్రక్రియ

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు 1,49,183 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఫిబ్రవరి నెల 26 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. సోమవారం సాయంత్రం వరకు 1,49,183 దరఖాస్తులు వచ్చినట్టు ఈఏపీ సెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్, జేఎన్‌టీయూ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈఏపీ సెట్‌లో ఇంజనీరింగ్‌కి సంబంధించి 1,03,586 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 45,466 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. రెండింటికి కలిపి ఇప్పటి వరకు 131 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. ఈఏపీసెట్-2024కి సంబంధించిన నోటిఫికేషన్ ఫిబ్రవరి నెల 21 జారీ చేయగా.. అదే నెల 26 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించారు. దరఖాస్తులను ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 6 వరకు స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 5 వరు స్వీకరిస్తారు. ఈఏపీ సెట్-2024 పరీక్షలను మే 9 నుంచి 12 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను ప్రతి రోజూ రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు.

## నేటితో ముగియనున్న ఇంటర్ బ్రిడ్జికోర్సు పరీక్షలు

### రేపటి నుంచి ఫిజిక్స్, ఎకనామిక్స్ జవాబుపత్రాల మూల్యాంకనం

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు 14తో ఇంటర్ ప్రధాన సబ్జెక్టుల పరీక్షలు ముగిశాయి. శుక్రవారం బ్రిడ్జికోర్సు పరీక్షలు ప్రారంభం కాగా.. అవి కూడా నేటి(మంగళవారం)తో ముగియను న్నాయి. గురువారంతో ఇంటర్ ప్రధాన పరీక్షలు ముగియడంతో శనివారం నుంచి ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనం ప్రారంభం అయింది. సోమవారం ఇంటర్ ఫస్టియర్ మోడరన్ లాంగ్వేజ్ పేపర్-1, జియోగ్రఫీ పేపర్-1 పరీక్షలు జరిగాయి. పరీక్షలకు 318 దరఖాస్తు చేసుకోగా.. వారిలో 303 మంది హాజరు కాగా.. 15 మంది గైర్హాజరయ్యారు. నేడు జరిగే ఇంటర్ సెకండి యర్ మోడరన్ లాంగ్వేజ్ పేపర్-2, జియోగ్రఫీ పేపర్-2తో బ్రిడ్జికోర్సు పరీక్షలు కూడా ముగియనున్నాయి. దీంతో ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తిగా ముగిసినట్టవుతుంది.

**శనివారం నుంచే ప్రారంభమైన మూల్యాంకనం ప్రక్రియ**

జవాబు పత్రాలకు సంబంధించిన మూల్యాం కనం శనివారం నుంచి ప్రారంభమైంది. కొత్తగా భద్రాది కొత్తగూడెం జిల్లాలోనూ మూల్యాంకన కేంద్రం ప్రారంభం కాగా.. దాంతో కలిపి మొత్తం 16 కేంద్రాల్లో మూల్యాంకన ప్రక్రియ ప్రారంభమైంది. శనివారం నుంచి విడతల వారీగా లాంగ్వేజెస్, సబ్జెక్టుల మూల్యాంకనాన్ని ప్రారంభించారు. మొత్తం 4 విడతల్లో మూల్యాంకనం కొనసాగనుంది. శనివారం ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభమైంది. రేపటి నుంచి(20 నుంచి) ఫిజిక్స్, ఎకనామిక్స్ జవాబు పత్రాల మూల్యాం కనం ప్రారంభం కానుంది. మార్చి 22 నుంచి కెమిస్ట్రీ, కామర్స్ జవాబు పత్రాలు అలాగే మార్చి 24 నుంచి హిస్టరీ, బోటనీ, జువాలజీ జవాబు పత్రాల మూల్యాంకనంను నిర్వహిం చాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది.

# మల్లారెడ్డి వర్సిటీ ఉద్రిక్తం

### 70 మంది విద్యార్థుల అనర్హతపై భారీగా నిరసనలు

### విద్యార్థులకు అండగా ఉంటామన్న మైనంపల్లి



వర్సిటీలో మల్లారెడ్డి దిష్టిబొమ్మను తగలబెడుతున్న విద్యార్థులు

**హైదరాబాద్ (పేట్ బషీరాబాద్), మార్చి 18, ప్రభాతవార్త :** మైసమ్మగూడలోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో చదువుతున్న 70 మంది విద్యార్థులను పరీక్షలకు అనుమతి ఇవ్వ కుండా డిటేన్ చేశారు. దాంతో ఆ విద్యార్థులు సోమవారం కళాశాల ముందు మల్లారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధంచేసి నిరసన తెలిపారు. విద్యార్థులకు సంఘీభావంగా యూనివర్సిటీ ముందు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు నిరసన తెలిపి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అడ్డంపెట్టుకుని ఎన్నో అక్రమాలు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ ఆటలు సాగవన్నారు. లక్షల్లో ఫీజులు వసూలు చేసి ఇప్పుడు కళాశాలకు ఐకార్ అనుమతి లేదంటూ విద్యార్థులను పరీక్షలకు అనుమతించకుండా డిటైన్ పేరుతో వేధిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఊరుకోదన్నారు.

**యూనివర్సిటీ ముందు విద్యార్థులు నిరసన..**

సోమవారం విద్యార్థులు మల్లారెడ్డి దిష్టి బొమ్మ దగ్ధంచేసి మల్లారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన తెలపడంతో ఉద్రి క్తత వాతావరణం చోటుచేసుకుంది. పోలీ సులు రంగప్రవేశం చేసి విద్యార్థులను చెదర గొట్టే ప్రయత్నం చేయడంతో పోలీసుల వైఖ రికి నిరసనగా విద్యార్థులు కళాశాల ముందు బైఠాయించి నిరసన తెలిపారు. న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని విద్యా ర్థులు ఆందోళనకు దిగారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి ధ్వజమెత్తారు. పొలిటికల్ ఎజెండాతోనే యూనివర్సిటీలో ధర్నా చేశారని ప్రీతిరెడ్డి ఆరోపించారు.

**ఆందోళనపై మైనంపల్లి రోహిత్ తీవ్ర ఆగ్రహం..**

యూనివర్శిటీలో జరిగిన ఆందోళనలపై మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల తరపున పోరాటం చేస్తున్న తమను రౌడీయిజం చేస్తున్నారని అన్న మాటలు ఖండిస్తున్నామని అన్నారు. తెలంగాణ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థుల తరపున ప్రజా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి చేసిన అన్యాయాలను బయటకు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేనేజ్ చేయలేరని చెప్పారు.

## నిజాంపేట కార్పొరేషన్‌లో ఎసిబి దాడులు

### రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన ఎసిపి శ్రీనివాస్‌రావు



కుడిపక్కన ఎసిపి, ఎడమ పక్కన మధ్యవర్తి

**హైదరాబాద్ (నిజాంపేట), మార్చి 18, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎసిబి దాడులు కొనసాగుతున్నాయి. ఏసీబీ దాడుల్లో కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్ రావు, సిబ్బందితోపాటు మధ్య వర్తి ఏసీబీ అధికారలకు చిక్కినట్లు పక్కా సమాచారం. ఓ అక్రమ నిర్మాణ విషయంలో ఏసీపీ శ్రీనివాస్ రావుకు మధ్యవర్తిత్వం వహించిన వ్యక్తి నుండి లక్షన్నర లంచం తీసుకుంటుండగా ఏసీపీ శ్రీనివాస్ రావు చిక్కారని తెలిసింది. ఆయన ఈ మధ్యనే నిజాంపేట్ కార్పోరేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఏసీబీ అధికారులు పక్కా సమాచా రంతో దాడిచేసి పట్టుకున్నారు. ఈయన గతంలో కుత్బుల్లాపూర్ సర్కిల్లో టౌన్ ప్లానింగ్ (ఏసీపీ)గా పని చేశారు. ఓ భవన నిర్మాణంలో మధ్య వర్తి శ్రీరాములు ద్వారా చెన్నపట్నం చీరల దుకాణం వద్ద డబ్బులు తీసుకుం టుండగా రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఇంకా పూర్తి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఏసీబీ దాడులతో ఇతర శాఖల అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నా యి. అవినీతి అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని పలువురు కోరారు.

# ఆన్‌లైన్‌లో మల్లికార్జునస్వామివారి ఆర్జిత సేవలు

### తీరనున్న భక్తుల కష్టాలు

**కొమురవెల్లి, మార్చి 18, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దరి శ్నంచుకునేందుకు భక్తులు వివిధ జిల్లాల నుండే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు స్వామి వారి అర్జిత సేవల టికెట్ల కోసం గంటల తరబడి లైన్‌లో నిలబడాల్సిన పరిస్థితి ఉంది. గతంలో భక్తుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు దేవాదాయశాఖ తీసుకున్న నిర్ణయంతో భక్తుల కష్టాలు టియాప్ ద్వారా తీరనున్నాయి. గంటల తరబడి భక్తులు లైన్‌లో నిలబడి మల్లన్న అర్జిత సేవ టికెట్ల కోసం వేచి ఉండే బాధలు తప్పనున్నాయి. దేవాదాయశాఖ మల్లన్న అలయ అర్జిత సేవల టికెట్లను అన్‌లైన్‌లో బుక్ చేసుకునే సౌకర్యం కల్పిస్తుంది.

**అన్‌లైన్‌లో ఆర్జిత సేవ టికెట్లు..**

స్వామి వారి అలయంలో ప్రతి రోజు నిర్వహించే మొక్కుబడులు,అర్జిత సేవలు 12 రకాల సేవలను అన్‌లైన్‌లో పొందుపరిచారు. స్వామి వారి అర్జిత సేవలను బుక్ చేసుకోవాలనుకుంటున్న భక్తులు ముందుగా మొబైల్‌లోని ప్లే స్టోర్‌లో టీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వివరాలు పొందుపరిస్తే అలయంలో అందుబాటులో ఉన్న అర్జిత సేవలు కనిపిస్తాయి. భక్తులకు కావాలి స్సన స్వామి సేవలను బుక్ చేసుకునే సౌకర్యం ఉంది. స్వామి వారి సన్నిధిలో అభిషేకం, చలుక పట్నం, కుంకుమ అర్చన, ముఖ మండప పట్నం, నజరు పట్నం, శాశ్వత కళ్యాణం, శాశ్వత పూజ,స్వామి వారి నిత్య కళ్యాణం, కోడె తిరుగుడు, మల్లన్న వివిఐపి దర్శనం, ఎల్లమ్మ అర్చన,ఎల్లమ్మ పట్నం లాంటి సేవలు అన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి.ఈ అర్జిత సేవలు అన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి అలయంలో ఉన్న ధరలపై ఒక్కో సేవకు రూ.5 అదనంగా చార్జీ వేయడం జరుగుతుంది.

19-3pg10exHMNWJQEOTV.qxd:19-3pg10exHMNWJQEOTV.qxd 01/01/01 6:18 AM Page 1



భారత్ మహిళా క్రికెట్‌లో

# శ్రేయాంక అద్భుతాలు




**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** భారత మహిళా క్రికెట్‌లో ప్రస్తుతం శ్రేయాంకపాటిల్ సంచలనాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. ప్రపంచ వ్యాప్తంగా క్రేజీ లీగ్ అయిన మహిళా ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో అంచనాలకు మించి రాణిస్తోంది. టీమిండియాలో పట్టుమని పది మ్యాచ్‌లు కూడా ఆడకుండానే అద్భుతాలు సృష్టిస్తోంది. మహిళా ప్రీమియర్ లీగ్‌లో రాయల్ చాలెంజర్స్ తరపున ఆడుతున్న ఈ బెంగుళూరు అమ్మాయి 2023 సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన ప్లేయర్‌గా నిలిచింది. ఒక్క సీజన్‌కే తన ప్రదర్శన పరిమితం కాకుండా తాజాగా జరిగిన మహిళా ప్రీమియర్ లీగ్‌లో టాప్ వికెట్ టేకర్‌గా నిలిచి అందరి దృష్టిని తనవైపునకు తిప్పుకుంది. ఈ లీగ్‌లో మొత్తం 8 మ్యాచ్‌లోలన 13 వికెట్లు పడగొట్టి పర్పుల్ క్యాప్ అందుకుంది. శ్రేయాంక బౌలింగ్ యావరేజ్ కేవలం 12 మాత్రమే ఉండటం క్రీడా రంగంలో ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ముఖ్యంగా ఈమె నాకౌట్ మ్యాచ్‌ల్లో ఆడిన తీరు అత్యద్భుతమని చెప్పుకోవాలి. ముంబైతో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో 4 ఓవర్లలో కేవలం 16 పరుగులే ఇచ్చి మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ఈ మ్యాచ్‌లో హర్మన్ ప్రీత్‌కౌర్ వికెట్ తీసి ఓడిపోయే మ్యాచ్‌ను రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) వైపు తిప్పింది. ఇక ఈ నెల 17న జరిగిన ఫైనల్లో నాలుగు వికెట్లు పడగొట్టి ఢిల్లీక్యాపిటల్స్ వెన్ను విరిచింది. 3.3 ఓవర్లలోనే 12 పరుగులు మాత్రమే ఇచ్చింది. ఓ వైపు వికెట్లు తీస్తూనే మరోవైపు పొదుపుగా బౌలింగ్ చస్తూ స్టార్ బౌలర్‌గా మారింది. దీంతో ఇప్పుడు ఒక్కసారిగా ఈమె ఎవరు అని ప్రపంచ క్రికెట్ ఆరా తీస్తున్నారు. కాగా 21 ఏళ్ల శ్రేయాంకపాటిల్ కర్నాటకలోని బెంగుళూరుకు చెందిన భారతీయ యువ క్రీడాకారిణి. ఈమె ఇప్పటికే టీ20లు, వన్డేలోలన భారత సీనియర్ మహిళల జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. జనవరి 2020లో జరిగిన కర్నాటక క్రికెట్ స్టేట్ అసోసియేషన్ (కెఎస్‌సిఎ) ఉమెన్స్ లీగ్‌లో శ్రేయాంక అసాధారణ ప్రదర్శన చేసింది. స్వస్తిక్ యూనియన్ క్రికెట్ క్లబ్‌పై రాజాజీనగర్ క్రికెటర్స్ తరపున ఆడిన ఈమె కేవలం 4 పరుగులకే 6 వికెట్లు తీయడం ఆమె కెరీర్‌లో హైలెట్‌గా నిలిచాయి. ఈ క్రమంలో ఐపీఎల్ ప్రాంచైజీ దృష్టిలో పడి తనను తాను నిరూపించుకొని స్టార్‌గా మారింది.

# వన్డేల్లో బంగ్లాదేశ్ విజయం

## నాలుగు వికెట్ల తేడాతో 2 పరుగుల ఆధిక్యం

## 235 పరుగులకే ఆలౌట్ అయిన శ్రీలంక




**హైదరాబాద్, మార్చి 18, ప్రభాత వార్త:** టీ20 సిరీస్‌ను కోల్పోయిన బంగ్లా పులులు వన్డేలలో మాత్రం 2-1 తేడాతో లంకేయులపై గెలిచారు. వన్డే ఇంటరేషన్ క్రికెట్ టోర్నీలో శ్రీలంకపై బంగ్లాదేశ్ 6 వికెట్ల నష్టానికి 237 పరుగులు చేసి విజయం సాధించింది. శ్రీలంక నిర్దేశించిన 236 పరుగుల లక్ష్యాన్ని బంగ్లాదేశ్ 40.2 ఓవర్లలో ఛేదించింది. ఆ జట్టు ఓపెనర్ తాంజిద్ హసన్ 81 బంతుల్లో 84 పరుగులు, 9 ఫోర్లు, 4 సిక్సర్లు చేయడంతో పాటు, రిషద్ హోసేన్ 18 బంతుల్లో 48 పరుగుల నాటౌట్‌తో 5 ఫోర్లు, 4 సిక్సర్లు చేసి రాణించడంతో బంగ్లా మ్యాచ్‌తో పాటు సిరీస్‌ను గెలుచుకుంది. అలాగే అన్మూల్ హుక్ 22 బంతుల్లో 12 పరుగులు, ఒక ఫోరు, తాహిద్ హోర్డీ 36 బంతుల్లో 22 పరుగులు, ముషిఫర్ రహీమ్ 36 బంతులోలన 37 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్సరు, హుస్సేన్ మిరాజ్ 40 బంతుల్లో 25 పరుగులు, 3 ఫోర్లు చేసి స్కోరు పెరిగేందుకు దోహదపడ్డారు. ఇక సిరీస్ డిసైడర్ అయిన మూడో వన్డేలో శ్రీలంక తడబడింది. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న లంకకు 15 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. బంగ్లాదేశ్ పేసర్ల ధాటికి 235 పరుగులకే ఆలౌట్ అయింది. శ్రీలకం 74 పరుగుల స్కోరుకు వచ్చే సరికే పథుమ్ నిసంక 8 బంతుల్లో ఒకే ఒక పరుగు, అవిష్క ఫెర్నాండో 4 పరుగులు, కుశాల్ మెండిస్ 29 పరుగులు, సమరవిక్రమ 14 పరుగులతో పెవిలియన్ చేరారు. ఆ దశలో క్రీజులోకి వచ్చిన జనిత్ మాస్టర్ క్లాస్ ఇన్నింగ్స్ ఆడాడు. టెయిలెండర్లతో కలిసి విలువైన భగస్వామ్యాలు నెలకొల్పి జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించాడు. లంక ఇన్నింగ్స్‌కు వెన్నుముకలా నిలిచిన జనిత్ ఆఖరి ఓవర్‌లో బౌండరీ కొట్టి తొలి సెంచరీ సాధించాడు. జనిత్ 102 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సర్లతో 101 పరుగులు చేసి చెలరేగడంతో బంగ్లాదేశ్ ముందు మోస్తరు లక్ష్యాన్ని నిర్దేశించింది. ఒక టాపార్డర్ విఫలమైనా మిడిలార్డర్ ఆదుకోవడంతో లంక పోరాడగలిగే స్కోర్ చేయగలిగింది. చరిత అసలంక 37 పరుగులతో రెండో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. బంగ్లా బౌలర్లలో తస్కిన్ అహ్మద్ మూడు, ముస్తాఫిజుర్, మెహిదీ హసన్ మిరాజ్‌లు రెండేసి వికెట్లు పడగొట్టారు.

# రెజ్లింగ్ సమాఖ్య అడ్‌హాక్ కమిటీ రద్దు

## మళ్లీ రెజ్లింగ్ ఫెడరేషన్ చేతికి పగ్గాలు

**హైదరాబాద్, మార్చ్ 18, ప్రభాతవార్త:** భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అడ్ హాక్ కమిటీ రద్దు అయింది. గత ఏడాది ఏర్పాటైన ఈ కమిటీని రద్దు చేస్తున్నట్లు సోమవారం భారత ఒలింపిక్ అసోసియేషన్ (ఐఓఏ) ఒక ప్రకటనలో తెలిపింది. గత నెలలో ప్రపంచ రెజ్లింగ్ సమాఖ్య (యూడబ్ల్యూడబ్ల్యూ) భారత రెజ్లింగ్ సమాఖ్యపై నిషేధం ఎత్తివేసిన నేపథ్యంలో ఇకపై అడ్‌హాక్ కమిటీ అవసరం లేదని తెలిపింది. భారత ఒలింపిక్ అసోసియేషన్ తాజా నిర్ణయంతో ఇక నుండి సంజయ్ సింగ్ నేతృత్వంలోని ప్యానెల్ భారత రెజ్లింగ్ సమాఖ్యను నడిపించనుంది. భారత ఒలింపిక్ అసోసియేషన్‌పై ఉన్న నిషేధాన్ని ఫిబ్రవరిలో ఎత్తివేసింది. ఈ నేపథ్యంలో డిసెంబరులో ఢిల్లీ హైకోర్టు ఆదేశాలతో ఏర్పాటైన అడ్ హాక్ కమిటీని రద్దు చేయాలని నిర్ణయించామని పేర్కొంది.




## పారిస్ పారాలింపిక్స్‌కు తైక్వాండో ప్లేయర్

# అరుణ

**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** ఈ ఏడాది జరగబోయే పారిస్ పారాలింపిక్స్‌కు భారత తైక్వాండో క్రీడాకారిణి అరుణ తన్వార్ అర్హత సాధించింది. చైనాలో తాజాగా జరిగిన ఏషియన్ పారాలింపిక్స్ క్వాలిఫయర్ టోర్నీలో అరుణ 47 కేజీ కేటగిరీలో స్వర్ణ పతకం సాధించింది. దీంతో పారాలింపిక్స్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. కాగా పారాలింపిక్స్‌లో పాల్గొనడం అరుణకు ఇది వరుసగా రెండో సారి కానుంది. టోక్యో పారాలింపిక్స్‌లో అరుణ ప్రాతినిధ్యం వహజంచడంతో పారాలింపిక్స్‌కు అర్హత సాధించిన తొలి భారత తైక్వాండో క్రీడాకారిణిగా రికార్డు నెలకొల్పింది. గత ఏడాది ఏషియన్ పారా గేమ్స్‌లో అరుణ కాంస్య పతకం సాధించింది.

# భారత్-ఆస్ట్రేలియా టెస్టు సిరీస్ వేదికలు ఖరారు!

## కంగారూలతో ఐదు టెస్టులు ఆడనున్న టీమిండియా



**హైదరాబాద్, మార్చి 18, ప్రభాతవార్త:** భారత్-ఆస్ట్రేలియా మధ్య వన్డే ఇంటర్నేషనల్ (ఒడిఐ) టెస్టు సిరీస్ వేదికలు దాదాపు ఖరారయ్యాయి. ఈ ఏడాది నవంబరులో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్ల నున్న భారత్ జట్టు అక్కడ సుమారు రెండున్నర నెలల పాటు ఉండనుంది. అక్కడ భారత్ జట్టు కంగారూలతో ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ ఛాంపియన్‌షిప్-2023-25లో భాగంగా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ జరగాల్సి ఉంది. ఈ మేరకు క్రికెట్ ఆస్ట్రేలియా ఐదు టెస్టులకు వేదికలు ఖరారు చేసినట్లు సమాచారం. అక్కడ ప్రఖ్యాత పెర్త్ క్రికెట్ స్టేడియం తొలి టెస్టుకు ఆతిథ్యం ఇవ్వనుండగా, డే అండ్ నైట్ టెస్టు ఆడిలైట్‌లో జరగనుంది. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా పెర్త్‌లో తొలి టెస్టు జరగాల్సి ఉండగా, ఆడిలైడ్‌లో రెండ టెస్టుకు ఆతిథ్యమివ్వనుంది. మూడో టెస్టు బ్రిస్బేన్‌లో నిర్వహించాల్సి ఉండగా, ఆస్ట్రేలియాకు అత్యంత ఇష్టమైన నాలుగో టెస్టు బాక్సింగ్ డే టెస్టు మెల్‌బోర్న్‌లో జరగనుంది. చివరిదైన ఐదో టెస్టుకు సిడ్నీ గ్రౌండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఇక ఈ సిరీస్‌కు సంబంధించిన షెడ్యూల్ ఇంకా పూర్తి స్థాయిలో వెలువడాల్సి ఉంది. ఈ నెల చివర్లో కానీ లేదా వచ్చే నెలలో కానీ క్రికెట్ ఆస్ట్రేలియా ఈ షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది. డిసెంబరు-జనవరిలో ఆస్ట్రేలియాలో బిగ్ బాష్ లీగ్ కూడా ఉన్నందున ఆ షెడ్యూల్‌తో టెస్టు సిరీస్ క్లాష్ కాకుండా ఉండేందుకు ఆస్ట్రేలియా జాగ్రత్తలు తీసుకుంటోంది. గత రెండు పర్యటనల్లో భారత్ జట్టు విజేతగా నిలిచిన నేపథ్యంలో ఈసారి మాత్రం టీమిండియాకు ట్రోఫీ వదులు కోకూడదనే పట్టుదలతో కంగారూలు ఉన్నారు.

# అదానీ గ్రూప్ 1.2 లక్షల కోట్ల పెట్టుబడుల ప్లాన్



**ముంబై, మార్చి 18:** రానున్న ఆర్థిక సంవత్సరానికి అదానీ గ్రూప్ భారీ పెట్టుబడి ప్రణాళిక ప్లాన్ చేసింది. దాని వివిధ కంపెనీలలో రూ.1.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడి పెట్టాలని యోచిస్తోందని నివేదిక వెల్లడించింది. పోర్ట్స్, ఇందానా, ఎయిర్‌పోర్ట్స్, సిమెంట్, మీడియా బిజినెస్‌లతో సహా అదానీ గ్రూప్‌లోని వివిధ పోర్ట్‌ఫోలియో కంపెనీలలో పెట్టుబడి పెట్టబడుతుంది. ఈ పెట్టుబడిలో ఎక్కువ భాగం పర్యావరణ అనుకూల ఇంధన రంగాలపై వెచ్చించనుంది. నివేదిక ప్రకారం, పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎవాక్యుయేషన్ వంటి పర్యావరణ అనుకూల ప్రాంతాల కోసం అదానీ ప్రణాళికాబద్ధమైన మూలధన వ్యయం దాదాపు 100శాతం ఉంటుంది. 70శాతం ఖర్చు అవుతుంది. మిగిలిన శాతం ఖర్చులో 30శాతం విమానాశ్రయం, పోర్ట్ వ్యాపారం కోసం కేటాయించబడుతుంది. గత డిసెంబరులో వైబ్రంట్ గుజరాత్ సదస్సులో గౌతమ్ అదానీ రాబోయే 7 నుంచి 10 సంవత్సరాలలో 100 బిలియన్ డాలర్ల మూలధన వ్యయం కోసం ఖర్చు చేస్తానని చెప్పారు. 2023 కేలండర్ సంవత్సరంలో అదానీ గ్రూప్ పోర్ట్‌ఫోలియో లేదా లిస్టెడ్ కంపెనీలు అద్భుతంగా పని చేశాయి. 9.5 బిలియన్ల ఎబిటా సంపాదించారు. ఇక్కడ ఎబిటా అంటే వడ్డీ, పన్ను, తరుగుదల మొదలైన వాటికి సంపాదన. ఈ ఎబిటా 2022 శాతంతో పోలిస్తే, 34.4 శాతం పెరిగింది. 9.5బిలియన్ ఎబిటా దాని గరిష్టస్థాయి. మార్చి నుంచి సెప్టెంబర్ 2023 మధ్య కాలంలో అదానీ గ్రూప్ పోర్ట్‌ఫోలియో నికర రుణం కూడా 4శాతమే. గత 12 నెలల్లో ఈ పనితీరు అదానీ గ్రూప్‌కు తన పోర్ట్ ఫోలియో కంపెనీలపై విశ్వాసం కలిగించింది.

# టిఅండ్‌ఒ పద్ధతిలో ట్రేడర్ల ఖాతాల్లోకి సొమ్ములు: ఎన్‌ఎస్‌ఇ





**ముంబై, మార్చి 18:** భారత్ స్టాక్ మార్కెట్లను నియంత్రంచే సంస్థ సెబి ఇటీవల నూతన మార్పులకు శ్రీకారం చుట్టింది. దేశంలో ఇన్వెస్టర్ల సంఖ్య పెరుగుతున్న వేళ సరికొత్త విధానాలతో వేగాన్ని, సేవల్లో సమర్థతను పెంచుతూ ముందుకు సాగుతోంది. మార్కెట్ రెగ్యులేటర్ సెబి షేర్ల కొనుగోలు, అమ్మకం విధానంలో పెద్దమార్పును తీసుకొస్తోంది. దీని కింద ట్రేడర్లు చేసే ట్రాన్సాక్షన్లు అదే రోజున సెటిల్ చేయబడతాయని తెలుస్తోంది. ఇందుకోసం టిఅండ్‌ఒ పద్ధతిలో షేర్ డీల్స్‌ను సెటిల్ చేసే విధానాన్ని సెమి ఆమోదించింది. అంటే షేర్లను అమ్మిన రోజు ఖాతాదారుడి ఖాతాకు డబ్బులు వస్తాయి. ఈ విధానాన్ని తొలుత మార్చి28 నుంచి ప్రారంభించనున్నారు. టిఅండ్‌ఒ సెటిల్‌మెంట్ సిస్టమ్ బీటా వెర్షన్‌ను అమలు చేయడానికి సెబి ఆమోదించింది. తొలుత ఇది 25 షేర్లకు అమలు చేయబడుతుంది. అలాగే పరిమిత బ్రోకర్లు మాత్రమే దీనిని ఉపయోగించగలరని తెలిసింది. కొత్త విధానంపనితీరును రానున్న 6 నెలల పాటు సెబి క్షుణ్ణంగా పర్యవేక్షించనున్నట్లు తెలిసింది. ఈ టెస్టింగ్ పిరియడ్ తర్వాత పూర్తి స్థాయిలో విధానాన్ని అమలులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. కొత్త నిబంధనల వల్ల మార్కెట్లో లిక్విడిటీ పెరగడంతో పాటు రిస్క్ కూడా తగ్గుతుందని సెబి పేర్కొంది. టిప్లస్‌వన్ సెటిల్‌మెంట్ సిస్టమ్ ప్రస్తుతం స్టాక్ మార్కెట్లో కొనసాగుతున్న విషయం విదితమే. టిఅండ్‌ఒ విధానంలో స్టాక్ మార్కెట్లో క్రయవిక్రయాలు జరిగిన రోజునే షేర్ డీల్ సెటిల్ అవుతుంది. అంటే పెట్టుబడిదారుడు ఉదయం షేర్లను విక్రయిస్తే సాయంత్రానికి అతని ఖాతాలో డబ్బు మొత్తం జమ అవుతుంది. టిప్లప్‌ఒ విధానాన్ని రెండు దశల్లో అమలు చేయాలని సెబి ప్రతిపాదించింది. ఇందులోమధ్యాహ్నం 1:30 గంటలకు డీల్ కుదిరితే సాయంత్రం 4:30 గంటలకు సెటిల్ అవుతుంది. అలాగే మధ్యాహ్నం 3:30 గంటల వరకు జరిగే అన్ని లావాదేవీలకు ప్రత్యామ్నాయ పరిష్కార సౌకర్యం అందుబాటులో ఉంటుంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌నగదు, ఫ్యూచర్స్ విభాగాల్లో ట్రేడింగ్ కోసం లావాదేవీల ఛార్జీలను ఒక శాతం తగ్గించింది. ఈ తగ్గింపు ఏప్రిల్1 నుంచి వర్తిస్తుంది. ఈ నిర్ణయంతో ఇన్వెస్టర్లు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఇకపై వారు చౌకగా షేర్లను క్రయవిక్రయాలు చేపట్టగలరు. ఎన్‌ఎస్‌ఇ తీసుకున్న ఈ నిర్ణయంతో యేడాదికి ఆదాయం దాదాపు 130 కోట్ల రూపాయల మేర ప్రభావితం అవుతుందని తెలిసింది.

# వాణిజ్యం

## స్టార్టప్‌లకు 12 బిలియన్ డాలర్ల నిధులు

**ముంబై, మార్చి 18:** భారత్‌లోని స్టార్టప్‌లు ఈ ఏడాది 8 నుంచి 12 బిలియన్ డాలర్ల వరకూ నిధులు సమీకరించనున్నట్లు అంచనాలు ఉన్నాయి. పీక్15 సంస్థ తన విశ్లేషణల్లో ఈ సారి స్టార్టప్‌లు నిధుల సమీకరణపై ఎక్కువ ఫోకస్ పెట్టాయని చెపుతోంది. మహాకుంభ్ స్టార్టప్ పరంగా చూస్తే సుమారు 20 బిలియన్ డాలర్ల ప్రైవేటు కేపిటల్ ఇప్పటివరకూ పెట్టుబడులు లేకుండా నిరర్ధకంగా ఉన్నట్లు తెలుస్తోందని పీక్15 ఎండి రాజన్ ఆనందన్ తెలిపారు. భారత్ స్టార్టప్‌లు 2021, 2022 సంవత్సరాల్లో 8 నుంచి పది బిలియన్ డాలర్ల వరకూ నిధులు సమీకరించాయని, ఈ మొత్తం రాను రాను 2022 నాటికి మొత్తం 60 బిలియన్ డాలర్లకు పెరిగిందని చెప్పారు. గత ఏడాది




ఏడు బిలియన్ డాలర్లుగా ఉంది. ఆరేళ్ల నిధులు ఒకేసారి రెండేళ్లలో అందినట్లు ఆనందన్ తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 8 నుంచి పది లేదా 12 బిలియన్ డాలర్ల వరకూ నిధులు రావచ్చని ఆనందన్ అంచనా వేసారు. ఇదే తీరు కొన్నేళ్లపాటు పది నుంచి 12 బిలియన్ డాలర్ల వరకూ ఉంటుందని ఆయన అన్నారు. పదిబిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో 80వేల కోట్లు అని తెలిసిందే. కృత్రిమ మేధ, భావితరం సాఫ్ట్‌వేర్ వ్యవస్థలపై ఈ నిధులు పెట్టుబడులు పెట్టేందుకు స్టార్టప్ ఫ్రాంచైజీలు ముందుకు వస్తున్నాయి. భారత్‌లో ఇప్పటికి ప్పుడు చూస్తే 20 వరకూ స్టార్టప్‌లు పబ్లిక్ ట్రేడింగ్ జరుపుతున్నాయి. వచ్చే ఏడెనిమిదేళ్లలో సుమారు 100కుపైగా స్టార్టప్‌లు పబ్లిక్ ట్రేడింగ్ కు వెళ్లవచ్చని ఆనందన్ చెప్పారు. నిధుల రాకలో వృద్ధి గతంతో పోలిస్తే దశలవారీగా వృద్ధిని నమోదు చేస్తున్నట్లు పీక్15 ఎండి వెల్లడించారు.

# వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగులకు ప్రమోషన్లు నిల్: డెల్




**న్యూఢిల్లీ, మార్చి 18:** ప్రముఖ టెక్ కంపెనీ డెల్ వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగులకు గట్టిషాక్ ఇచ్చింది. రిమోట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్ కొనసాగించవచ్చని, అయితే వారికి ఇకపై ప్రమోషన్లు ఉండవని స్పష్టం చేసింది. ఈ అంశం ఇప్పుడు టెక్ రంగంలో చర్చనీయాంశం అయింది. కరోనా మహమ్మారి కంటే ముందు నుంచే డెల్ కంపెనీ హైబ్రిడ్ పని విధానాన్ని కొనసాగిస్తోంది. సుమారు 10-12 యేళ్ల నుంచి ఈ వర్క్ మోడల్‌ను కంపెనీ నిర్వహిస్తోంది. కానీ ప్రస్తుతం ఉద్యోగులందరూ విధిగా ఆఫీసులకు వచ్చే పనిచేయాలని నిబంధనలను కఠినతరం చేసింది. ఇటీవల డెల్ హైబ్రిడ్ ఉద్యోగులు వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసు నుంచి పనిచేయాలని మెమో జారీచేసింది. రిమోట్ వర్క్ మోడల్ అనుసరించే వారికి ప్రమోషన్లు రావని, కంపెనీలో అంతర్గతంగా రోల్స్‌ను మార్చడానికి కుదరదని పేర్కొంది. డెల్ పనితీరును మాత్రమే పరిగణిస్తుందని, ప్రతి టీమ్‌లో 10-15 శాతం ఉద్యోగులు రిమోట్‌వర్కర్లేనని ఒఉద్యోగి తెలిపారు. కానీ కంపెనీ తాజా నిబంధన కొంత ఆశ్చర్యానికి గురిచేసింది. కంపెనీ ఈ స్థాయిలో మార్పులు చేయడం వల్ల ఉద్యోగులు నిరాశకు గురయ్యారని ఆయన చెప్పారు. డెల్ అధినేత మైఖేల్ డెల్ కూడా వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ఎక్కువ సానుకూలంగా ఉండేవారు. ఇతర కంపెనీలు కూడా రిటర్న్ టూ ఆఫీస్ విషయంలో ఉద్యోగులను ఒత్తిడి చేయడం సరికాదని చెప్పేవారు. ఇప్పుడు ఈ వ్యవహారంలో యూటర్న్ తీసుకోవడం కొంత అసంతృప్తిగా ఉందని ఉద్యోగులు వెల్లడించారు.

# రైల్వే స్టాక్స్ మూడు రోజుల్లో 20శాతం ర్యాలీ

**ముంబై, మార్చి 18:** ప్రస్తుతం దేశీయ స్టాక్ మార్కెట్లలో రైల్వే కంపెనీల షేర్లలో ర్యాలీ కొనసాగుతోంది. ఈ క్రమంలో వాటిలో భారీ పెరుగుదల కనిపించింది. దాదాపు మూడు ట్రేడింగ్ సెషన్ల నుంచి ఇదే కొనసాగుతోంది. స్మాల్‌క్యాప్ కంపెనీ రైల్‌టెల్ కార్పొరేషన్ షేరు గత శుక్రవారం 8శాతానికిపైగా పెరిగి రూ.378కి చేరుకుంది. వారాంతంలో రైల్‌టెల్ కంపెనీ మరో ఆర్డర్‌ను అందుకుందనే వార్త షేర్లలో మహా ర్యాలీకి దారితీసింది. గత 7 రోజుల్లో కంపెనీకి 3 పెద్ద ఆర్డర్‌లు వచ్చిన వేళ రైల్‌టెల్ షేర్లు 20శాతం కంటే ఎక్కువ పెరుగుదలను నమోదు చేశాయి. మార్చి 13, 2024న కంపెనీ షేర్లు రూ.308.40 వద్ద ఉండగా, సోమవారం ఇంట్రాడేలో రూ.378 రేటుకు చేరుకున్నాయి. ఈ క్రమంలో కంపెనీ షేర్లు యేడాది గరిష్ట ధర రూ.491.15గా ఉన్నాయి. కంపెనీ అందుకున్న ఆర్డర్లను పరిశీలిస్తే, గ్రేట్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ నుంచి వర్క్ ఆర్డర్ అందిందని రైల్ టెల్ తన ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ ఉత్తర్వు బిఎంసి ఆరోగ్య విభాగానికి సంబంధించినది. ఈ క్రమంలో కంపెనీ హెచ్‌ఎంఐఎస్ సరఫరా, ఇన్‌స్టాలేషన్, టెస్టింగ్, కమీషన్, ఆపరేషన్స్, మెయింటెనెన్స్ వంటి పనులనుచేయాల్సి ఉంటుంది. ఈ ఆర్డర్ మొత్తం విలువ రూ.351.95 కోట్ల విలువైనది. ఇదే క్రమంలో శనివారం రైల్‌టెల్ రూ.130 కోట్ల విలువైన మరో ఆర్డర్‌ను అందుకుంది. బీహార్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ కౌన్సిల్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నుంచి ఈ ఉత్తర్వు అందింది.




కంపెనీ దీనికి ముందు ఒరిస్సాలో రెండు ఆర్డర్‌లను అందుకుంది. ఈ ఆర్డర్ల విలువ వరుసగా రూ.114 కోట్లు, రూ.87 కోట్లని తెలుస్తోంది. వరుస ఆర్డర్లతో పాటు రైల్వే షేర్లలో గతంలో కొనసాగిన బూమ్ కారణంగా రైల్‌టెక్ కార్పొరేషన్ షేర్లు గత యేడాది కాలంలో 260 శాతం కంటే ఎక్కువ పెరిగాయి. మార్చి 20, 2023న కంపెనీ షేర్లు రూ.102.20వద్ద ఉన్న విషయం విదితమే. 18మార్చి 2024న రైల్ టెల్‌షేర్లు రూ.378 కి చేరుకున్నాయి. అలాగే గత 6 నెలల్లో కంపెనీ షేర్లు 70శాతానికిపైగా పెరిగాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, మార్చి 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప లాభాల్లో ముగిసాయి. వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ సహా యూకే, జపాన్ కేంద్ర బ్యాంకు లు ఈవారమే నిర్ణయాలు తీసుకోనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలోనే సూచీలు రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. ఉదయం 72,587.30 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, మధ్యాహ్నం కొంత లాభనష్టాల మధ్య కదలాడింది. ఆ తర్వాత కాస్త కోలుకుని ఇంట్రాడేలో 72,985.89 పాయింట్ల వద్ద నష్టానికి చేరింది. చివరికి 104.99 పాయింట్లు పెరిగి 72,748.42 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 32.35 పాయింట్ల లాభంతో 22,055 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.90గా ఉంది. టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్, సన్‌ఫార్మా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, టిసిఎస్, టైటాన్, విప్రో, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 85.98 డాలర్ల ఎగువన కొనసాగుతోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14